


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :198 శనివారం , నవంబర్ 08, 2025, పేజీలు -20 వెల :5/-

## ఔను..భారత్ పర్యటనకు వెళ్ళే ఆలోచన ఉంది

●మోడీ మంచి మిత్రుడు..వాణిజ్య చర్చలు సాగుతున్నాయి
●నా ఒత్తిడితో రష్యా నంచి చమరు కొనుగోళ్లు ఆపారు
●స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

12



## టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ

●తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశం

ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ తొలి స్థానంలో ఉన్నారు. ఆయన అపర కుబేరుడిగా నిలిచారు

12



## పాక్ పత్రిక ది ఫ్రాంటియర్ కథనాలు

### ఆగ్రహం వ్యక్తం చేసిన రష్యా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** పాకిస్థాన్‌కు చెందిన పత్రికల తీరుపై మాస్కో మండిపడ్డది. వ్యతిరేక, అసత్య కథనాలు రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ది ఫ్రాంటియర్ పోస్టు అనే ఆంగ్ల భాషా దిన పత్రికపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది.మాస్కోకు వ్యతిరేకంగా ఈ పత్రిక కథనాలు ప్రచురిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు పాక్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ది ఫ్రాంటియర్‌లో రష్యన్ వ్యతిరేక కథనాలను మేం గమనించాం. ఈ పత్రికకు సంబంధించిన ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉన్నందున దీన్ని పాకిస్థానీ అని పిలువలేము. – మిగతా12లో

# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా



### విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా
### బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా
### విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు
### ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి
### రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు
### ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా -మిగతా2లో

## హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి

●బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ అభివృద్ధికి మోకాలడ్డు ●ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ హయాంలోనే నగరాభివృద్ధి ●హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కెటిఆర్ ●నగరంలో 44 చెరువులను కబ్జా చేసిన బిఆర్ఎస్ నేతలు ●మూసీ పునరుద్ధరణ, మెట్రో పొగింపులకు కిషన్ రెడ్డి అడ్డు ●జూబ్లీహిల్స్‌లో బిజెపికి డిపాజిట్ కూడా రాదు ●ఎన్నిక ఏదైనా తానే రంగంలో ఉన్నట్లుగా భావిస్తా ●ఓట్లు వేసి గెలిపిస్తే నగరాభివృద్ధికి పెద్దపీట ●మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు2లో

## జూబ్లీ "హిల్స్" ఎక్కాల్సిందే..

●మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక
●సర్వశక్తులు ఒడ్డుతున్న ప్రధాన పార్టీలు ●భారీ జన సమీకరణతో కాంగ్రెస్, బిఆర్ఎస్ రోడ్ షోలు ●గడపగడపకు ప్రచారం చేస్తున్న బీజేపీ ●కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అన్ని వర్గాల ప్రజల మద్దతు ●గెలవడం పక్కా.. మెజారిటీ కోసమే ప్రచారం అంటున్న నవీన్ యాదవ్

వివరాలు2లో



## సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

●ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
●ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం
●మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండి పడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని -మిగతా2లో

వివరాలు 2లో..

## వందేమాతరం గీతం జాతీయవాద జ్వాలను రగిలిస్తోంది

●కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు

## స్టాక్ మార్కెట్ నష్టాలతో ఇంజనీర్ ఆత్మహత్య

## వీరు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌ల పై కమిషనర్ ఆగ్రహం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రజాభిమానాన్ని వ్యాపారంగా మలచుకోవడం దారుణమని క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్‌లకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ వీరు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకున్నారని మండిపడ్డారు. ప్రేక్షకుల అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్ల ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. బెట్టింగ్ -మిగతా2లో



## జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినియోగం

కేంద్ర ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు -మిగతా2లో

## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా
వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ




**తెలంగాణపత్రికప్రతినిధి:** వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఈ గేయాన్ని నవంబరు 7, 1875న -మిగతా2లో




## శబరిమలకు ప్రత్యేక రైళ్లు..

**తెలంగాణపత్రికప్రతినిధి:** అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. శుక్రవారం నుంచి (నవంబర్ 7) జనవరి వరకు 60 ప్రత్యేక రైళ్లను తిప్పనుంది. చర్లపల్లి, మచిలీపట్నం, నర్సాపూర్ నుంచి శబరిమల సమీప స్టేషన్ల వరకు నడుపుతుంది. 2లో



## చర్చలు సఫలం.. తెరుచుకోనున్న కాలేజీలు

రూ. 1,500 కోట్లలో రూ. 600 కోట్లు ఇప్పటికే విడుదల చేశామని గుర్తు చేశారు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. శుక్రవారం హైదరాబాద్‌లో ఈ అంశంపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చలు జరిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల పట్ల ప్రైవేట్ కాళాశాలల యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. దీంతో శనివారం నుంచి ప్రైవేట్ -మిగతా12లో

# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

-మొదటిపేజీ **తరువాయి:** కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు.అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

# వందేమాతర గీతం జాతీయవాద జ్వాలను రగిలిస్తోంది

-మొదటిపేజీ **తరువాయి:**వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండాయి. స్వాతంత్ర్యోద్యమంలో ఆ గేయం ప్రజల్లో ఎంతో స్ఫూర్తి నింపింది. అయితే ఆ గేయం దేశ ప్రజల్లో ఇప్పటికీ నిరంతరం జాతీయవాద జ్వాలను రగిలిస్తోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. దేశ ఐక్యత, దేశభక్తి, యువతలో ఉత్తేజానికి ఆ గేయం ఇంకా మూలంగానే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా ఓ పోస్టు చేశారు. నవంబర్ 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7వ తేదీ వరకు వందే మాతరం ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. వందేమాతర గేయం కేవలం పదాల అల్లిక కాదు అని, అది భారత దేశ అంతరాత్మను అందించిన స్వరమన్నారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వందేమాతర గీతం దేశాన్ని ఐక్యంగా నిలిపిందన్నారు. స్వాతంత్ర్యోత్సవ జాగరణను బలోపేతం చేసిందన్నారు. మాతృదేశం కోసం అంకితమయ్యేలా, గర్వపడేలా, స్ఫూర్తి పొందేలా ఆ గేయం విప్లవకారుల్ని ఆకట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదితో మన జాతీయ గీతానికి 150 ఏళ్లు నిండుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ గేయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి బలమైన స్వరంలో పూర్తి పాటను పాడాలని, భవిష్యత్తు తరాలకు వందేమాతర గేయం ప్రేరణగా నిలుస్తుందని అమిత్ షా తెలిపారు.వందేమాతర గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ కంపోజ్ చేశారు. సాహిత్య జర్నల్ బంగదర్శన్‌లో నవంబర్ 7, 1875లో ఈ గేయం పబ్లిష్ అయ్యింది. ఆ తర్వాత 1882లో ప్రచురించిన ఆనందమట్ నవలలోనూ ఈ గేయాన్ని ఆయన పొందుపరిచారు. రబీంద్రనాథ్ ఠాకూర్ ఈ గేయానికి మ్యూజిక్ అందించారు.

# స్టాక్ మార్కెట్ నష్టాలతో ఇంజనీర్ ఆత్మహత్య

-మొదటిపేజీ **తరువాయి:**స్టాక్ మార్కెట్లో భారీ నష్టాలతో ఒక ఇంజనీర్ పొగతో నిండిన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, ఆస్తి తగాదాల కారణంగా తాను ఈ తీవ్రమైన చర్య తీసుకుంటున్నానని లవ్ కుమార్ రాసిన సూసైడ్ నోట్ గది నుండి లభించిందని పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటన బుధవారం ఉత్తరాఖండ్‌లోని అరిహంత్ విహార్ ప్రాంతంలో జరిగింది. వృత్తిరీత్యా కెమికల్ ఇంజనీర్ అయిన లవ్ కుమార్ తన గదిలోని హీటర్‌పై బొగ్గును మండించి పొగను సృష్టించి, లోపల ఉండి తాళం వేసుకుని ఊపిరాడక మరణించాడు. దీనికి ముందు కుమార్ తన భార్యకు వాట్సాప్‌లో కార్బన్ మోనాక్సైడ్ తాగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ సందేశం పంపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమార్ స్టాక్ మార్కెట్ నష్టాలతో తీవ్ర మనస్తాపానికి గురై మద్యానికి బానిసయ్యాడు. ఈ అలవాటుతో ఇబ్బంది పడిన అతని భార్య తన పిల్లలతో కలిసి తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. కుమార్ సందేశాన్ని వాట్సాప్‌లో చూసిన తర్వాత ఆమె పదేపదే అతనికి ఫోన్ చేసింది. కానీ అతను ఫోన్‌కు సమాధానం ఇవ్వకపోవడంతో అతని కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు వచ్చి తలుపు పగలగొట్టి చూసేసరికి గది పొగతో నిండిపోయింది, కుమార్ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లారు, అక్కడ వైద్యులు అతను చనిపోయినట్లు ప్రకటించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# శబరిమలకు ప్రత్యేక రైళ్లు..

-మొదటిపేజీ **తరువాయి:** శుక్రవారం నుంచి ఈ రైళ్లకు సంబంధించిన టికెట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది. చర్లపల్లి నుంచి కొల్లాం (రైలు నంబర్ 07107)- నవంబర్ 17, 24 తేదీల్లో, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో, జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరుతాయి. ఇవి మరుసటి రోజు కొల్లాం చేరుకుంటాయి. మొత్తం 10 రైళ్లను అందుబాటులో ఉంచారు. ఇవి పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. కొల్లాం నుంచి చర్లపల్లి (రైలు నంబర్ 07108)- నవంబర్ 19, 26 తేదీల్లో, డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో, జనవరి 7, 14, 21 తేదీల్లో కొల్లా నుంచి బయల్దేరుతాయి. మరుసటి రోజు చర్లపల్లి చేరుకుంటాయి. ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, గుంటూరు, పగిడిపల్లి మీదుగా వస్తాయి.

# వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

-మొదటిపేజీ **తరువాయి:** ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోడీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని నిర్ణయించింది.

# హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి

-మొదటిపేజీ **తరువాయి:** రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపిలో 2004-2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరని అన్నారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని అన్నారు. హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం అని సిఎం అన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదని అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6 నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ రాదని...రాసిపెట్టుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. బీజేపీ ఓడితే..హిందువులంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని ఒప్పుకుంటారా.. బండి సంజయ్ దీనిని రెఫరెండంగా భావిస్తారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలవాలని కిషన్ రెడ్డికే లేదన్నారు. బీఆర్ఎస్ ను ఓడించండి..బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు రేవంత్. ఏ ఎన్నికనైనా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానన్నారు రేవంత్.. పార్టీ అభ్యర్థి ఉన్న చోట తాను పోటీలో ఉన్నట్లే ఫీలవుతా... కేసీఆర్ లా ఫామ్ హౌస్ లో పడుకోవాలా? అని ప్రశ్నించారు. ప్రతీ ఎన్నిక తమ ప్రభుత్వ పనితీరుకు పరీక్షేనన్నారు. అండగా ఉంటే పదేళ్లలో అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానన్నారు. సర్వేల గురించి తాను మాట్లాడనన్నారు రేవంత్..డబ్బులిచ్చి సర్వేలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి..కేసీఆర్,కేటీఆర్ లకు లొంగిపోయారని విమర్శించారు. హైదరాబాద్ లో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయంటే..అవి కాంగ్రెస్ తెచ్చినవేనన్నారు. హైదరాబాద్ ప్రజలు 2004 నుంచి 2014, 2014 నుంచి 2024 వరకు జరిగిన అభివృద్ధిని పోల్చి చూడాలన్నారు.కేసీఆర్ హైదరాబాద్ కు తెచ్చిన గొప్ప వరాలు..గంజాయి..డ్రగ్స్ అని విమర్శించారు. కేటీఆర్ హైదరాబాద్ ను డ్రగ్స్ కు అడ్డాగా మార్చారని ధ్వజమెత్తారు. బీజేపీ,బీఆర్ఎస్ కలిసి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. భవిష్యత్ కోసం జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు.

# జూబ్లీ "హిల్స్" ఎక్కాల్సిందే..

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించి తీరాలని కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ సర్వశక్తులు ఒడ్డుతూ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఆయా పార్టీలు వ్యూహాలకు మరింత పదును పెడుతూ ప్రచారంలో ముందుకు వెళుతున్నాయి. ఈ ఎన్నిక మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారడంతో నిత్యం ఒకవైపు సర్వేలు చేయిస్తూ మరోవైపు వివిధ స్థాయిలలో పనిచేస్తున్న నాయకుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నాయి. ఒకవైపు ఇంటింటి ప్రచారం, మరోవైపు భారీ రోడ్ షోలు, కుల సంఘాలతో సమావేశాలు కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు స్థానికంగా కొంతమేరకు పట్టు ఉన్న వారిని ఆయా పార్టీలు తమ వైపు తిప్పుకునేందుకు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ మేరకు మూడు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు అంతా జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై దృష్టి సారించారు. పార్టీల ముమ్మర ప్రచారంతో త్రిముఖ పోటీ వాతావరణం నెలకొన్నా పోలింగ్ సమయం సమీపించే కొద్దీ సమీకరణాలు మారే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఉప ఎన్నికలో విజయం కోసం కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపీలు ప్రత్యేక వ్యూహాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి.

### వన్ మేన్ షో నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

ఈ ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ సర్వ శక్తులు ఒడ్డుతోంది. ఏడాదిన్నర క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలు గ్రేటర్ హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీని నిరాశపర్చాయి. అనంతరం కంటోన్మెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ పాగా వేసింది. అదే ఊపుతో ప్రస్తుతం జూబ్లీహిల్స్ లో సైతం కాంగ్రెస్ పార్టీ పాగా వేయాలని ముమ్మర ప్రయత్నం చేస్తుంది. కాగా పోటీ నువ్వా నేనా అన్నట్లు ఉండడంతో కాంగ్రెస్ పార్టీ గతవారం రోజుల నుంచి ప్రత్యేక దృష్టి సారించి ప్రచారాన్ని నిర్వహిస్తుంది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులందరితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. మూడు గంటల పాటు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ సమావేశంలో ఇటీవల వస్తున్న వివిధ సర్వేలపై మంత్రులు, ఎమ్మెల్యేలు పనిచేస్తున్న తీరుపై ప్రత్యర్థి పార్టీల బలాలు, బలహీనతలపై విస్తృతంగా చర్చించారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో సానుకూల వాతావరణం కనిపిస్తున్నదని, అత్యుత్సాహానికి వెళ్లకుండా ఏచిన్న అవకాశాన్ని వదులుకోకూడదని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పని చేస్తూ ఓటర్లను నేరుగా కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా చూడాలని సమావేశంలో సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు తమపై ఈ ఎన్నిక ఎలాంటి ప్రభావం చూపదనే అభిప్రాయంతో నామమాత్రంగా ప్రచారంలో పాల్గొంటున్నారని, ఆయా డివిజన్లో బాధ్యతలు తీసుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలతో మాట్లాడి చురుగ్గా పాల్గొనేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహా మరికొందరితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి డివిజన్లవారీగా పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బోరబండ డివిజన్ బాధ్యతలను అదనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సీఎం అప్పగించారు. మరికొన్ని డివిజన్లలో కూడా దృష్టి పెట్టాల్సి ఉందని ఇప్పటికే బాధ్యతలు చూస్తున్న వారు అధికంగా దృష్టి సారించాలని సూచించారు. మంత్రులతో పాటు ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఒక డివిజన్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకొని పనిచేస్తున్నారు. మొత్తంగా జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించే దిశగా గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేస్తున్నారు.

### అన్ని డివిజన్లపై గురిపెట్టిన కేటీఆర్

భారత రాష్ట్ర సమితి కూడా పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భార్యగా రోడ్ షోలు నిర్వహిస్తూ డివిజన్ల వారీగా ప్రచారాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, పార్టీ ఇతర ముఖ్య నాయకులు డివిజన్ల వారీగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నికఉప ఎన్నిక అనివార్యం కావడంతో మొదటి నుంచే బిఆర్ఎస్ ఈ స్థానంపై ప్రత్యేక దృష్టి సారించింది. వివిధ వర్గాల నేతలతో సమావేశాలు నిర్వహించి, ముఖ్య నేతలను కలిసి వారి మద్దతును కూడగట్టే ప్రయత్నం చేసింది. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు సానుభూతి ఓట్లతో పాటు మైనారిటీ ఓట్లను వీలైనంతగా ఎక్కువగా రాబట్టగలిగేలా గట్టి ప్రయత్నాలు చేస్తోంది. కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ కు ఎంఐఎం సంపూర్ణంగా మద్దతు పలకడం, అజారుద్దీన్ ను మంత్రివర్గంలోకి తీసుకోవడం, గతంలో ఎంఐఎం పక్షాన నవీన్ యాదవ్ పోటీ చేసి గణనీయమైన ఓట్లు సాధించిన పరిస్థితి ఉండడంతో బిఆర్ఎస్ ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయి అనేది వేచి చూడాల్సిందే.

### గ్రూపు, కార్నర్ మీటింగులలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పూర్తి స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అధిక సంఖ్యలో గ్రూప్ మీటింగులు, కార్నర్ మీటింగులు, వ్యక్తిగత ప్రచారం తదితర ఎక్కువ సభలు సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నాయకులు కూడా కొన్ని సభలలో పాల్గొంటున్నారు. భారతీయ జనతా పార్టీకి చెందిన మరో కేంద్రమంత్రి బండి సంజయ్ సైతం మొదట్లో ప్రచారం చేసి మధ్యలో స్తబ్దంగా ఉండి ఇటీవల తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాగా మొదటి నుంచి భారతీయ జనతా పార్టీ ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తుంది. బీజేపీకి తాజాగా జనసేన కూడా మద్దతు ప్రకటించింది. వారితో కలిసి బీజేపీ ప్రచారాన్ని ముంబరంగ నిర్వహిస్తుంది. రేపటితో ప్రచారం గడువు ముగియనుండడంతో అన్ని పార్టీలు వ్యూహాలకు పదును పెట్టాయి.

# సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

-మొదటిపేజీ **తరువాయి:** బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్ ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్ధన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్ అరాచకాలపై 20 ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హోంమంత్రిగా, విద్యామంత్రిగా, మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఎ÷-లాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిపై రోజుకో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తరాలు రాస్తున్నారని.. సొంత ప్రభుత్వంపై ముఖ్యమంత్రికి పట్టు లేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ హయాంలో క్రైం రేటు పెరిగిందన్నారు. కమిషన్ల కోసం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో సీఎం సమీక్షలు చేస్తున్నారని మాజీమంత్రి ఆరోపించారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. నవీన్ యాదన్ తమ్ముడు వెంకట్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని ఆరోపించారు. ప్రధాని చెప్పిన ఆర్ఆర్ టాక్స్‌పై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎప్పుడు వచ్చింది? ముస్లింలు ఎప్పుడు నుంచి ఉన్నారు అని నిలదీశారు. కాంగ్రెస్ లేకుంటే.. ముస్లింలు లేరన్న రేవంత్ రెడ్డి కామెంట్స్ అన్యాయమన్నారు. ముస్లింలను రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.

### వీరు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

-మొదటిపేజీ **తరువాయి:** బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా అని అన్నారు. సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

### జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినియోగం

ఈ నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈ ఉపఎన్నికను నిర్వహించాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును వారికి వివరించి.. ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని.. దాంతో అక్కడ మహిళా అధికారులను నియమించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు. అలా కాకుంటే దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన ఈ ఉప ఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. తమ తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆయా పార్టీలు పక్కా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నాయి. ఆ క్రమంలో అధికార పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. ఇక ప్రతిపక్షలు బీఆర్ఎస్, బీజేపీలు.. అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి.

# పెట్రోల్ బంకు భూమి ఆక్రమణ గురించి ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు

**-ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 7

జగిత్యాల కొత్త బస్టాండ్ కూడలిలో ఉన్న పెట్రోల్ బంకు 138 సర్వే నెంబర్ లో 20 గుంటల స్థలాన్ని అక్రమ ఆక్రమణల గురించి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జయశ్రీ గురువారం నాడు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో పిర్యాదు చేశారని తెలిపారు.మున్సిపల్ నిర్లక్ష్య ధోరణి వల్ల 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి ఈ రోజు ప్రవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళిందని అన్నారు. 138 సర్వే నెంబర్ లో 20 గుంటల స్థల ఆక్రమణ గురించి పూర్తి స్థాయిలో వివరాలు ముఖ్యమంత్రి కార్యాలయంలో చేసిన ఫిర్యాదులో మాజీ కౌన్సిలర్ జయశ్రీ వెల్లడించారు.జగిత్యాల మున్సిపాలిటీ నిర్లక్ష్య ధోరణి వల్ల ఈ రోజు 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్ళి





దానికి వారసులమని ఆస్తి పంపకాలు చేసుకొని అమ్మకాలు కూడ చేసుకొని,ఉన్న ఆక్రమణదారులు ప్రభుత్వ ఆస్తిపైన వందల కోట్లు సంపాదించుకుంటున్న చూస్తూ మౌనంగా ఉండడం మున్సిపాలిటి వారు చేయటం వల్ల ప్రజలందరూ ముక్తకంఠంతో తిరిగి మున్సిపల్ వారు స్వాదీనం చేసుకోవాలని దర్నాలు రాస్తారోకోలు చేసే పరిస్థితి వచ్చిందని తెలిపారు.ముఖ్యమంత్రి ఆలోచన చాల గొప్పది. ఎందుకంటే మీరు హైదరాబాద్ లో హైడ్రా తీసుకు వచ్చి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిని గుర్తించి మీరు తిరిగి ప్రభుత్వ ఆదీనంలోకి తీసుకుంటునట్లు,జగిత్యాల పట్టణ పరిదిలో కూడ ఒక ఉన్నతాదికారిని నియమించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమణ గురైన వాటినన్నిటిని తిరిగి ప్రభుత్వ ఆదీనంలోకి తీసుకోవాలని మా జగిత్యాల పట్టణ ప్రజలందరి ఆకాంక్ష. పైన తెల్పిన 100 కోట్ల ప్రభుత్వ భూమిపై పూర్తి స్థాయి విచారణ జరిపించి మున్సిపల్ అధీనంలోకి తీసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జగిత్యాల పట్టణ ప్రజల పక్షాన మనవి చేసారు.

# గర్జిస్తున్న కలాల యోధులు: 75 ఏళ్ల పండుగ వేళ... 'ఇల్లు' కోసం ఉద్యమ శంఖారావం

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 7:

మంచిర్యాల: అసంపూర్తి కలల నగరంలో ఆత్మగౌరవ పోరాటం నవంబర్ 7:నిజాలను నిగ్గు తేల్చే కలాలకు వయసు లేదు. కానీ, వారిని నమ్ముకున్న సంఘానికి మాత్రం చరిత్ర ఉంది. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (IFWJ) తన ప్రస్థానంలో 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మంచిర్యాలలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF) నిర్వహించిన వజ్రోత్సవ వేడుక ఒకవైపు పండుగ వాతావరణాన్ని నింపితే, మరోవైపు ఆక్రోశాన్ని, పోరాట స్ఫూర్తిని పెంచింది శుక్రవారం జరిగిన ఈ వేడుకలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్న జర్నలిస్టులు... వెంటనే తమ ఆనందాన్ని పక్కనపెట్టి, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు. 75 ఏళ్ల సేవ... సున్నా ఫలితం! TWJF జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి మధు, సత్య గౌడ్ మాట్లాడుతూ... 1958లో ఏర్పాటైన IFWJ దేశవ్యాప్తంగా 30 వేల మంది సభ్యులతో, పొరుగు దేశాల అనుబంధంతో కూడా జర్నలిస్టుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిందన్నారు. ఇంతటి ఘన చరిత్ర ఉన్నా... నేటికీ తెలంగాణలో వర్కింగ్ జర్నలిస్టుల బతుకు అగమ్యగోచరంగా ఉందంటూ వారు తీవ్ర




ఆవేదన వ్యక్తం చేశారు. "మా సమస్యల పరిష్కారానికి పోరాటం తప్ప మరో మార్గం లేదు. ఇన్నాళ్లు కష్టపడిన మాకు కనీసం సొంత గూడు కూడా లేదా? ఈ వజ్రోత్సవ స్ఫూర్తితో ఇకపై పోరాటాలే మా నినాదం!" అని నాయకులు స్పష్టం చేశారు. అపరిష్కృత డిమాండ్ల జాబితా: మౌలిక అవసరాల కోసం మొండి పోరాటం జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరుతున్నవి పాలకుల ప్రయోజనాలు కాదు. అవి వారి మౌలిక అవసరాలు: ఇల్లు, ఇళ్ల స్థలం: ప్రతి జర్నలిస్టుకు ఇల్లు/ఇళ్ల స్థలం వెంటనే కేటాయించాలి. ఇందిరమ్మ పథకంలో మాకు న్యాయం జరగాలి. సంక్షేమ పథకాలు: షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు జర్నలిస్టుల కుటుంబాలకు వర్తింపజేయాలి. క్వార్టర్ల కేటాయింపు: సింగరేణి ప్రాంతాల్లో పనిచేసే వారికి వెంటనే సింగరేణి క్వార్టర్లను కేటాయించాలి. అక్రిడిటేషన్ల నిర్లక్ష్యం: గత టీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అక్రిడిటేషన్ల జారీని నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు. పనికిరాని హెల్త్ కార్డులు: ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు పనిచేయడం లేదు. మాకు చివరికి ఆరోగ్యశ్రీ పథకమే దిక్కవుతోంది. ఇది ప్రభుత్వ ఆరోగ్య భద్రత వైఫల్యం కాదా? నూతన కమిటీ... నూతన ఉద్యమ రూపం నూతనంగా ఏర్పడిన మంచిర్యాల టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ, ఈ డిమాండ్ల సాధన కోసం ఇప్పటికే అనేక పోరాటాలు చేసి, రాష్ట్ర మంత్రికి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించింది. అయినా ఫలితం లేకపోవడంతో... వజ్రోత్సవ వేదికపై నుంచే... "ఇళ్ల స్థలాల కోసం, హక్కుల కోసం సిద్ధం పోరాటానికి సిద్ధం కావాలి" అంటూ జిల్లాలోని కలం యోధులకు ఉద్యమ శంఖారావాన్ని పూరించారు.ఈ కార్యక్రమంలో TWJF జిల్లా ఉపాధ్యక్షులు కామర వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చానకొండ శ్రీనాథ్, మడ్డి వేణుగోపాల్ గౌడ్, సభ్యులు సంధినేని నరసయ్య, వీరస్వామి, జాగిరి రాజేష్, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన

సంగారెడ్డి నవంబర్ 07 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి

జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅథిదిగా పాల్గొని , విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి





ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

# సామూహిక వందేమాతరం గీతాలాపన లో పాల్గొన్న. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక )

సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డీ.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన





వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్ జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుండి గ్రామాన్ని రక్షించడం కోసం విన్నిత్న ప్రయత్నం

ఓదెల నవంబర్ 07 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో విపరీతమైన కోతుల బెడద ఉండడంతో చేతికి అందిన పంటను కూడా విధ్వంసం చేస్తూ నానా యాగం చేస్తూ గ్రామాల్లో కూడా ప్రజలను అనేక ఇబ్బందులు పాలు చేస్తున్న సందర్భంగా గ్రామ ప్రజలంతా ఆ గ్రామంలో ఉన్నటువంటి ప్రజా నాయకుడు అయినటువంటి సీట్ల రామ్ ముదిరాజ్ కు విన్నవించగా ఒక మంచి ఆలోచనతో కోతుల బెడదనుండి గ్రామాన్ని



రక్షించాలని ఆలోచనతో ఒక ఎలుగుబంటి వేసాధరణ డ్రెస్ మనిషికి వేయించి కోతులను గ్రామం నుండి పూర్తిగా తరిమేశారు కోతులు గ్రామాన్ని వదిలి వెళ్లడంతో గ్రామస్తులంతా ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా చిట్ల రామ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇదే పద్ధతులు ప్రతి గ్రామంలో ఇలాంటి ప్రయత్నం చేస్తే కోతుల బెడద నుండి గ్రామాన్ని రక్షించుకోవచ్చని అదే విధంగా పంటలను కూడా రక్షించుకునే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ఉన్నటువంటి నాయకులు యువకులు ఇలాంటి ప్రయత్నాలు చేయాలని తెలియజేశారు.

# సోషల్ మీడియా కన్వీనర్ గా నాగేష్ పటేల్ నియామకం

తెలంగాణ దినపత్రిక : నవంబర్7.



కాంగ్రెస్ పార్టీ చేపట్టిన భారత్ జూడో యాత్రకు సంబంధించిన ప్రజా ఉద్యమం వంటివి సోషల్ మీడియా కార్యకలాపాలకు ప్రచారం నిర్వహణ బాధ్యతను ఆల్ ఇండియా భారత్ జోడో సోషల్ మీడియా నిజామాబాద్ జిల్లా కన్వీనర్ గా పోతంగల్ మండల కు చెందిన కాంగ్రెస్ నాయకులు నాగేష్ పటేల్ నియమితు లైనారు. ఈ సందర్భంగా నాగేష్ పటేల్ మాట్లాడుతూ భారత్ జోడో సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులైన శ్రీ రాహుల్ గాంధీకి హృదయ పూర్వక ధన్యవాదాలు నాగేష్ పటేల్ తెలియజేశారు. కన్వీనర్ గా నియమితు, లైనందున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ, సెక్రెటరీ వేణుగోపాల్ కు, భారత్ జోడో జనరల్ సెక్రెటరీ సయ్యద్ అబ్దుల్, సామి ఆతర్, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ ముందు రోజులలో కాంగ్రెస్ పార్టీ నాయకులైన రాహుల్ గాంధీని భారత ప్రధాని గా చేయుటకు పార్టీని బలోపితం చేయడానికి తమ వంతు కష్టపడతాను అని నాగేష్ పటేల్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి అల్లం బాలకిశోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ నాయకులు



పరకాల నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక

గ్రామం.ఊకల్ (హవేలి )గీసుగొండ శుక్రవారం రోజు ఊకల్ గ్రామానికి చెందిన మంచాల ఎల్లయ్య గత 6రోజుల క్రితం అనారోగ్యం తో మరణించాగా ఇట్టి విషయాన్నీ తెలుసుకొని వారికుటుంబాన్ని పరామర్శించి ప్రజా సేవకులు బడుగు బలహీన వర్గాల ఇంటి మనోధైర్యం అన్నా అంటే నేనున్న అనే మన ప్రియతమ నాయకులు అల్లం బాలకిశోర్ రెడ్డి 5000 ఆర్థిక సహాయాన్ని అందించారు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్ , అల్లం మర్రెడ్డి , రడం భరత్ మృతుని కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇఎక్స్ సర్పంచ్ మొగసాని నాగదేవత సంపత్ ఎంపీటీసీ బేతినేని వీరరావు హేండిగా వెంకటేశ్వర్లు నర్సింగారావు పోషలా మల్లేష్ పల్లెపాటి రాజేశ్వర్ రావు మొగసాని బాలరాజు కుమార్ నాగరాజు ప్రశాంత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతర గేయాలపన

**-హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్**

రాజన్న సిరిసిల్ల నవంబర్ 07(తెలంగాణ పత్రిక)





దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి,రచయిత బంకిన్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించడం జరిగింది.వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్,ఇన్స్పెక్టర్ లు రవి, నాగేశ్వరరావు, మధుకర్,ఆర్.ఐలు రమేష్, యాదగిరి,ఎస్.ఐలు కిరణ్ కుమార్,క్రాంతి కుమార్,రాజు,సాయి కిరణ్,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,పోలీస్ సిబ్బంది హాజరై గీతలాపన చేశారు.

## మహారాష్ట్ర నుండి గంజాయిని తరలిస్తున్న వ్యక్తి ని పట్టుకొని అరెస్టు చేసిన బోధన్ పోలీసులు

తెలంగాణ పత్రిక బోధన్. నవంబర్. 7.



నిజాంబాద్ జిల్లా బోధన్ మహారాష్ట్రకు అతి దగ్గరగా ఉండటం వలన మహారాష్ట్ర వారు రాత్రి సమయంలో ఆటోలో గంజాయిని తరలిస్తుండగా రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా గంజాయి తీసుకెళ్తున్న వ్యక్తి ఆటోలో తీసుకెళ్తున్నాడు అని తెలిసి ఆయనను పట్టుకున్నారు బోధన్ పోలీసులు బోధన్ పట్టణ శివారులో నాగంపల్లి దగ్గర ముగ్గురు వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## తల్లాడ రింగ్ రోడ్ నందు లారీ బోల్తా..

తల్లాడ, (తెలంగాణ పత్రిక)నవంబర్7



స్పందించిన ఎస్ఐ వెంకటేష్ జెసిబిల సాయంతో రోడ్డుపై అడ్డుగా ఉన్న కట్టెలను తొలగించి ట్రాఫిక్ మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డుపై ఉన్న కట్టెలను తమ సిబ్బంది సాయంతో విధులు నిర్వహించారు బోల్తాపడిన లారీ, పలువురికి గాయాలు, తప్పిన పెను ప్రమాదం. లివెంటనే స్పందించిన తల్లాడ ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో ఘటనా స్థలాన్ని చేరుకొని లిరెండు జెసిబిల సాయంతో లారీని కట్టెలను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేయించారు గతంలో కూడా తల్లాడ రింగ్ రోడ్ నందు రోడ్డు డ్యామేజ్ జరిగి వాహన దారులు ఇబ్బంది పడటం చూసిన తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ పలుమార్లు గుంటలను పూడ్చి ప్రయాణికులకు వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా చూశారు దీనిపై మండల ప్రజలు తల్లాడ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు ఇది ఇలా ఉండగా గతంలో పలు న్యూస్ పేపర్లలో తల్లాడ రింగ్ రోడ్డు మీద అయినా వార్తలు ఉన్నతాధికారులకు తెలిసిన కూడా నేషనల్ హైవే అధికారులు స్పందించకపోవడంపై నేటిజెన్లు కామెంట్ చేస్తున్నారు దీనిపై సంబంధిత అధికారులు స్పందించి గుంటలను సరిచేసి ప్రజలకు వాహనదారులకు ఎటువంటి అపాయం తలెత్తుకుండా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## "వందేమాతరం"
## జాతీయ గీతం 150 సంవత్సరాలు పూర్తి




ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 07:

గౌరవనీయులైన ప్రధానమంత్రి అధ్యక్షతన 2025 అక్టోబర్ 14న జరిగిన కేంద్ర మంత్రివర్గం జాతీయ గీతం "వందేమాతరం" 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలను ఆమోదించింది. దీని ప్రకారం, ప్రభుత్వం 2025 నవంబర్ 7 నుండి 2026 నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా స్మారక కార్యక్రమాల ద్వారా వందేమాతరం 150 సంవత్సరాలను జరుపుకోవాలని నిర్ణయించింది. కావున గౌరవ ఖమ్మం పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏన్కూర్ పోలీస్ స్టేషన్ నందు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు మరియు వారి టీచర్స్ మరియు ఏన్కూర్ పోలీస్ ఆఫీసర్స్ కలిసి ఏన్కూర్ పోలీస్ స్టేషన్ నందు ఉదయం 10 గంటలకు వందేమాతరం జాతీయ గీతం పాడడం జరిగిందని ఎస్ ఐ నారబోయిన సంధ్య తెలిపారు.

## వందేమాతర గీతం భారతీయులను ఏకం చేసిందని

-ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నర్సింలు




వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,07 (తెలంగాణ పత్రిక):

వందేమాతర గీతం భారతీయులను ఏకం చేసిందని వెల్దుర్తి శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నర్సింలు తెలిపారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు పురస్కరించుకొని, విద్యార్థులతో కలిసి అధ్యాపకులు సామూహిక వందేమాతరం గీతం ఆలపించారు. యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశ రక్షణలో ముందుండాలని సూచించారు. భారతీయులను ఏకం చేయడం కోసమే ఆనాడు వందేమాతర గీతాన్ని బంకించంద్ర చటర్జీ రచించారని పేర్కొన్నారు.

## కలెక్టరేట్ లో "వందేమాతరం" గేయాలాపన




కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 7:

స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కరీంనగర్ కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యావత్ భారతాన్ని ఏకం చేసిన వందేమాతరం

-చంద్రశేఖర్ , జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)

సంగారెడ్డి నవంబర్ 07 (తెలంగాణ పత్రిక)ప్రతినిధి

యావత్ భారత జాతిని ఏకం చేసి, భారతీయులందరిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గీతం "వందేమాతరం" అని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం



గీతం చారిత్రాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని, అది భారతీయులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సామూహిక గీతాలాపన కార్యక్రమం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్



మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒకేసారి నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా వందే మాతరం గీతాలాపన

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 07 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం 'వందేమాతరం' గీతం రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఉదయం 10 గంటలకు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ,వందేమాతర గేయం భారత



స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని 1950 వ సంవత్సరంలో భారత రాజ్యాంగ సభ దీనిని భారత జాతీయ గీతంగా స్వీకరించిందని అన్నారు. ఈ గేయం భారతీయులలో దేశ భక్తిని,ఐక్యతా భావాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చిందన్నారు. ఉద్యమకారులకు ఇది ఒక ప్రధాన ప్రేరణగా




నిలిచిందని, వారిలో విప్లవ స్ఫూర్తిని నింపి, అహింసాయుత పోరాటానికి సిద్ధం చేసిందన్నారు.జాతీయ గీతం చారిత్రక నేపథ్యం, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొంథా వర్షానికి రైతులకు భారీ నష్టం, కానరాని అధికారులు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)నవంబర్ 07

కల్వకుర్తి మండలంలో "మొంథా తుఫాను" వల్ల సంభవించిన భారీ వర్షాలను రావడంతో రైతులు భారీ నష్టాన్ని చూడాల్సి వచ్చింది, కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో దాదాపుగా 100 ఎకరాల వరి పంట పూర్తిగా నేలపాలైంది. గత నెల 29 నుండి వరుసగా వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి భారీ పంట నష్టం అయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పుడు కనీసం పంటలు పరిశీలించడానికి రైతులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలో భారీ వర్షాలకు భారీగా పంట నష్టాలు జరిగాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగుల పరివాహక, లోతట్టు ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. వరి, పత్తి, కంది,వేరుశనగ పంటలపై తీవ్ర పిడుగులా



పడింది. వందలాది ఎకరాల్లో వరి నేల వాలింది. పత్తి క్షేత్రాలు నీట మునిగాయి. వర్షాలు తగ్గుముఖం పట్టాక పూర్తిస్థాయిలో సర్వే చేస్తామని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. కల్వకుర్తి మండలం మార్చాల, కురుమిద్ద, లింగంపల్లి, జిల్లెల్ల గ్రామాలలో భారీ వరద నీరు రావడంతో వాగులు పరివాహక ప్రాంతాలలో పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా



నష్టపోయారు. రైతులు మాట్లాడుతూ కష్టపడి పంటలకు అప్పులు తెచ్చి పంటలు వేస్తే పంట చేతికోచ్చే సమయంలో భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయినట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు అండగా ఉండాలని కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆందోళన

-తమ సిబ్బందిపై దాడి చేయడంతో కొనుగోలు కేంద్రాన్ని మూసి వేయడం జరిగింది సీఈవో అశోక్ వెల్లడి

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,07 (తెలంగాణ పత్రిక):

తమ సిబ్బందిపై ఓ రైతు దాడి చేయడంతో కొనుగోలు కేంద్రాన్ని మూసి వేయడం జరిగిందని వ్యవసాయ సహకార సంఘం సీఈవో అశోక్ అన్నారు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం హస్తాల్ పూర్ గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభమైందని గత మూడు రోజుల క్రితం



గ్రామానికి చెందిన బత్తుల సాయి అనే రైతు త్వరగా తన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడంతో తమ సిబ్బంది సీరియల్ వచ్చిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత నీ ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పడంతో ఆగ్రహించిన రైతు తమ సిబ్బంది అయిన అనిల్ పై దాడి చేశారని దీంతో అనిల్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మూడు రోజులుగా కొనుగోలు కేంద్రాన్ని మూసి వేశామని దీంతో రైతులు కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారని తెలిపారు కొనుగోలు కేంద్రం వద్దకు రెవెన్యూ అధికారులు చేరుకొని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవుల కోసం హెూరాహెూరీ పోటీ

మఠంపల్లి, నవంబర్ 7(తెలంగాణ పత్రిక)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్ష పదవుల కోసం పోటీ తారాస్థాయికి చేరింది. సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి జిల్లాల్లో ఆశావహులు తమ సానుభూతి వర్గాలు, సీనియర్ నేతల మద్దతు కోసం తీవ్రంగా కసరత్తులు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్ష పదవి విషయంలో మాత్రం ఏకాభిప్రాయం ఏర్పడిందన్న వార్తలు రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. సమాచారం ప్రకారం, సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్ష స్థానాన్ని ఓసీ వర్గానికి కేటాయించే దిశగా చర్చలు జరుగుతున్నాయి. ఆ సందర్భంలో, నల్లగొండ, భువనగిరి జిల్లాల్లో అదే వర్గానికి ప్రాధాన్యత ఇవ్వకపోవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో హుజూర్ నగర్ నుంచి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ నుంచి ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే పద్మావతి, తుంగతుర్తి నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేలు, సూర్యాపేట నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో, డిసిసి అధ్యక్ష పదవికి కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి పేరు బలంగా వినిపిస్తోంది. హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు "పద్మావతి పేరుపై ఏకాభిప్రాయం ఉంటే జిల్లాలో పార్టీకి బలం చేకూరుతుంది" అని ఏఐసిసి పరిశీలకులకు తెలిపినట్లు సమాచారం. దీంతో ఆమెకు డిసిసి పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక నల్లగొండ జిల్లా విషయానికి వస్తేమాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వంటి సీనియర్ నేతల ప్రభావం ఈ పోటీలో కీలకమవుతోంది. ఈ జిల్లాలో దాదాపు 30 మంది నేతలు దరఖాస్తులు సమర్పించగా, సూర్యాపేట నుంచి 20 మంది, భువనగిరి నుంచి 15 మంది పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ బలమైన స్థావరంగా పేరుగాంచిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈసారి డిసిసి అధ్యక్ష పదవుల నియామకం పెద్ద రాజకీయ సమీకరణలకు దారితీయవచ్చని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## భూక్య టిక్యం కుటుంబాన్ని పరామర్శించిన మల్లెబోయిన వెంకటేష్ బాబు



కోదాడ : నవంబర్ 07 (తెలంగాణ పత్రిక )

భూక్య టిక్యం తల్లి మృతి బాధాకరమని శుక్రవారం మేళచెరువు మండలం జగ్గు తండా గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి సంతాపం తెలిపి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు వారితోపాటు ఈ కార్యక్రమంలో మాలాద్రి, కొండయ్య, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# "స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన గేయం వందేమాతరం"

-ప్రధానోపాధ్యాయులు వి. నటరాజ్

వాంకిడి, నవంబర్ 07 (తెలంగాణ పత్రిక):-

బంకిం చంద్రచటర్జీ రచించిన వందేమాతరం జాతీయ గేయానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వాంకిడి కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. వందేమాతరం భారత స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర వహించిందని,



వందేమాతరం సమావేశాలు, ఊరేగింపులు మరియు పెద్ద బహిరంగ సభలలో పాటగా మాత్రమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధులు మరియు దేశభక్తుల నినాదంగా కూడా ఉపయోగించబడిందని ప్రధానోపాధ్యాయులు వి. నటరాజ్, కిల్లి వెంకట్రావు తెలిపారు. దేశభక్తి ప్రేరణగా నిలిచిన ఈ గేయం ప్రతి భారతీయుడిలో దేశసేవా భావాన్ని కలిగిస్తుందని వారు అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, ఐకమత్య భావాలు పెంపొందించాలనే ఉద్దేశ్యంతో నినాదాలు కూడా చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మొంథా తుపాను బాధితులను ఆదుకోవాలి

-దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి
-దేశానికి కేరళ ఆదర్శం
-విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి

బీమదేవరపల్లి మండల ప్రతినిధి నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)

మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని వాటిలో ప్రధానంగా బీమదేవరపల్లి మండలంలో తీవ్ర ప్రాణనష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, రోడ్లు దెబ్బతిన్నాయని, జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి బాధితులందరికి నష్ట పరిహారం చెల్లించాలని, వరద ప్రభావంతో దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం బీమదేవరపల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావం కారణంగా అత్యంత భారీ వర్షాలు కురియడంతో హనుమకొండ జిల్లాలో మరియు బీమదేవరపల్లి మండలంలో తీవ్ర ప్రాణనష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, రోడ్లు దెబ్బతిన్నాయని, వరద ప్రభావంతో దేవాదుల ప్రాజెక్టు పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. కొత్తపల్లి వరద ప్రభావంతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా కాకుండా రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంట పొలాల్లో ఇసుక మేటలు తేలి రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం



ఎకరాకు రూ. 10 వేల ప్రకటించిందని, ఆ పంట నష్టం ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, పశు సంపద నష్టపోయిన వారికి కూడా పరిహారం ఇవ్వాలని, ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, దెబ్బతిన్న దేవాదుల ప్రాజెక్టు తరిగతిన పూర్తి చేసి పంటలకు సాగు నీరు అందించాలని, ఇలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కునేందుకు శాశ్వత పరిష్కారం కోసం నిధులను కేటాయించి, పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**దేశానికి కేరళ ఆదర్శం:**

పేదరిక నిర్మూలనలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఆదర్శమని చాడ వెంకట రెడ్డి అన్నారు. కమ్యూనిస్టు పాలన ఉంటే ఏమిటో కేరళ ప్రభుత్వం చూపించి, నిరూపించిందని, కేరళలో పేదరిక నిర్మూలనకు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం తీసుకున్న చర్యలు అమోగమని, విద్య, వైద్య రంగంలోనే కాకుండా సుపరిపాలనలో కేరళ దేశంలో ముందంజలో ఉందని చాడ తెలిపారు.

**వందేళ్ల సిపిఐ జాతను జయప్రదం చేయండి:**

సిపిఐది వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో జరిగే రాష్ట్ర బస్ జాతను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పిలుపునిచ్చారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి పోరాడిన చరిత్ర సిపిఐది అని, భారత దేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీ సీపీఐ అని, అధికారం ఉన్న లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని, సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో రాష్ట్ర బస్ జాత జరుగునని తెలిపారు. ఈ బస్సు జాత నవంబర్ 18 తేదీన బీమదేవరపల్లి మండలంలోని మాణిక్య పూర్ గ్రామానికి చేరుకొని అక్కడి నుండి హనుమకొండ జిల్లాలో బస్సు జాత ప్రారంభం అయి 19వ తేదీన పరకాలలో ముగించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వెళ్లనుందని తెలిపారు. ఈ బస్సు జాతను పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, ఎన్ ఎ స్టాలిన్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొగల రామచంద్ర రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి అదరి రమేష్, నాయకులు చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం

-చెకుముకి పరీక్ష పత్రాలను విడుదల చేసిన కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడ : నవంబర్ 07 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక సారథ్యంలో చెకుముకి సైన్సు సంబరాలు ప్రారంభం సందర్భంగా పాఠశాల స్థాయి చెకుముకి సైన్సు పరీక్ష నిర్వహించడం జరిగింది. చెకుముకి పరీక్ష పత్రాలను విడుదల చేస్తూ కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ మాట్లాడినారు. విద్యార్థుల ప్రతిభ, పోటీ పరీక్షల అవగాహనకు చెకుముకి పరీక్షలు దోహదం చేస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పాఠశాల



మండల జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి చెకుముకి పోటీ పరీక్షలు 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ మీడియం లలో సైన్సు ,గణితము, సోషల్,దైనందిన శాస్త్ర సాంకేతిక అంశాల పట్ల పరీక్ష నిర్వహించబడును, సైన్స్ సంబరాలు ద్వారా విద్యార్థులలో సైన్స్ పట్ల జిజ్ఞాస పెరుగుతుందన్నారు. పాఠశాల పదవతరగతి విద్యార్థి ఎస్.కె. తాయబ్, టి. హర్ష కుమార్ 9 వ తరగతి) కె. షణ్ముఖ (8వ తరగతి) విద్యార్థులు మండల స్థాయికి ఎంపిక జరిగినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఈ శ్రీనివాసరెడ్డి జన విజ్ఞాన వేదిక, చెకుముకి సైన్సు సంబరాలు సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు, పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వాహకులు ఎం. జానకి రామ్ పాఠశాల ఉపాధ్యాయులు లింగయ్య, పాండురంగ చారి, ఖాజామీయా, వేణు కుమార్, చిన్నప్ప, శ్రీనివాస రావు విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో సామూహిక 'వందేమాతరం' గేయాలపన




లోకేశ్వరం నవంబర్ 07(తెలంగాణ పత్రిక):

దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి,రచయిత బంకిన్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయానికి నేటితో 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో సామూహిక వందేమాతర గేయాలపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అంగారి రామకృష్ణ మాట్లాడుతూ.. ఆనాడు వందేమాతర గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని, ప్రతి భారతీయుడిలో దేశ భక్తి, దేశం పట్ల ప్రేమభావం పెంపొందడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. ఇందులో భాగంగానే వందేమాతరం గేయం రచన పొంది నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలనుసారం ప్రభుత్వ కార్యాలయాల్లో సామూహిక వందేమాతరం గేయాన్ని ఆలపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ సోలేమాన్ రాజ్, సీనియర్ అసిస్టెంట్ సురేష్ గౌడ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవం

-గ్రామపంచాయతీ ఆవరణలో వందేమాతర గీతాలాపన




కొడిమ్యాల, నవంబర్ 07. తెలంగాణ పత్రిక:

కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఈరోజు వందేమాతర గీతం 150.వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు అందరూ కలసి దేశభక్తి నినాదాలతో "వందేమాతరం" గీతం ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, స్వాతంత్ర్య పోరాటాల జ్ఞాపకాలను మరచిపోకుండా ఉంచాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో దేశభక్తి జోష్ నిండిన వాతావరణం నెలకొంది.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది. యువత, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన




సంగారెడ్డి నవంబర్ 07 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి:

సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో వందేమాతరం కార్యక్రమంలో గీత ఆలాపనలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, ఏ ఆర్ డి ఎస్ పి నరేందర్,, కిరణ్ కుమార్, నాగేశ్వరరావు, ఆర్ఐలు రామారావు, రాజశేఖర్ రెడ్డి, డానియల్, శ్రీనివాసరావు, ఆఫీస్ సూపరిండెంట్స్ అశోక్, మోహన అప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆతికం రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి తెలంగాణ పత్రిక గూడ రమేష్ రెడ్డి పరామర్శ

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 07, తెలంగాణ పత్రిక



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్ లో జర్నలిస్ట్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి ఇటీవల వారి నాన్న మరణించగా తెలంగాణ పత్రిక గూడ రమేష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతాన్ని ఆలపించిన బీసీ జేఏసీ నాయకులు




ముధోల్:07నవంబర్(తెలంగాణ పత్రిక)

స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాది మంది భారతీయులను ఏకతాటిగా నడిపించిన వందేమాతరం గేయానికి శుక్రవారం తో 150 సంవత్సరాలు పూర్తి కావడంతో.. మండల కేంద్రమైన ముధోల్ లో బీసీ జేఏసీ నాయకులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ మండల అధ్యక్షులు బోయిడి అనిల్ మాట్లాడుతూ..వందేమాతరం గేయాన్ని బంకించంద్ర చటర్జీ రచించా రని తెలియజేశారు. పాఠశాలలో వందేమాతరం గేయాలు తప్పనిసరిగా విద్యార్థులు ఆలపించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ ముధోల్ మండల ఉపాధ్యక్షులు గడ్డం సుభాష్ మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్, వీడిసి ఉపాధ్యక్షులు పల్లె నాగేష్, డాక్టర్ దుర్గాప్రసాద్,ఇడపొల్ల లస్మన్న, మాధవరావు పటేల్, భాస్కరోళ్ల లవన్, శ్రీనివాస్ చారి, సారథి రాంకి, పవన్ పటేల్, ఓం ప్రకాష్, గడ్డం సురేష్, సంగొల్ల శ్రీనివాస్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)



మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి గారు కీ: శే తన్నీరు సత్యనారాయణ రావు దశ దిన కార్యక్రమనికి హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మండల పార్టీ అధ్యక్షులు మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు జహీరాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వందేమాతర గీతం ఆలాపన

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,నవంబర్, 07)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం శుక్రవారం రోజున బంకించెంద్ర చేటర్జి, వందేమాతరం జాతీయ గీతంను రచించి నేటికి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈ రోజు 150 వ వసంతోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయము, నందు వందేమాతరం, జాతీయ గీతాలాపనను, యం పి డి ఓ బీమ జయశీల, ఆద్వర్యంలో నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "వందే మాతరం"



(తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "వందే మాతరం" జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్, అన్ని పోలీస్ స్టేషన్లలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు.

## పాలిటెక్నిక్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం

-ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్




వేములవాడ, నవంబర్, 07, తెలంగాణ పత్రిక:

విద్యార్థుల్లో చైతన్యం, బాధ్యత పెంచే లక్ష్యంతో వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఈరోజు యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ, ర్యాగింగ్ అనేది ఒక నేరపూరిత చర్య అని, దీనివల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని విద్యార్థులకు స్పష్టం చేశారు. ర్యాగింగ్‌లో పాల్గొనేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి విద్యార్థి జీవితంపై, భవిష్యత్తుపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని వివరించారు. ర్యాగింగ్ అనేది శిక్షార్హమైన నేరం అని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ర్యాగింగ్ పట్ల ఉన్న అపోహలను తొలగించి, దాని దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించడానికి ఎంతగానో ఉపయోగపడింది. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భయం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని కాలేజీ ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ర్యాగింగ్ రహిత క్యాంపస్ కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## వందేమాతరం గీతం 150 ఏళ్ళు అయిన సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో గీతాలాపన

-వందేమాతరం గీతం దేశభక్తికి శాశ్వత ప్రతీక

-వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

వేములవాడ రూరల్, నవంబర్, 07, తెలంగాణ పత్రిక.



వందేమాతరం గీతం రచించబడి 150 ఏళ్ళు పూర్తయిన ఈ సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థుల తో కలిసి ముకుమ్మడిగా గీతాలాపన చేయటం జరిగింది అని అనంతరం విద్యార్థుల కు పళ్ళు పంపిణీ చేయటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్సాహభరితంగా ఈ వేడుకలు జరుగుతున్నాయి అని, బంకిమ్ చంద్ర చటర్జీ 1875 లో రచించిన ఈ గీతం స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చింది అని. "వందే మాతరం" అనే మంత్రం అప్పటి యువతలో దేశభక్తిని రగిలించింది అని,ఈ గీతం భారత జాతీయోద్యమానికి ఆత్మగా నిలిచింది అని. ఇది కేవలం ఒక పాట కాదు ఇది దేశప్రేమ, త్యాగం, ఐక్యతలకు ప్రతీక అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజం, కానిస్టేబుల్ లు వెంకటేష్, శ్రీనివాస్,సతీష్, ఆరిఫ్,రమేష్,లహరి ప్రియ, వినయ్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని

-ఫేక్ మీడియా ద్వారా అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని

-మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మండిపడ్డారు

-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,07 (తెలంగాణ పత్రిక):





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ, యూసుఫ్ గూడా, ఎల్లారెడ్డిగూడా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాదయాత్ర, భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది."ప్రజా ప్రభుత్వం – ప్రజా పాలన – మన కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర రూపురేఖలను మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే పార్టీ, రిజర్వేషన్లు భాగంగానే నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం జరిగింది. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమవంతు బాధ్యతగా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ బిజెపి కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నారు ఫేక్ మీడియా ద్వారా అసత్యపు ప్రచారం చేస్తుంది అని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనారు.

## భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 07, తెలంగాణ పత్రిక




అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అలగే కోతకు వచ్చి నా పంట పొలాల్లో నీరు నిలవడం వలన వరీ పంట పూర్తిగా కింద పడిపోయి వారూ కోయలేని పరిస్థితిలో ఉన్న రైతాంగానికి ఎకరానా 50 వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అలాగే ఉన్న వడ్లను తలూ తరుగు మ్యాచ్ రాలేదని ఇబ్బంది పెట్టకుండా మ్యాచర్ తో సంబంధం లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం అలాగే మండల కేంద్రంలో గ్రామాల మధ్య ఉండే కాజువే లు తెగిపోయాయో వాటిని పై బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నాం అలాగే సిరిసిల్ల నిమ్మపల్లి హైవే రోడ్ లో ఉన్నటువంటి లో లెవెల్ బ్రిడ్జి తెగిపోయింది ఎమర్జెన్సీ కావచ్చు అలాగే స్కూల్ పిల్లలకి కావచ్చు రైతులకు ప్రయాణికులకు అందరికీ ఇబ్బందిగా మారినా ఆ తెగిపోయిన బ్రిడ్జిని వెంటనే హై లెవెల్ బ్రిడ్జి పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఇవన్నీ పనులు పక్కన పెట్టేసి మిమ్ములను ఎన్నుకున్న ప్రజలను నానా అవస్థలు ఇక్కడ పడుతుంటే మీరు మాత్రం జూబ్లీహిల్స్ లో జరుగుతున్నటువంటి ఉప ఎన్నికపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు తమకు పని చేయాలని చెప్పి ఓట్లు వేసి గెలిపించిన నాయకులు ఇవాళ ప్రజలను మార్చి వారి కోసం వారి పార్టీ కోసం జూబ్లీహిల్స్ లో ప్రచార నిమిత్తం నిమగ్నమైననారు మీరు ప్రతిపక్షంలో ఉన్నపుడు గెలిచిన వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపడుతాము అని ప్రజలముందు నమ్మ బలికి మీరు గెలిచిన తర్వాత వెంకట్రావుపేట బావుసాయపేట గ్రామ ల మధ్య రాకపోకల లో ప్రజలు ఎన్ని రకాల ఇబ్బందులు పడుతున్నారో మీరు చూస్తున్నారా ఏమున్నా కాంట్రాక్టుల్లో లాభ పేక్షకోసం కొన్ని ట్రాక్టర్ల మట్టి పోసి లాభాలకు గడిచే విధంగా చేస్తున్నారు తప్ప ప్రజలకు ఉపయోగ పడే విధంగా చేయడము లేదు గెలిచిన అప్పటి నుండి నుండి ఇంత తవరకు కొనరావుపేట మండల కేంద్రంలో ఏమి అభివృద్ధి చేసినారు అని మేము అడుగుతున్నాము కనీసం ఇప్పటికయినా మారుమూల మండలం కొనరవుపేటకేంద్రలో సరేనా రోడ్డు కూడా లేకపోవడం చాలా దురదృష్టకరం ప్రతిపక్షం లో అన్ని చెప్పి అధికారం వచ్చాక అన్ని మరచిపోయి ఎమ్మెల్యే కొనరావుపేట మండల అభివృద్ధికి కృషిచేయాలని డిమాండు చేయడం జరుగుతుంది. అలగే నాయకులు అందరికీ తెలియజేస్తున్నాం అకాల వర్షాల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలను పట్టించుకోవాలి రోడ్లు కావచ్చు, వడ్లు కావచ్చు రైతులు కావచ్చు నష్టపోయిన ప్రజలను పట్టించుకోని వారి పక్షాన పని చేయాలని తెలియజేస్తున్నాం లేనియెడల భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తూ ఉన్నాం. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జింక వెంకట్, ముష్ణం శ్రీనివాస్, చల్ల జితేందర్, కదర్ల వికాస్, మల్లెబోయిన విజయ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రివర్యా లిఫ్ట్ మరమ్మత్తులపై దృష్టి సారించండి

-సమీక్షల పేరుతో కాలయాపన

-చేతికోచ్చిన పంట నెలపాలయుతున్నది

-లిఫ్ట్ నిర్మాణాలతోనే సరా..

-మైంటినెస్ పరిస్థితి, భద్రత పరిస్థితి మాటేంటి

-పెదవీడు మాజీ ఎం పి టి సి,వెంకట్ రెడ్డి

మఠంపల్లి, నవంబర్ 7(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం లోని కృష్ణనది పై నిర్మించిన లిఫ్ట్ లు కొంతకాలం వరకు పనిచేసి మూలన పడుతున్నాయని వాటి మరమ్మత్తుల సంతెంటని పెదవీడు మాజీ ఎం పి టి సి కుందూరు వెంకటరెడ్డి ఆరోపించారు. గురువారం మండల పరిధిలో గల రామచంద్రపురం వద్ద కృష్ణానది పై నిర్మించిన లిఫ్ట్ ను పదవీడు వార్డు మెంబర్ తో కలసి పరిశీలించారు. ప్రస్తుతం లిఫ్ట్ ట్రాన్సఫార్మార్లు, మోటర్లు కాలిపోవడం జరిగిందని దీనివల్ల సుమారు 100 వందఎకరాలు వరి పంట ఎండి పోయే పరిస్థితి ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.లిఫ్ట్ ల పేరుతో సమీక్ష లు చేయడం మినహా వాటి మరమ్మత్తుల కోసం పైసా విడుదల చేయడం లేదని, మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయడం లేదని ఒక వేళ విడుదల చేసిన అధికారులు, లిఫ్ట్ చైర్మన్ కి తెలియకుండా స్వహా చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే మంత్రి ఉత్తమ్ చొరవతీసుకొని లిఫ్ట్ కు మరమ్మత్తులు చేయించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థుల పరీక్షల ఫీజులను ఇష్ట రీతిన వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు

-ప్రైవేట్ విద్యాసంస్థలు యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తల్లారే సంజయ్

తెలంగాణ దినపత్రిక నవంబర్ 7.



బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్. ( బీడీఎస్ఎఫ్ ) ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జిల్లా కార్యాలయం లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తల్లారే సంజయ్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ పరీక్షల ఫీజును 125 రూపాయలు ఈనెల 13వ తేదీ వరకు చెల్లించాలని రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయి. జిల్లాలో మొత్తం 233 ప్రైవేట్ పాఠశాల ఉండగా అందులో సుమారు 11000 మంది విద్యార్థులు చదువు కుంటున్నారని అన్నారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు తమ ఇష్టారితిన వసూలు చేస్తున్నాయి ప్రభుత్వాన్ని నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న స్థానిక విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టుగా ఉండడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన ప్రశ్నించారు, ప్రత్యేక తరగతులు పేరిట మరో ఫీజుల దోపిడి చేస్తున్నారు విద్యార్థుల వారి తల్లిదండ్రుల రక్తని పీల్చి పిప్పి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పదో తరగతి చదివే విద్యార్థులు పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ప్రైవేట్ స్కూలు మాత్రం ఒక్కొక్క విద్యార్థి దగ్గర ఉండి 1000/ రూపాయలు నుండి 2000/ రూపాయలు వసూలు చేస్తున్నాయి. అధిక ఫీజులు పై తల్లిదండ్రులు సిబ్బందిని ప్రశ్నిస్తే వచ్చే పరీక్షల్లో తమ పిల్లలకు ఏమైనా ఇబ్బందులు పెడతారేమో అన్న భయంతో అడిగినంత ఇస్తున్నట్లు ఇప్పటికే చాలామంది తల్లిదండ్రులు తమ దగ్గర వచ్చి తమ బాధను విన్నవించు కున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. దీంతోపాటు విద్యాసంస్థలు అందిన కాడికి దండు కుంటున్నాయని ఆరోపణలు కూడా ఎన్నో రోజుల నుంచి ఉన్నాయని అన్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు ముఖ్యం గా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పైన ముఖ్యంగా పేద బడుగు బలహీన విద్యార్థులు తరఫున వారి యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి విద్యాసంస్థల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తొందర్లోనే లేనియెడల జిల్లాలో మొత్తం ఆయా మండల కేంద్రాల్లో మండల అధికారుల తోటి అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి విద్యార్థుల కు న్యాయం చేయాలని లేనియెడల బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లాల్లో పదవ తరగతి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి పాఠశాలల ముందర ధర్నాలు ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు, లాలు, నరేందర్, ప్రియా, రోజా, మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో కుక్కల దాడులతో పశువుల మృతి

- అధికారులు స్పందించాలని రైతుల విజ్ఞప్తి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల రోజులుగా కుక్కల దాడులు తీవ్రంగా పెరిగి రైతులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక రైతు సంఘం కుమార్ తండ్రి సంఘం ఐలయ్యకు చెందిన పొలంలో పశువులు తరచూ కుక్కల దాడికి గురవుతూ మృతి చెందుతున్నాయి. ఇప్పటికే గత కొన్ని రోజులుగా పలు ఆవులు, దూడలు ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయాయి. తాజాగా, ఈరోజు ఉదయం కూడా అదే పొలంలో ఉన్న దూడలపై కుక్కలు దాడి చేయడం జరిగింది. దాంతో దూడలు



తీవ్ర గాయాలపాలయ్యాయి. ఈ దాడులు నిరంతరం జరుగుతుండటంతో రైతు కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎంతో కష్టపడి పెంచు కుంటున్న పశువులు ఇలా మృతి చెందడం తట్టుకోలేని పరిస్థితి అని ఆయన తెలిపారు. గ్రామ పరిధిలో నిరాశ్రయ కుక్కలు విపరీతంగా పెరగడం వల్ల రైతులు, గ్రామస్తులు భయాందోళనకు గురవు తున్నారు. పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు కూడా భయపడే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను అధికారులు గమనించి తక్షణమే చర్యలు తీసు కోవాలని, పశువుల ప్రాణనష్టం నివారించాలని రైతులు ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణ జాగృతి జనం బాట, ఈనెల 8,9 తేదీల్లో వరంగల్ హనుమకొండ జిల్లా పర్యటనలో కవిత

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 7

తెలంగాణ జాగృతి జనం బాట ద్వారా ఈనెల 8 9వ తేదీన వరంగల్ హన్మకొండ జిల్లా ల పర్యటనకు కవితా వస్తున్న సందర్భంగా ఈరోజు హన్మకొండ లో తెలంగాణ జాగృతి వరంగల్ హన్మకొండ జిల్లా జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పత్రిక సమావేశం లో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ మాట్లాడుతూ కాజీపేట మండలం టేకుల గూడెం గ్రామంలో వరి పంట పరిశీలన చేస్తారు ఉనికి చర్ల ఎక్స్ రోడ్ దగ్గర జాగృతి జిల్లా శ్రేణులు కవితక్కకు బైక్ ర్యాలీ ద్వారా స్వాగతం తెలియజేస్తారు



తరువాత సమ్మయ్య నగర్ వరద ముప్పు ప్రాంత బాధితులను సందర్శించి ఎంజిఎం హస్పత్రి సీకేఎం హాస్పత్రి ఎస్సార్ నగర్ లాంటి ప్రాంతాలను సందర్శిస్తారు అని అన్నారు. జాగృతి రాష్ట్రా అధికార ప్రతినిధి డా నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర జాగృతి పోషిస్తుందని రైతులను అన్ని వర్గాలను మోసం చేసిన ఈ ప్రభుత్వం ప్రజలను కన్నీళ్లు పెట్టిస్తుందని అన్నారు వారి గోడు వినటానికి కవిత అక్క జనం బాట చేపట్టారని అన్నారు.రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మరిపల్లి మాధవి మాట్లాడుతూ మహిళా సాధికరిత ఇవాళ కేవలం కవితక్కకి సాధ్యమని అన్ని జిల్లాలలో మహిళల భద్రతకు పెద్దపీట వేసేలా కవితక్క వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి శ్రీశైలం వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాకల రాణి మంజుల వంశీకృష్ణ సొల్తీ కిషోర్ జన్ను సంతోష్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

- శ్రీ సిరి మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ సౌజన్యంతో ఏర్పాటు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4తెలంగాణ పత్రిక

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సిరి మల్టీస్పెషాలిటీ డెంటల్ క్లినిక్ సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం. ఈ సందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు చేసిన డా.సౌజన్య పలు సూచనలు చేశారు దంతాలను ఎలా పరిశుభ్రం చేసుకోవాలో డెమో ప్రదర్శన ద్వారా చూపించారు దంత సంరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు దంతాలు పరిశు భ్రంగా ఉంచుకోకపోతే జరిగే నష్టాలను వివరించారు కనీసం ఆరు నెలలకోసారి దంత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు పొగ తాగడం వల్ల



జరిగే నష్టాలను వివరించి అవగాహన కల్పించారు డా.ఎన్ రాజశ్రీ మాట్లాడుతూ రోజుకు రెండుసార్లు పండ్లు తోమడం అలవాటు చేసుకోవాలని కోరారు. దంత సమస్యలను నివారించడం నిర్ధారించడం, సత్వర చికిత్సను పొందడం అవసరం అన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు, నోటి ఆరోగ్యం కాబట్టి దంతాలను



రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్లబ్ కన్వీనర్ డా.ఎ.రవిప్రసాద్, అకాడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, డా.ఎస్ యమునారాణి, డా.వి.శ్రీనివాస రావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, స్రవంతి, శ్రీలత, అనూష తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## కుట్టిగుట్ట పై ఏర్పాటు చేసిన టవర్ 132కేవీ అది ఎప్పుడు కూలుతుందో అని హడలెత్తిపోతున్న జనం

- ఓ అధికారులారా మమ్మల్ని కొంచెం ఆదుకోండి...
- గుట్ట పైన టవర్... వాగు పంటి జనం..
- మొరం మాఫియా ఆగదాలకి మేము బలి కావాలా.. అని ప్రశ్నిస్తున్న స్థానికులు..

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- నవంబర్ 07:-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలం లోని కుప్టి గ్రామ సమీపంలోకడెం వాగు అని పిలవబడే వంతెన నుండి 300 మీటర్ల దూరంలో ఉన్న గుట్టపై ఏర్పాటు చేసిన పవర్ టవర్ కు ఒక ప్రక్కన మట్టి కూలుతూ ఉండటంతో మరో పక్కన వాగు ఎల్లప్పుడూ ప్రవహిస్తూనే ఉంటుంది. ప్రమాదవశాత్తు అది కూలితే ఎలా అని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు మాట్లాడుతూ పవర్ టవర్ సమీపంలోని మట్టి కూలుతూ ఉండడంతో టవర్ కు ప్రమాదం పొంచి ఉందని .అలా జరిగితే టవర్ కు 132 కెవి హై పవర్ వైర్ లు ఉన్నాయని విద్యుత్ అధికారుల వల్ల తెలిసింది. గతంలో అక్కడే గుట్ట పై ఉన్న విద్యుత్ స్తంభం 33 కేవీ లైన్ చుట్టూ మొరం మాఫియా తవ్వకాలు జరపడంతో ఆ స్తంభం పై సమస్యలు ఏర్పడినప్పుడు విద్యుత్ అధికారులు ఆ గుట్ట ఎక్కడానికి



గంటల తరబడి శ్రమించి అప్పట్లో సమస్యను పరిష్కరించి విద్యుత్ ను పునరుద్ధరించారు. అలాగే ఇప్పుడు మళ్లీ అటువంటి ఘటన పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు ముందే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఏంటి పై చొరవ చూపి అలాంటి సమస్య మళ్ళీ ఎదురు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన జాతీయ గేయం “వందేమాతరం”

- ఈ గేయం దేశభక్తి, ఐక్యత, త్యాగం వంటి విలువలను ప్రతిబింబిస్తుంది.
- సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి దేశభక్తి సందేశాన్ని పంపించారు.
- మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,07 (తెలంగాణ పత్రిక):

వందేమాతరం 150 సంవత్సరాల వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సామూహిక గీతాలాపన కార్యక్రమం స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన జాతీయ గేయం “వందేమాతరం” సామూహిక గీతాలాపన కార్యక్రమం ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండులో ఘనంగా నిర్వహించబడింది. బంకిమ్ చంద్ర చటర్జీ గారు రచించిన ఈ గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా, మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస



రావు, ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, మెదక్ టౌన్, మెదక్ రూరల్, హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి ఉద్దేశంతో అందరూ సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి దేశభక్తి సందేశాన్ని పంపించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో ‘వందే మాతరం’ గేయం అనేకమందిలో పోరాట స్ఫూర్తిని నింపింది. ఈ గేయం దేశభక్తి, ఐక్యత,



త్యాగం వంటి విలువలను ప్రతిబింబిస్తుంది. ప్రతి ఒక్కరు ఈ విలువలను మనసులో ఉంచుకొని ప్రజల సేవలో నిబద్ధతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, సుభాష్ చంద్ర బోస్, రంగా నాయక్, సీఐ లు రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి , శ్రీ.జర్జ్, శైలెందర్, రామకృష్ణ , ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుస్తకాలు పెద్దలు ప్యాడ్లు పంపిణీ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 7 తెలంగాణపత్రిక

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరావు జన్మదినం సందర్భముగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓల్డ్ రామంతాపూర్ లో పుస్తకాలు ప్యాడ్స్ పెన్నులు టీం ఆర్ ఎస్ ఎఫ్ వారి తరఫున పంపిణి చేయించటం జరిగింది ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్ మనీష్ మద్దూరి శ్రీనివాస్ రవి, గౌతమ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జైరామ్ వారి పెళ్లి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట, నవంబర్ 7,(తెలంగాణ పత్రిక )

సంగారెడ్డి నియోజక వర్గం, సదాశివపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన శ్రీ. జైరామ్ భారతి లక్ష్మణ్ బాబుగార్ల కుమార్తె వర్ష - అనికేత్ ల వివాహ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో, ఆనందంగా అట్టహాసాల తో సాంప్రదాయ పద్ధతిలో పెళ్లి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్, శ్రీనివాస్, జగదీష్, శ్రీశైలం బండిరాజు, తాలెల్మ రాము, బండి రాజు, రాగం అనిల్, పరమేష్, సోమ శంకర్, మొదలగు వారు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలన్న తవిడ బోయిన గిరిబాబు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 7 తెలంగాణపత్రిక

షేక్ పేట్ డివిజన్లోని మారుతీ నగర్లో గంగపుత్రుల సమావేశం ఏర్పాటు చేసి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవలసిందిగా కోరిన ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పూస బాబురావు రాకేష్ పూస సతీష్ గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ట్రాన్స్‌కో అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం నియామకం



పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 07 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా నిలుస్తున్న తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ట్రాన్స్కో కంపెనీ బాడీకి నూతన అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు.తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా లకు,తన నియమకానికి సహకరించిన ట్రాన్స్కో యూనియన్ ప్రెసిడెంట్ ఎం.తులసీరామ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నాగరాజు,అనుబంధ కార్యదర్శి కె.రామచంద్రం,సెక్రటరీ ఎన్.బాలకృష్ణ లకు విశ్వనాథ్ దుర్గం కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పదవీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యూనియన్‌కు,సంస్థకు మంచి పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని,ముఖ్యంగా ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ కన్వర్షన్‌పై పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## హనుమకొండ కలెక్టరేట్లో వందేమాతరం గానం



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 7

హనుమకొండ కలెక్టర్ స్నేహా శబరిష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో వందేమాతరం సామూహిక గానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల సమన్వయాధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దేశభక్తి విలువలను స్మరించుకోవాల్సిన అవసరాన్ని తెలుపుతూ పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్ చంటి



సంగారెడ్డి నవంబర్ 07(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లారా యికోడ్ మండల మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్ చంటి ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు సాయికుమార్ మాజీ ఎంపీపీ చంద్రయ్య మండల మాజీ వరం ఉప అధ్యక్షులు తుకారాం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి కార్యదర్శి శంకర్ బిసి సెల్ అధ్యక్షులు అంజయ్య యూత్ ప్రెసిడెంట్ అంజి.

## హనుమకొండ జిల్లా గ్రంథాలయంలో వందేమాతరం గీతాలాపన



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 7

హనుమకొండ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో వందేమాతరం గీతాలపన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ వందేమాతరం గీతం గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సంతోశ్ కుమార్, ఇంటర్నెట్ సెక్షన్ నిర్వాహకులు రాజేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోధన్ పోలీసులు తనిఖీలు నిర్వహించ పట్టుబడ్డ గంజాయి.



తెలంగాణ దినపత్రిక : నవంబర్ 7.

బోధన్ పట్టణంలోని మరి మైసమ్మ ఆలయ రహదారి వద్ద ఎస్ఐ మనోజ్ పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించ గా గురువారం రోజున మధ్యాహ్నం సుమారు 4 గంటల సమయం లో అనుమానాస్పదంగా బిలోలి నుండి బోధన్ వస్తున్న ఆటో TG 16T 1768 నంబర్ గల వాహనంలో ముగ్గురు వ్యక్తులు కలరు, ఆటో తనిఖీ చేయగా కవర్ 1kg 270 gr గంజాయి ఉన్నట్టు నిర్ధారణ చేసుకొని, గంజాయినీ సీజ్ చేసి నిందితులను రిమాండ్కి తరలించడం జరిగింది. గంజాయి నిందితులు గోనేకర్ గణేష్ శంకర్, కాశీనాథ్, గాడే శంకర్, షేక్. అబ్దుల్ ఖైసర్ నిందితులు కలరు. గంజాయి పట్టుకోవడంలో సహకరించిన ఎస్సై మనోజ్కు, కానిస్టేబుల్ రవి, కైసర్ వరుణ్ సాయికుమార్, సిపి జిల్లా సిపి సాయి చైతన్య అభినందనలు తెలియజేశారు.

## గంభీర్ పూర్లో రోడ్డెక్కిన మురుగునీరు

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 07



కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామ శివారులో మురికి కాలువ పరిస్థితి అధ్వానంగా తయారైంది గ్రామ శివారులో ప్రభుత్వ పాఠశాల తరువాత ఉన్న మురికి కాలువ నిర్మాణం చిన్నబీనంగా మారింది మురుగునీరు రోడ్డుపై నుంచి దేవాలయం వరకు పొంగిపొర్లుతుండడంతో రోడ్డు మొత్తం చెత్త నీటితో నిండి పోయింది దుర్వాసన గాలి పీల్చుకోవడం కష్టంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సమస్యను అధికారులు పట్టించు కోవడం లేదన్నా విమర్శలు ఉన్నాయి నిత్యం ఈ రహదారి గుండా చాలా వాహనాలు రాకపోకలు జరుగుతాయి ఈ సమస్యను ఎలాగయినా త్వరిత గతిన తీర్చాలని స్థానికులు, ఇటుగా వెళ్లె వాహన దారులు కోరుతున్నారు.

## స్టేట్ కళా ఉస్తవ్ 2025 సత్త చాటినా గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి

- స్టేట్ లెవల్ సింగింగ్ కాంపిటీషన్ లో రెండవ స్థానం కైవశం చేసుకున్న శ్రీ వైష్ణవి
- స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ నవీన్ నికోలస్,రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం, సర్టిఫికెట్ అందుకున్న శ్రీ వైష్ణవి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక )





పాల్వంచ నవభారత్ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి స్టేట్ కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది గత నెలలో కొత్తగూడెం క్లబ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో మొదటి స్థానం కైవశం చేసుకొని స్టేట్ కళా ఉస్తవ్ కి సెలెక్ట్ అయ్యింది నిన్న హైదరాబాద్ లో వేదికగా రాజేంద్రనగర్ లో జరిగిన కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో సేవిత శ్రీ వైష్ణవి ద్వితీయస్థానం గెలుచుకొని అందరి ప్రశంశలు అందుకొని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ నవీన్ నికోలస్ మరియు రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం సర్టిఫికెట్ అందుకున్నరు ఇట్టి కార్యక్రమములో తల్లితండ్రులు గిన్నారపు నాగేందర్, అంబికా మాట్లాడుతూ వైష్ణవి స్టేట్ లెవల్ లో ద్వితీయ స్థానం సంపాదించుకోవడం చాలా సంతోషంగా ఉంది మా అమ్మాయి సింగింగ్ లో మాత్రమే కాదు చదువు లో కూడా ఎప్పుడూ ఫస్ట్ ర్యాంక్ వస్తుంది రాబోవు రోజుల్లో అన్ని రంగాల్లో అత్యుత్తమ స్థానం సంపాదించుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, నవభారత్ స్కూల్ యాజమాన్యం ప్రశంలు తెలిపి అభినందించారు వైష్ణవి ఈ ఘనత సాధించడం చాలా గర్వకారణం విద్యార్థిని విద్యార్థులకు వైష్ణవి స్ఫూర్తిగా నిలిచిందని రాబోవురోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు

## సామూహిక వందేమాతరం గీతాలాపన

ఆమనగల్లు నవంబర్ 7 తెలంగాణ పత్రిక



జాతీయ గేయం వందేమాతరం స్వరపరిచి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ అటల్ బిహారీ వాజ్పేయి చౌరస్తాల్లో విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ సింగ్ వారితో కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి గోరేటి నరసింహ మాట్లాడుతూ వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనదేఅన్నారు. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ రణ నినాదంలా నిలిచింది వందేమాతరం. శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందన్నారు. స్వతంత్ర సమరయోధులకు మనో బలాన్ని ఇచ్చిందనీ తెలిపారు. బ్రిటిషర్లను వందేమాతరం అనే మాటే భయపెట్టిందన్నారు. భారతీయుల నోట మంత్రంలా మారిన వందేమాతరాన్ని పలికితే జైళ్ల పాల్జేశార న్నారు. ఈ రోజుకీ వందేమాతరం ఆలపించినా, విన్నా నరనరాన దేశభక్తి నిండుతుందన్నారు. ఒళ్ళు పులకరిస్తుందనీ తెలిపారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ మన జాతికి అందించిన ఆ గేయంలో ఉన్న శక్తి అదినీ తెలిపారు. పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావి తరాలకు ఘనంగా తెలియచేయాలన్నారు. ఈ గేయం శుక్రవారం నాటికి 150 ఏళ్ళు పూర్తి చేసుకొంటుందన్నారు. దేశవ్యాప్తంగా నిర్దేశిత సమయంలో ప్రజలందరూ వందే మాతరం ఆలపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి ందన్నారు. వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనందరిదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ కౌన్సిలర్, జిల్లా కౌన్సిల్ నంబర్, చెక్కల లక్ష్మణ్, పూర్వ ఏబీవీపీ నాయకుడు సిరి శ్రీశైలం, నరేందర్ రాథోడ్, జంగయ్య, లండం మల్లేష్, గోజే ఆనంద్, వరికుప్పల శ్రీనివాస్, టిల్లు యాదవ్, ఎర్రవోలు మహేష్, మహేష్, నాగిల్ల సందీప్, ఆనంద్, శ్రీను హిందూ, గోరటి భరత్, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదిరులు పాల్గొనడం జరిగింది.

## “వందేమాతరం “పాడిన పోలీసులు విద్యార్థులు

- 150 సంవత్సరాల వందేమాతరం గేయ ఆలాపన వేడుక
- ఉప్పల్ రింగ్ రోడ్డులో ట్రాఫిక్ పోలీసుల ఏర్పాటు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 7తెలంగాణ పత్రిక





వందే మాతర గేయాన్ని రచించి 150 శతాబ్దిన్నర ఐన సందర్భంగా రాచకొండ కమీషనర్ అఫ్ పోలీస్ సుధీర్ బాబు ఐపీస్ సూచనల మేరకు రాచకొండ ట్రాఫిక్ పోలీస్లు ఉప్పల్ రింగ్ రోడ్ జంక్షన్ లో ట్రాఫిక్ సిబ్బంది విద్యార్థులతో కార్యక్రామాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 ఘంటలకు డీసీపీ ట్రాఫిక్ డి శ్రీనివాస్ ఆద్వర్యంలో ఏ డీసీపీ లక్ష్మి ఏసీపీ ట్రాఫిక్ ఎంవీ శ్రీనివాస్ ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ మల్లేష్ ఉప్పల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ పెద్ద ఎత్తున పాల్గొన్న లిటిల్ ఫ్లవర్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు వందే మాతరం గేయాన్ని ఆలపిస్తున్నంత సేపు వాహన దారులందరూ తమ తమ వాహనాలను నిలిపి వందే మాతర గీతం ఆలపించి తమ గౌరవాన్ని చాటి చెప్పారు ట్రాఫిక్ డీసీపీ డి శ్రీనివాస్ ప్రసంగ ముఖ్యంశాలు శతాబ్దన్నర క్రితం ఒక గొప్ప బెంగాలీ కవి బంకిం చంద్ర ఛటర్జీ గుండెలోంచి ఉద్భవించిన రెండంటే రెండు పదాలు ఈ భారత జాతి విముక్తికి మహా మంత్రంగా మారాయి ఆ మంత్రమే “వందే మాతరం!” శతాబ్దన్నర క్రితం ఒక గొప్ప బెంగాలీ కవి బంకిం చంద్ర ఛటర్జీ గుండెలోంచి ఉద్భవించిన రెండంటే రెండు పదాలు, ఈ భారత జాతి విముక్తికి మహా మంత్రంగా మారాయి ఆ మంత్రమే “వందే మాతరం!” మనం కేవలం ఒక పాట యొక్క వార్షికోత్సవాన్ని జరుపుకోవడం లేదు. మనం 150 సంవత్సరాల ఆత్మగౌరవాన్ని 150 సంవత్సరాల అజేయమైన స్వాతంత్ర్య స్ఫూర్తిని మాతృభూమిపై చెక్కుచెదరని భక్తి యొక్క వారసత్వాన్ని స్మరించుకుంటున్నాము.ఈ గీతం మట్టిని నీటిని పంట పొలాలను ప్రజలను మొత్తంగా దేశాన్నే దైవంగా భావించే ఒక తాత్వికతకు పునాది వేసింది 150 ఏళ్లుగా ఈ దేశ ప్రజల గుండెల్లో మారు మోగుతున్న ఆ స్ఫూర్తి యొక్కప్రాముఖ్యతను వివరించారు. బంకిం చంద్ర చటర్జీ వందే మాతరం గీతాన్ని భారతమాత యొక్క దివ్య రూపాన్ని ప్రజల కళ్లకు చూపించారు మన భౌగోళిక ప్రాంతాన్ని కేవలం గీతలుగా చూడకుండా తల్లిగా శక్తి స్వరూపిణిగా పూజించేలా చేసింది స్వాతంత్ర్య సమరంలో ‘వందే మాతరం’ అనే నినాదం ఒక నిప్పు రవ్వ లాంటిది ఆ నిప్పు రవ్వ నిద్రాణంగా ఉన్న దేశభక్తిని లేపి కోట్ల మంది భారతీయులను ఏకం చేసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించింది. ఉరికొయ్యల వద్ద కూడా మన బిడ్డలు ఈ మంత్రమే పలికారు వందే మాతరం ఏ ఒక్క మతం కోసమో ప్రాంతం కోసమో రాసిన గీతం కాదు ఇది సమస్త భారతీయుల ఐక్యతకు పతాకం ఉత్తరాది నుండి దక్షిణాది వరకు తూర్పు నుండి పడమర వరకు భాష కులం మతం ఏదైనా సరే ఈ గీతం పలికి నప్పుడు మనమంతా ఒకే మాతృమూర్తి బిడ్డలము అనే భావన కలుగు తుంది భిన్నత్వంలో ఏకత్వం అనే మన సిద్ధాంతానికి అసలైన నిర్వచనం ఈ గీతం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు యువతకు వాహనదారులకు పిలుపు 150 ఏళ్లు గడిచినా వందే మాతరం నేటికీ మన శ్వాసలో మన హృదయ స్పందనలో జీవించి ఉంది దేశం స్వేచ్ఛ పొందింది కానీ మన కర్తవ్యం ఇంకా ముగియలేదు ‘భరత మాతకు నమస్కరిసు న్నాను అని పలకడం అంటే కేవలం నోటి మాట కాదు అది దేశం పట్ల అంకితభావం క్రమశిక్షణ కర్తవ్యాన్ని పాటించడానికి మనం తీసుకున్న ప్రతిజ్ఞ ఆ ప్రతిజ్ఞను మనమందరం నిలబెట్టుకుందాం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు వాహనదారులు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడాన్నిస్ఫూర్తి నిచ్చిన రాచకొండ కమీషనర్ అఫ్ పోలీస్ సుధీర్ బాబు ఐపీస్ ను అభినందిస్తూ తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

## సివి రామన్ జయంతి భారత శాస్త్రవేత్తకు ఘన నివాళి



ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 07:

ఏన్కూర్ మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాలలో శుక్రవారం నాడు భారతదేశం గర్వించే భౌతిక శాస్త్రవేత్త సి.వి రామన్ (చంద్రశేఖర్ వెంకట రామన్) 137వ. జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి. నాగరాజు మాట్లాడుతూ 1888 నవంబర్ 7న తమిళనాడులోని తిరుచునాపల్లి సమీపంలో అయ్యన్ పెటాయి గ్రామంలో జన్మించారని, చిన్నతనంలోనే విజ్ఞానం పట్ల ఆసక్తిని కనబరిచారని, 1907లో మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి గోల్డ్ మెడల్ సాధించిన తొలి భారతీయుడని,1930వ సంవత్సరం ఆసియాలో విజ్ఞాన శాస్త్రం రంగంలో నోబెల్ బహుమతి పొందిన మొదటి వ్యక్తి సి.వి.రామన్ అని తెలిపారు.అలానే పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ సి.వి.రామన్ విజ్ఞాన శాస్త్ర రంగానికి చేసిన కృషిని గుర్తించి 1954లో భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నను ఇచ్చి సత్కరించిందని, రామన్ ఎఫెక్ట్ ఎప్పటికీ శాస్త్రీయ పరిశోధనలో ఒక మైలురాయిగా నిలిచిందని,సివి రామన్ ముఖ్యంగా కాంతి స్వభావం, కణాల విస్తృత పరిశోధన ద్వారా శాస్త్ర సామ్రాజ్యాన్ని విస్తరించారని వారి సేవలను కొనియాడారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 28న జరుపుకుంటారని వారు తెలిపారు.సి.వి. రామన్ ను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్ తరం విజ్ఞాన శాస్త్ర రంగంలో కొత్త పుంతలు తొక్కాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.రవి ఉపాధ్యాయులు భూక్య రవి, ఎం.చందర్రావు, వి.రమేష్, జె.నాగేశ్వరరావు,హరియా నాయక్, సింగ్యా, ఉష శ్రీ, సౌందర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి పీ ఆర్ పీ రాష్ట్ర అధ్యక్షుడు రవి కుమార్

లక్షెట్టిపేట, నవంబర్ 7, తెలంగాణ పత్రిక:

దేశ రాజకీయ ముఖచిత్రం మార్చడానికి యువత రాజకీయాల్లోకి రావాలని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి రాజకీయ చైతన్య రథ యాత్రలు, మేధావులు,ఉన్నత విద్యావంతులు, సంఘ సేవకులు,యువత ప్రజారాజ్యం పార్టీలో చేరెందుకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కృషి చేస్తుందని వివరించారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని,అలాగే గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభివృద్ధిని విస్మరించి, అవినీతి అక్రమాలను పెంచి పోషించారన్నారు. ఇక బిజెపి మతాలను రెచ్చగొడుతూ రాజ్యాంగాన్ని మార్చే




కుట్ర చేస్తోందని ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా ప్రజా రాజ్యం పార్టీ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత నేడు రాజకీయాలను చూసి భయపడుతున్నారని, అసహ్యంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేవాభావం కలిగిన యువత ధైర్యంగా రాజకీయా ల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర స్టార్ క్యాంపెనర్, విశ్రాంత ఐఏఎస్ కూనపు రెడ్డి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను మెచ్చి చాలామంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. 2028 నాటికి పార్టీని బలోపేతం చేసి, అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతా మని ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా రాజ్యం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో చైతన్య రథయాత్ర నిర్వహించి ప్రజారాజ్యం పార్టీని ఆదరించండి- అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోండి అనే నినాదంతో గ్రామ గ్రామానికి వెళ్తామని ఆయన చెప్పారు.ఈ విలేకరుల సమావేశం లో మహిళ నాయకులు విజయ రెడ్డి, ఉదయ్ సింగ్ లు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పారిశుద్ధ్య సమస్య పై కలెక్టర్ ఆగ్రహం

- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి ని సస్పెన్షన్ చేయాలని ఆదేశం.
- పదవ తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి.
- ఎఫ్ ఆర్ ఎస్ ను సక్రమంగా వినియోగించాలి.

సంగారెడ్డి నవంబర్ 07(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ సమస్యపై కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రధానోపాధ్యాయులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంగారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో శానిటేషన్ సమస్య, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడంతో పాటు, పాఠశాలలో





శానిటేషన్ సమస్య కలెక్టర్ దృష్టికి రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రధానో పాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని జిల్లా విద్యాధి కారి వెంకటేశ్వర్లును ఆదేశించారు. పాఠశాలలో సానిటేషన్ సిబ్బందిని తొలగించి నూతన శానిటేషన్ సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశిం చారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించారు. ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటి నుండే ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రత్యేక తరగతులు నిర్వహిం చాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యా యులు సిబ్బంది కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

# అంగన్వాడి పిల్లల ఆరోగ్య సంరక్షణకు ముందడుగు వేయింగ్ మిషన్ అందజేత

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ముఖ్య అనుచరుడు చల్లా కృష్ణన్న ఆధ్వర్యంలో తంబూరు దయాకర్ రెడ్డి సలహా మేరకు కార్యక్రమం

తెలంగాణ పత్రిక, ప్రతినిధి ఖమ్మం నవంబర్ 7:

దానవాయిగూడెం, రామన్నపేట 59వ, 60వ డివిజన్లలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీ అంగన్వాడి స్కూల్‌లో చిన్నారుల ఆరోగ్య రక్షణకు నిదర్శనంగా ఒక మేలైన కార్యక్రమం చేపట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ముఖ్య అనుచరుడు చల్లా కృష్ణన్న ఆధ్వర్యంలో, తంబూరు దయాకర్ రెడ్డి



గారి సలహా మేరకు స్కూల్‌లోని పిల్లల ఆరోగ్య పరీక్షల కోసం వేయింగ్ మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా చల్లా కృష్ణన్న మాట్లాడుతూ “ప్రతి అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరిశీలించేందుకు అవసరమైన పరికరాలు ఉండాలి. పిల్లలు బలంగా, ఆరోగ్యంగా పెరగడం మన అందరి బాధ్యత”అని తెలిపారు. కార్యక్రమంలో చల్లా కృష్ణన్న, టీం, డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నాయకులు, మహిళా సంఘ ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన ఈ చర్యను స్థానిక ప్రజలు అభినందించారు.

# గణితం, గణాంకాల్లో మదన్ కుమార్‌కు పీహెచ్‌డీ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక

గీతం (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) స్కూల్ ఆఫ్ సైన్స్‌లో గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఆర్. మదన్ కుమార్ డాక్టరేట్ పట్టా కు అర్హత సాధించారు.ఆయన సాగదీసిన షీట్‌పై మాగ్నెటో హైడ్రో డైనమిక్ నాన్-న్యూటోనియన్ నానోఫ్లూయిడ్ ప్రవాహంలో ఉష్ణ బదిలీ లక్షణాలు అనే అంశంపై సమగ్ర అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గ దర్శకుడిగా గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణితశాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఆర్. శ్రీనివాస రాజు వ్యవహరించారు. డా.మదన్ కుమార్ అయస్కాంత, పోరస్ మీడియా ప్రభావాల కింద నానోఫ్లూయిడ్ డైనమిక్స్ యొక్క అధునాతన నమూనాలను రూపొందించి విశ్లేషించారు. ఇందులో



క్రాస్-డిఫ్యూజన్ ప్రభావాలు, జిగట దుర్వినియోగం, క్రియాశీలత శక్తి, ఉష్ణ వికిరణం, రసాయన ప్రతిచర్యలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలి ంచారు. బలమైన సంఖ్యా పద్ధతులను ఉపయోగించి సాగదీసిన షీట్‌లపై ద్రవం-ఉష్ణ పరస్పర చర్యల పై కొత్త అంతర్దృష్టులను పొందేందుకు జెఫ్రీ, విలియమ్సన్ ద్రవ ప్రవాహ నమూనాలను అన్వయించారు. ఈ పరిశోధన ఫలితాలు బయో మెడికల్ ఇంజనీరింగ్, మైక్రోఫ్లూయిడిక్స్, నానో టెక్నాలజీ, ఎనర్జీ స్టోరేజ్, ఆప్టికల్ పరికరాలు, స్మార్ట్ మెటీరియల్స్ వంటి రంగాల్లో వినియోగ అవకాశాలు కలిగి ఉన్నాయని తెలిపారు. మదన్ కుమార్ పీహెచ్‌డీ పట్టా సాధించిన సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీ.వి.వి. ఎస్.ఆర్. వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డా. ఎం. రెజా, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

# రహదారుల పై వరి ధాన్యం ఆరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు అని ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

వెల్దుర్తిమండల ప్రతినిధి, నవంబర్, 07 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, మాట్లాడుతూ కొంతమంది రైతులు వరి ధాన్యాన్ని రహదారుల పై అరబెటడం వలన ఇరుకుగా మరి ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, బ్లాక్ పాలిథిన్ కవర్లతో కప్పడం వలన రాత్రి వేళల్లో వాహనదారులు అవి గమనించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే కొన్ని చోట్ల ఈ విధంగా ఘటనలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. రహదారుల పై ధాన్యం అరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు అని అన్నారు.కావున రైతులు గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ ప్రదేశాలు లేదా రహదారుల కు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.



## పోలీసుల ఆధ్వర్యంలో వందేమాతరం గీతం ఆలాపన

- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..



వీణవంక ప్రతినిధి, నవంబర్ 7(తెలంగాణ పత్రిక ).

వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో వందే మాతరం గీతం 150 వసంతాల సందర్భంగా బస్టాండ్ వద్ద పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు మానవహారంగా ఏర్పాడి, వందేమాతరం గేతాన్ని సామూహికంగా ఆలపించి, దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్, ఎస్సై ఆవుల తిరుపతి,జడ్పీ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ టీచర్ రూప లేఖ,ఎంఆర్పి నాగిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపాలిటీలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. మున్సిపల్ కమిషనర్



తెలంగాణ దినపత్రిక బోధన్. నవంబర్ 7.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మునిసిపాలిటీ ఆవరణలో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం గీతాన్ని ఆలపించు కున్నారు శుక్రవారం రోజున దేశభక్తిని ప్రబోధించే విధంగా ఈ వందే మాతరం గీతాన్ని మర్చిపోకుండా స్ఫూర్తిని నింపే విధంగా దేశవ్యాప్తంగా వందేమాతరంగీతాన్ని ఆలపించుకుంటున్నారు కొదర్ మున్సిపల్ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ కృష్ణ ఎస్సై గణేష్ మరియు మునిసిపల్ సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ ఏబీవీపీ కార్యవర్గ సభ్యుడిగా పురుగుల శివ



ఆమనగలు నవంబర్ 7 తెలంగాణ పత్రిక

గ్రేటర్ హైదరాబాద్ ఏబీవీపీ కార్యవర్గ సభ్యుడిగా పురుగుల శివ నియమిం చారు. ఈ సందర్భంగా పురుగుల శివ మాట్లాడుతూ హైదరాబాద్ లో చైతన్య పురి (ఎల్బీనగర్) నవంబర్ 4న గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సమావేశంలో నాపై నమ్మకంతో నాకు గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడుగా నియమించిన గ్రేటర్ హైదరాబాద్ సెక్రెటరీ పృద్వి తేజ మరియు నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేషారు. విద్యార్థుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. ఏబీవీపీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఎబివిపి కార్యక్రమాన్ని ముందు కు సాగే విధంగా తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## స్థానిక హమాలి కార్మికులకే ఉపాధి కల్పించాలి

- బీహార్ హమాలి కార్మికులను పెడితే అడ్డుకుంటాం...
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్



వీణవంక ప్రతినిధి, నవంబర్ 7 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో సీడ్స్ ఆర్గనైజర్లు తమ వ్యక్తి గత లాభార్జన కోసం ప్రస్తుతం ఇస్తున్న రేటు ప్రకారం ఇవ్వకుండా,పాత రేటు తగ్గించి ఇస్తాం లేదంటే బీహార్ హమాలీలను తీసుకొచ్చుకుంటామని, పోటీ కార్మికులను తీసుకొచ్చి స్థానిక కార్మికుల పొట్ట గొడుతున్నారని, ఏదైనా సమస్య ఉంటే యూనియన్ ప్రతినిధులతో చర్చించి పరిష్కారం చేసుకోవాలని గత 25 సంవత్సరాలుగా గ్రామంలో పనిచేస్తున్న కార్మికులకు అన్యాయం చేయకూడదని, అలాగే గత ఏడు సంవత్సరాల నుండి ఒకే విధమైన రేటుకు పని చేస్తున్న కార్మికులను, బ్యాచిల మధ్య విభేదాలు సృష్టించి దీనిని రైతులకు ఇబ్బంది కలిగే విధంగా చేస్తున్న సీడ్ ఆర్గనైజర్లపై యూనియన్గా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, గతంలో చేసిన ఏదైతే పని విధానాన్నే, గతంలో ఇచ్చిన రేటు ప్రకారమే, కార్మికులు పనిచేస్తారని, కార్మికులకు సంబంధించిన పనిని వేరే ఇతర కార్మికులు చేస్తే అడ్డుకుంటారని, ఈ యొక్క జనరల్ బాడీ సమావేశంలో చర్చించి నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల హమాలి కార్యదర్శి తడిగొప్పుల రాజయ్య, పెద్ద మనుషులు, పోతరవేన రవి, బోయిని విద్యాసాగర్, సాయిలు, 40 మంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఎన్ టి కాలనీలో సమస్యల పై పర్యటించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 7తెలంగాణ పత్రిక

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్లోని పిఎన్టి కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు ఈ సందర్భంగా స్థానికులు కాలనీలోని పలు సమస్యలు సిసి రోడ్లు వేయాలని విద్యుత్తు సరిగ్గా రావడం లేదని హై ఓల్టేజ్ తో ఇబ్బంది పడుతున్నామని, అదేవిధంగా వీధి దీపాలు సక్రమంగా రావడం లేదని, తదితర విషయాలు స్థానికులు కార్పొరేటర్ కి విన్నవించడం జరిగింది కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి సమస్యలన్నీ తొందరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అధికారులు డియి నాగమణి, ఎలక్ట్రికల్ ఎడిఈ దశరత్ ,లైన్ మెన్ ప్రవీణ్, బిజెపి నాయకులు బొమ్మగోని రఘుపతి గౌడ్, అల్కాపురి సురేష్ ,కట్ట భాస్కర్, స్థానికులు ఉప్పలయ్య, నర్సింహ్మా, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరువు టోల్‌గేట్ వద్ద కంకర లారీ బోల్తా - ట్రాఫిక్‌కు అంతరాయం



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు పట్టణంలోని మూసివేసిన టోల్‌గేట్ వద్ద ఈ రోజు ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. రెడీమిక్స్ కంకర లోడుతో వెళు_న్న లారీ (TS 08 UG 9259) సిమెంట్ దిమ్మను ఢీకొని బోల్తా పడింది. దీంతో కంకర రోడ్డుమీద పాకి ట్రాఫిక్ కొంతసేపు పూర్తిగా స్థంభించింది. లారీ పటాన్‌చెరువు నుండి రామచంద్రపూర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అదృష్టవశాత్తూ డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. అయితే, లారీని తొలగించేందుకు క్రేన్ అవసరమవడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.ట్రాఫిక్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వాహనాలను మళ్లిస్తూ ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ప్రమాదానికి గురైన లారీ జైధర్ కన్స్ట్రక్షన్స్‌కు చెందినదిగా గుర్తించారు.

## మానవత్వం సాటుకున్న గుత్తా వెంకటేశ్వర్లు

నవంబర్ 7 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో గుత్తా వెంకటేశ్వర్లు మరొకసారి మానవత్వం సాటుకుంటూ సమాజ సేవ చేస్తూ ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందిస్తున్న ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు ఈ మధ్యనే స్వర్గస్తులైన మేడేపల్లి నాగభూషణం కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గాదె వెంకటరెడ్డి,గ్రామ మాజీ వార్డు నెంబర్ గుండ్ల ముత్తయ్య, సచ్చు వీరబాబు, నాగభూషణం కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది ఎప్పటి నుంచో ఎంతోమందికి సేవా కార్యక్రమాలు నిర్వహించిన గుత్తా సేవలను గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## గంభీరావుపేటలో సామూహిక 'వందేమాతరం' గేయాలపన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 7



దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకిన్ చంద్ర ఛటర్జీ రచించిన వందే మాతరం గేయానికి నేటితో 150వ సంతాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 10గంటల ప్రాంతంలో సామూహిక వందేమాతర గేయాల పన చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆనాడు వందేమాతర గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని, ప్రతి భారతీయుడిలో దేశ భక్తి, దేశం పట్ల ప్రేమభావం పెంపొందడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. ఇందులో భాగంగానే వందేమాతరం గేయం రచన పొంది నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలనుసారం ప్రభుత్వ కార్యాలయాల్లో సామూహిక వందేమాతరం గేయాన్ని ఆలపించడం జరుగుతుందని వారు పేర్కొంటూ ఆయా కార్యాల యల అధికారులు సిబ్బంది ఈ సామూహిక వందేమాతరం గేయాలాపనలో పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జస్టిస్ బీఆర్ గవాయి పై దాడి: నిరసనగా నవంబర్ 17న 'ఛలో ఢిల్లీ'

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 7 :

దళిత ఆత్మగౌరవ ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి – ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ పిలుపు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి పై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ నవంబర్ 17న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ ప్రకటించారు. దాడి జరిగి నెల రోజులు అవుతున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం జిల్లా ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన పీఆర్టీయూ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్ఫ్ (మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్) రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి



మాదిగ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్య అతిథుల డిమాండ్లు, వ్యాఖ్యలు దళితులకు రక్షణ ప్రశ్నార్థకం: "సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే, దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుంది?"అని నాయకులు ప్రశ్నించారు. కేసు నమోదులో నిర్లక్ష్యం దారుణం: దాడి జరిగి నెల రోజులు అవుతున్నా కేసు నమోదు చేయకపోవడం దారుణమని, జస్టిస్ గవాయి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇంత నిర్లక్ష్యం చేసేవారా అని ప్రశ్నించారు. కులం పక్షపాతం: ఈ దాడి దళితులపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని, న్యాయవ్యవస్థ, జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించుకుండా కుల వివక్షతను, పక్షపాతాన్ని చూపాయని విమర్శించారు. పోరాటానికి పిలుపు: 12 రోజులుగా న్యాయం కోసం ఎదురు చూసినా ఫలితం లేకపోవడంతో జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటానికి పిలుపునిచ్చామని అన్నారు.

ప్రధాన డిమాండ్లు:

తక్షణమే కేసు నమోదు చేయాలి, నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి చేత విచారణ జరిపించి, ఈ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు నవంబర్ 17న జరిగే 'ఛలో ఢిల్లీ', దళితుల ఆత్మగౌరవ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ములుగు జిల్లాకు ముగ్గురు కొత్త ఎంపిఓ లు. ఏటూరు నాగారం.పి వినయ్.

– ఎస్.ఎస్,తాడ్వాయిజి.మహేందర్, వెంకటాపురం జి.జమ్మిలాల్.

– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

శుక్రవారం గ్రూపు 2 ద్వారా నియమితులై ములుగు జిల్లాకు కేటాయించ బడిన ముగ్గురు ఎంపిఓలు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కుకలెక్టర్ ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కలను అందించారు. విధుల్లో చేరిన ముగ్గురు ఎంపిఓలకు జిల్లా కలెక్టర్



దివాకర టి.ఎస్. అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 ద్వారా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ క్రింద పేర్కొన్న మండలాలకు కొత్త ఎంపిఓలుగా కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఏటూరు నాగారం. పి వినయ్. ఎస్.ఎస్.తాడ్వాయి జి.మహేందర్. వెంకటాపురం జి.జమ్మిలాల్.

## వందేమాతర గీతానికి 150 ఏళ్ల మహోన్నత చరిత్ర రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట/ దుగ్గొండి నవంబర్ 7 తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గంలో వందేమాతర ప్రోగ్రాం జిల్లా కో- కన్వీనర్ వనపర్తి మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజు జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విచ్చేయడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్' లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది అని అన్నారు భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మ గౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ వందేమాతరం స్వాతంత్ర్య పోరాటం లో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందే మాతరానికి గౌరవం ఇచ్చారు అన్నారు. ఈ కార్యక్రమం లో.. బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రాంచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, ముత్యాల శ్రీనివాస్, పొనుగోటి రవీంద్రచారి, బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం నియోజకవర్గ మాజీ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి

## వందేమాతరం" సామూహిక గీతాలాపన

– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు)నవంబర్ 7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించు కుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గీతాన్ని



సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా



చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఆవరణం లోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం 150 ఏళ్లు - దేశభక్తి గీతానికి చారిత్రాత్మక ప్రాధాన్యం

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 07:

ఏన్కూరు మండల పరిధిలో ప్రధాన రహదారిపై వందేమాతరం జాతీయ గీతం పలువురు నాయకులు ఆలపించారుదేశభక్తి ఉత్సాహానికి ప్రతీకగా నిలిచిన "వందేమాతరం" గీతం ఈ సంవత్సరం 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం, భారత స్వాతంత్ర్య సమరంలో అనేక మందికి స్ఫూర్తినిచ్చింది. 1950లో భారత రాజ్యాంగ సభ "వందేమాతరం" గీతంలోని తొలి రెండు చరణాలను జాతీయ గీతంగా ఆమోదించింది. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గీతాన్ని దేశభక్తి నినాదంగా ఉపయోగించారని ప్రభుత్వ రిటైర్మెంట్ ఉపాధ్యాయులు ఆవుల నరసయ్య తెలియజేశారు. ఇప్పుడు 150 సంవత్సరాల తర్వాత కూడా ఈ గీతం భారతీయుల హృదయాలలో అదే ఉత్సాహం నింపుతోంది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు, సాంస్కృతిక సంస్థలు, ప్రభుత్వ విభాగాలు ఈ గీతానికి గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు,కొవ్వూరి నాగేశ్వరరావు,కంభంపాటి నాగేశ్వరరావు, జగసాని శీను, వదినేపల్లి దర్గయ్య, పొన్నం హరికృష్ణ, రాయల నరసింహారావు, దుగ్గిరాల సీతారాములు తదుర్లు పాల్గొన్నారు.



# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, నవంబర్ 7: తెలంగాణ పత్రిక

విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానం పై ఆసక్తిని పెంపొందించి, వారి భవిష్యత్తు దిశగా దారి చూపే లక్ష్యంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్–2025 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. ఈ పోస్టర్ ను మండల విద్యాధికారి సి. హెచ్. శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రేమలత లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలో 8వ,



9వ, 10వ తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. పాఠశాల స్థాయి పరీక్షలు నవంబర్ 7, మండల స్థాయి పరీక్షలు నవంబర్ 21, జిల్లా స్థాయి పరీక్షలు నవంబర్ 28 తేదీల్లో జరగనున్నాయని వివరించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పరీక్షలకు ఎంపికవుతారని తెలిపారు. అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల కన్వీనర్ వి. మహేష్ చంద్ర, కో–కన్వీనర్ పి. అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. రమణారెడ్డి, ఎస్. మధుసూదన్ రావు, ఎం. లత, పి. స్వప్న, సి. హెచ్.వి. సరిత, ఫయాజ్ మొహమ్మద్, ఎస్. సుజాత దేవి తదితరులు పాల్గొన్నారు

# భయాన్ని చెదరగొట్టి లక్ష్యాల దిశగా!

– వ్యక్తిత్వ శిక్షణా తరగతుల్లో మానవ విలువలతో స్ఫూర్తి నింపిన ఉపన్యాసాలు

– ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సిద్ధాంతాలు, విలువలు, స్వప్నాలు ప్రేరణగా ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దానవాయిగూడెం లోని బాలికల గురుకులంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు



కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక వ్యక్తి ఎదిగితేనే ఒక కుటుంబం ఎదుగుతుంది కుటుంబం ఎదిగితేనే సమాజం, దేశం ఎదుగుతుంది." అని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న భయం, సందేహాలను తొలగించి, స్పష్టమైన లక్ష్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం అనే మూడు మంత్రములు జీవిత విజయానికి పునాది అని సూచించారు. కష్టాలు వచ్చినప్పుడల్లా తలవంచి వెనక్కి తగ్గడం కాకుండా, మేల్కొని ముందుకు సాగాలని ప్రేరణనిచ్చారు. కర్తవ్యబాధ్యత, క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రేమ–త్యాగాల గొప్పతనం పై తీసుకున్న పలువురు వక్తల ఉపన్యాసాలు విద్యార్థినిలను కదిలించాయి. కొంత మంది విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల గురించి మాట్లాడేటప్పుడు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ దుర్గ, అధ్యాపక బృందం, డైరెక్టర్లు దాసరి రంజిత్, స్థానిక ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కథలాపూర్ మండల పరిధిలోని బస్టాండ్, పాన్ షాప్, హెూటల్స్ ఇతర రద్దీ ప్రాంతాల్లో పోలీసు నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు





కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 07

కథలపూర్ పరిధిలోని రద్దీ ప్రాంతాలలో లలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక విస్తృత తనిఖీలు నిర్వహించి మండలం లో గంజాయి లాంటి పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని,పోలీస్ సిబ్బంది మత్తు పదార్థాలను గుర్తించే నార్కోటిక్ జాగిలలతో తరచు మండలం పరిధిలో ఉన్న, పాన్ షాప్,కిరాణా షాప్ లలో,బస్టాండ్ ప్రాంతాల్లో,రద్దీగాల ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలం లో గంజాయి రవాణా చేసిన,అమ్మిన,సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిషేధించిన గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# స్వాతంత్ర్య పోరాటంలో ఉత్సాహం నింపిన గేయం వందేమాతరం

– వందేమాతర గేయం రచించి 150 ఏళ్ల పూర్తయిన సందర్భముగా ఎంపీ అర్వింద్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 7, తెలంగాణ పత్రిక

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో ఉత్సాహం నింపిన గేయంగా వందే మాతరం చరిత్రలో నిలిచిపోయిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిజామాబాద్ నగరంలోని RBVRR పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 150 చోట్ల ఈ కార్యక్రమాన్ని పండగ లా చేయాలని నిర్ణయించిందని అన్నారు. 150వ సంవత్సరాన్ని ఇలా జరుపుకోవడం సంతోషం గా ఉందన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి




సామూహికంగా వందేమాతర గీతాలాపన చేశారు. ఈ నెల 26 వరకు వివిధ కార్యక్రమాలు కొనసాగు



తాయనిఅన్నారు. అనంతరం నాయకులు, విద్యార్థుల తో కలిసి స్వదేశీ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, RBVRR సొసైటీ చైర్మన్, అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్ష కార్యదర్శులు అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# డాడీస్ రోడ్ సేఫ్టీ స్టిక్కర్ల ఆవిష్కరణ

సదాశివనగర్, నవంబర్7(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలంలో శుక్రవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మండల ఎస్సై పుష్పరాజ్,సిద్ధికి ఆధ్వర్యంలో డాడీస్ రోడ్ సేఫ్టీ స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాడీ రోడ్ సేఫ్టీ స్టిక్కర్" అనేది వాహన భద్రత కోసం ఉపయోగించే క్యూఆర్ కోడ్ స్టిక్కర్,ఇది అత్యవసర పరిస్థితుల్లో వాహన యజమానిని సంప్రదించడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ స్టిక్కర్ వాహనాల పై ఒక భద్రత హెచ్చరికను సృష్టిస్తుంది, ఎందుకంటే ఇది యాక్సిడెంట్లు, పార్కింగ్ సమస్యలు,దొంగతనాలు లేదా ఇతర ప్రమాదాల సమయంలో మీ వాహనాన్ని త్వరగా గుర్తించడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డి,జిల్లా సేవాదళ్




అధ్యక్షుడు లింగాగౌడ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రావు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కార్ డెకర్స్ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక

కుషాయిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్ దరవ్యాల్బణానికి డెకొరేస్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా నిర్వహకులు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం గీతాలాపన



హుజురాబాద్ నవంబర్ 07 (తెలంగాణ పత్రిక)

కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో శుక్రవారం రోజు వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం రచించి ఇప్పటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించా లనే ఉద్దేశంతో ఈరోజు పారిశుధ్య కార్మికులు మున్సిపల్ అధికారులతో ఘనంగా వందేమాతరం గీతా లాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## వందేమాతరం 150వ వార్షికోత్సవాలు ఘనంగా పటాన్‌చెరు నియోజకవర్గం అంతటా దేశభక్తి ఉత్సాహం





పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, పాఠశాలలు, కళాశాలల్లో అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఏకకంఠంగా వందేమాతరం గేయాన్ని ఆలపించి దేశభక్తి భావాల ను వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్య సమరంలో వందేమాతరం గేయం పోషించిన విశిష్ట పాత్రను గుర్తు చేసుకుంటూ పలువురు ఉపన్యాసకులు ప్రసంగించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలతో పాల్గొని దేశభక్తి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.

## మాజీమంత్రి హరీష్ రావును పరామర్శించిన గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక

మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుని సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డిలు పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి సత్యనారాయణ గారు పరమపదించిన విషయం అందరికీ విధితమే. శుక్రవారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో..సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. హరీష్ రావుని ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, నర్ర బిక్షపతి, చంద్రశేఖర్, శ్రీధర్ చారి, పెద్ద రాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నా అభివృద్ధి ఆగదు విశ్వనాథ్

**- జమేధర్ బంజర్ పంచాయతీలో సిసి రోడ్లు ప్రారంభం**



అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 7, తెలంగాణ పత్రిక.

దమ్మపేట మండలం జమీందార్ బంజర్ గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది పంచాయతీ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కుంజ సూరిబాబు గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు తంగెళ్ల విశ్వనాథ్, కుంజ సూరి, మొడియం మహేంద్ర అశ్వరావుపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాలతో జమిందార్ బంజర గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది గ్రామస్తులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా ఫ్లెక్సీ తొలగించినందుకు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

**- ఫ్లెక్సీ లు తొలగించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి**




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 07)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలో దీపావళి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలుపుటకు కొదురుపాక గ్రామంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అట్టి బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీని తొలగించారు ఇట్టి విషయాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందిని అడగగా మేము తీసివేయలేదు అని తెలిపారు అందుకు గాను ఈరోజు మేము బోయినిపల్లి మండల పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వెంటనే తొలగించిన వారని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది దానికి సబ్ ఇన్స్పెక్టర్, ఎంక్వైరీ చేసి తగు చర్యలు చేపడుతామని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ సర్పంచ్ అక్కన్నపల్లి కర్ణాకర్, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్,మాజీ డైరెక్టర్ కన్నం సాగర్, నల్ల సతీష్, జగన్ గౌడ్, మేకల మహేష్, దుస మధు, పాల్గొన్నారు.

## ఉప్పల్ డిగ్రీ కళాశాలలో వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 7తెలంగాణ పత్రిక




భారతదేశ స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన 'వందేమాతరం' గీతానికి నేటితో 150ఏళ్లు నిండాయి.ఈ వేడుక సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు సామూ హికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. జాతీయోద్యమ మహనీయులకు ఘన నివాళులర్పించారు. వందేమాతరం ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ గీతం స్ఫూర్తిగా, సమైక్యతా భావంతో దేశ అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఓ విశ్వనాథ్ కుమార్, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమునారాణి, పి.విజయ్ కుమార్,డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్.చంద్రసాగర్, డా.పి. వెంకటేశ్వర్లు, స్రవంతి, అనూష, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# చర్చలు సఫలం.. తెరుచుకోనున్న కాలేజీలు

**-మొదటిపేజీ తరువాయి:** దీంతో శనివారం నుంచి ప్రైవేట్ కళాశాలు తెరుచుకోనున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కళాశాలలు అడిగిన రూ. 1,500 కోట్లలో రూ. 600 కోట్లు ఇప్పటికే విడుదల చేశామని గుర్తు చేశారు. మరో రూ. 600 కోట్లు వెంటనే విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. మిగిలిన రూ. 300 కోట్లు త్వరలో క్లియర్ చేస్తామని చెప్పారు. అయితే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కమిటీలో ఉన్నతాధికారులు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు.

**పాతి అధ్యక్షుడు రమేష్ రియాక్షన్**

ప్రభుత్వంతో తమ చర్చలు సఫలం కావడంతో అన్ని నిరసన కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు పాతి సంఘం అధ్యక్షుడు నిమ్మటూరి రమేష్ ఈ సందర్భంగా ప్రకటించారు. అయితే ఉన్నతాధికారులపై తాము ఎలాంటి వ్యాఖ్యలు చెయ్యలేదని స్పష్టం చేశారు. అయితే తమ సమ్మె కారణంగా పరీక్షలు నిలిచిపోయినందుకు చింతిస్తున్నామన్నారు. విశ్వ విద్యాలయాలతో చర్చించి పరీక్షలు త్వరగా నిర్వహిస్తామని నిమ్మటూరి రమేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇక ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో శనివారం నుంచి తలపెట్టిన లెక్చరర్ల ప్రదర్శన రద్దు చేసినట్లు పాతి జనరల్ సెక్రటరీ రవికుమార్ ప్రకటించారు.

**కమిటీ స్వరూపం ఇది..**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు.. ఉన్నత విద్యను మరింతగా మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి సంబంధించి విధి విధానాలు, ట్రస్టు బ్యాంకు ద్వారా నిర్వహణ, నిధుల సేకరణకు అవసరమైన సిఫార్సులను చేయనుంది. సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి వైస్ చైర్మన్‌గా వ్యవహరించనున్న ఈ కమిటీలో విద్యాశాఖ, ఎస్సీ అభివృద్ధి, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, మైనారిటీ సంక్షేమ శాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యామండలి చైర్మన్‌తోపాటు ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రొఫెసర్ కోదండరాం, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య (పాతి) నుంచి ముగ్గురు ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు. వీరితోపాటు కమిటీ చైర్మన్ నిర్ణయించే మరో వ్యక్తి కూడా సభ్యుడిగా ఉంటారు. మొత్తం 15 మందితో కూడిన ఈ కమిటీకి ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.

# ఔను..భారత్ పర్యటనకు వెళ్ళే ఆలోచన ఉంది

**-మొదటిపేజీ తరువాయి:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది భారత్ పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మంచి మిత్రుడని చెప్పిన ట్రంప్.. భారత్‌తో వాణిజ్య చర్చలు అద్భుతంగా సాగుతున్నాయన్నారు. త్వరలో భారత్–అమెరికా వాణిజ్య చర్చలు కొలిక్కివస్తాయని ట్రంప్ తెలిపారు. భారత్‌లో పర్యటనకు సిద్ధమవు తున్నారు. వచ్చే ఏడాదిలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉంది. ఈ విషయంపై స్వయంగా హింట్ ఇచ్చిన ట్రంప్.. ప్రధాని మోదీ పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్– అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. బరువు తగ్గించే మందుల ధరలను తగ్గించడానికి సంబంధించి కొత్త ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీతో వాణిజ్య చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని తెలిపారు. రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోళ్లను భారీగా తగ్గించిందని కూడా ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. ఇరు దేశాల వ్యాపార ఒప్పందాల నేపథ్యంలో తాను త్వరలో భారత్‌ను సందర్శిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీ గొప్ప మిత్రుడని, మహానుభావుడని కీర్తించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు భారత్ దాదాపు ఆపేసిందని, ఇది తన ఒత్తిడికి ఫలితమని కూడా ట్రంప్ అన్నారు. ఇలా ఉండగా, రష్యా నుంచి చమురు కొనుగోలు కారణంగా అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌ల నేపథ్యంలో రెండు దేశాలు మార్చి నుంచి ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందం కోసం ఇప్పటికి ఐదు రౌండ్ల చర్చలు జరిపాయి. మా మధ్య చర్చలు జరుగుతున్నాయి. నేను అక్కడికి రావాలని ఆయన కోరుకుంటున్నారు. మేము దాన్ని పరిశీలిస్తున్నాం. నేను వెళ్తాను. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి' అని ట్రంప్ అన్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది భారత్ లో పర్యటించాలని మీరు ప్లాన్ చేస్తున్నారా? అని ఓ విలేకరి ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'అలా కావొచ్చు. అవును' అని పేర్కొన్నారు. కాగా.. ట్రంప్ పర్యటనపై వైట్‌హౌస్ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇదిలావుంటే ప్రముఖ ఊబకాయం మందుల ధరల తగ్గింపు లక్ష్యంగా పలు ఫార్మా కంపెనీలతో ట్రంప్ కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం గురించి వైట్‌హౌస్‌లో విలేకరులకు వివరిస్తుండగా.. అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ట్రంప్ పక్కన ఉన్న.. ఓ ఫార్మాస్యూటికల్ ఎగ్జిక్యూటివ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో కార్యక్రమానికి కొంతసేపు అంతరాయం కలిగింది. పడిపోయిన వ్యక్తి నోవో నార్డిస్క్ ఎగ్జిక్యూటివ్ గోర్డాన్‌గ్రైడ్లేగా తెలుస్తోంది. ఈ సంఘటనపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ మాట్లాడుతూ.. ఆయన స్పృహ తప్పారని వెల్లడించారు. వైట్‌హౌస్ వైద్యబృందం వెంటనే స్పందించి ఆయనకు చికిత్స అందించినట్లు తెలిపారు.

# టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ

**-మొదటిపేజీ తరువాయి:** ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితిలో ఎలాన్ మస్క్ తొలి స్థానంలో ఉన్నారు. ఆయన అపర కుబేరుడిగా నిలిచారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ మరో ఘనత సాధించేందుకు సిద్ధమవుతున్నారు. టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ ఇచ్చేందుకు కంపెనీ వాటాదారులు అంగీకరించారు. దీంతో త్వరలోనే ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశాలు కన్పిస్తున్నాయి. టెస్లా ఇప్పటికే భారత్‌లోనూ అడుగిడింది. టెస్లా కార్లకు ఇక్కడా గిరాకీ ఏర్పడింది. దీనికితోడు ఎగిరే కార్లను ప్రవేశ పెడతానని అన్నారు. గురువారం టెస్లా (కంపెనీ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలో మస్క్‌కు భారీ ప్యాకేజీ ఇచ్చేందుకు 75 శాతం మందికి పైగా షేర్ హోల్డర్స్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్యాకేజీ ప్రకటన వెలువడిన అనంతరం మస్క్ ఆనందంలో మునిగిపోయారు. ఈ క్రమంలో రోబోతో కలిసి వేదికపై డ్యాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఈ క్రమంలో మస్క్ మాట్లాడుతూ.. తనకు మద్దతుగా ఓట్లు వేసిన వాటాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ ప్రకటన నేపథ్యంలో టెస్లా షేర్లు పెరిగినట్లు రాయిటర్స్ పేర్కొంది. మస్క్ కనీసం ఏడున్నర సంవత్సరాలు టెస్లాలో ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా తాజా ప్యాకేజీని ప్రకటించినట్లు తెలుస్తోంది. సెప్టెంబరులో దీన్ని ప్రవేశపెట్టినప్పుడు టెస్లాలో మస్క్ వాటా 12 శాతంగా ఉంది. అది ఇప్పుడు 25 శాతానికి పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా అయితే ఆయన వేతనం రోజుకు 237 మిలియన్ డాలర్లకు చేరుతుంది. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద వేతన డీల్‌గా ఇది రికార్డు సృష్టించనుంది. మస్క్ ప్యాకేజీని పెంచే విషయంపై టెస్లా బోర్డు వాటాదారులకు కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. దీనికి మద్దతిచ్చేందుకు తిరస్కరిస్తే.. ఆయన కంపెనీ నుంచి వైదొలగవచ్చని పేర్కొంది.

# పాక్ పత్రిక ది ఫ్రాంటియర్ కథనాలు

**-మొదటిపేజీ తరువాయి:** పత్రిక తన సంపాదకీయంలో నిరంతరం రష్యా విదేశాంగ విధానం, నాయకత్వాన్ని విమర్శిస్తూ కథనాలు ప్రచురిస్తుందని పేర్కొంది. ఇతర దేశాల అజెండాపై కథనాలను ఎంపిక చేసే విషయంపై అమెరికన్లైజ్డ్ బృందం బాధ్యత వహిస్తుందని.. అది రష్యా విదేశాంగ విధానాలకు, అధ్యక్షుడు పుతిన్ విమర్శకులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించింది. తమ దేశానికి సానుకూలంగా ఉండే ఒక్క కథనం కూడా ఈ పత్రికలో రాలేదని పేర్కొంది. అఫ్గాన్ వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే ఈ వార్తా పత్రిక.. మాస్కో ఫార్మాట్ ఆఫ్ కన్సల్టేషన్స్‌ను పూర్తిగా విస్మరించడం గమనార్హం అని వెల్లడించింది. ఈ సందర్భంగా యూఎస్‌కు చెందిన ఫ్రాంటియర్ పత్రిక జర్నలిస్టులు.. రష్యా ఆర్థిక పతనం అంచున ఉన్న దుర్భల దేశంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించింది. తమ దేశ ఆర్థికవ్యవస్థను సమర్థించింది. ఏ దేశ చరిత్రలోనూ ఇంతకుముందు లేనివిధంగా.. బయట ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నా తమ ఆర్థికవ్యవస్థ స్థిరమైన పురోగతిలో ఉందని వెల్లడించింది. 2024లో రష్యా జీడీపీ 4.1 శాతం పెరిగిందని పేర్కొంది. ఇలాంటి కథనాలు ప్రచురించే ముందు నిజాలు తెలుసుకోవాలని సూచించింది.

## ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజల ఆరోగ్యం కాపాడాలి

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లిసైదులు**

మోతె నవంబర్ 7 తెలంగాణ పత్రిక



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న మౌలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. రోగులు తాగటానికి మంచినీళ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న జి యన్ యం , పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఒక్క అటెండర్ ఉండటం వల్ల రక్షణ కరువైందని ప్రభుత్వం వెంటనే మరొక అటెండర్ ను నియామకం చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిటికీలు, తలుపులు సక్రమంగా లేవన్నారు. ఆసుపత్రి పరిశుభ్రంగా లేకపోవడంతో ఆస్పత్రిలోకి పాములు , తేళ్లు వంటి విషపురుగులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో రోగులకు ఇబ్బంది జరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా డెవలప్ చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం , వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య , సిఐటియు మండల కన్వీనర్ దోస పాటి శ్రీనివాస్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చర్లపల్లి మల్లయ్య , మేకల ఉపేందర్ పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన,"బి ఆర్ ఎస్ నాయకులు





**-నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేసిన కాంగ్రెస్**

**-అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా**

అశ్వారావుపేట ఆర్ సి, నవంబర్ 7, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపుమేరకు నేడు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు 5మండలాల నాయకులతో కలిసి అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు నరకానికి మార్గాలుగా మారాయని,ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా కనీసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేలకు చీమకుట్టినట్టు కూడా లేదని. డి ఎం ఎఫ్ టి(మైనింగ్),సి ఎస్ ఆర్ నిధులు ఎక్కడికి వెళు_న్నాయో అర్థం కావడం లేదని.సిట్/స్టాండ్ ఎమ్మెల్యేలు తప్ప, ప్రజల కోసం,ప్రజాసంక్షేమం కోసం నిలబడేవారు లేరని.అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఒక్క రోడ్డు కూడా పొయ్యలేదని...పొయ్యకపోగా గుంతలు పడ్డ రోడ్లకు సైతం మరమ్మతులు చేసే దిక్కు లేదని.అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో 23కోట్లతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి, పనులను మొదలు పెడితే 2సం దాటినా ఆ పనులను పూర్తి చెయ్యకపోవడంతో అశ్వారావుపేటలో నివసించే ప్రజలు,వ్యాపారస్తులు మరియు పట్టణానికి వచ్చే అనేకమంది నరకం చూస్తున్నారని.భారీ వాహనాలు వెళ్ళే క్రమంలో ఆ రాళ్ళు ఎగిరివచ్చి అద్దాలపై పడి పగిలే పరిస్థితి ఉన్నా కనీసం కన్నెత్తి చూసే నాధుడు లేదని,,,గిరిజన గ్రామాల్లో మంచి నీరు రావడం లేదు,వీధి లైట్లు వెలగడం లేదు,చెత్త ట్రాక్టర్ రావడం లేదు మాహా ప్రబో అని వేడుకున్నా పట్టించుకోవడంలేదని, మహిళలు రోడ్డెక్కి తమ బాధను నిరసన రూపంలో తెలియజేస్తున్నారని.నన్ను గెలిపించకపోయిన నాకే బాధ వేసి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరానని. గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసి ఇంకెవరినో గెలిపించాలని జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో ఎమ్మెల్యే లందరూ హంగామా చెయ్యడం విచిత్రంగా ఉందని.మణుగూరులో పార్టీ కార్యాలయంపై జరిగినా దాడి హేయమైన చర్యని.ఏదైనా ఉంటే కోర్టు ద్వారా చూసుకోవాలి కానీ ఇలాంటి రౌడీ రాజకీయాలు చేయడం ఏంటని మండపడ్డారు.రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తుందని.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బి ఆర్ ఎస్ పార్టీ, గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు.నియోజకవర్గానికి రావాల్సిన నిధులు వచ్చే దాకా నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే వరకు, మరియు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై మొదలైన పనులను వెంటనే పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆపేది లేదని..వెంటనే స్పందించి పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొల్లూరు డబల్ బెడ్ రూమ్ లో జూబ్లిహిల్స్ ఓటర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక




సంగారెడ్డి జిల్లా కొల్లూరు డబుల్ బెడ్ రూం సముదాయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఓటర్లతో సభ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీని ఓడించగల శక్తి కాంగ్రెస్‌కే ఉందని, బీజేపీ మైనార్టీలను విస్మరించి రాజకీయ లాభం కోసం సమాజంలో విభజన సృష్టిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం సామాజిక న్యాయం అని, అన్ని కులాలు, మతాలు సమానంగా అభివృద్ధి చెందేలా పనిచేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలందరూ శాంతియుతంగా, సమాన హక్కులతో జీవించాలనేది కాంగ్రెస్ ఆకాంక్ష అని చెప్పారు. బీఆర్ఎస్‌కు ఓటేయడం వృథా అవుతుందని, కాంగ్రెస్‌కు ఓటేస్తే ఢిల్లీలో ప్రజల తరఫున బీజేపీకి ఎదురు నిలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో బీజేపీ తీరుకు ఎదురొస్తూ ధైర్యంగా పోరాడుతున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమానికి కట్టుబడి పలు చర్యలు చేపట్టిందని వివరించారు. గత రెండేళ్లలో 14,230 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, 67,354 మంది కొత్తగా ఉచిత బియ్యం పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 2.39 లక్షల మంది ప్రతి నెలా వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పొందుతున్నారని చెప్పారు. కొల్లూరు ప్రాంతానికి 10 కొత్త రేషన్ షాపులు మంజూరు చేశామని, వాటిలో 5 ఇప్పటికే ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. కొల్లూరు మరియు జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని పెండింగ్ పనులన్నీ త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు కాదు, ప్రజలకు వాస్తవ సేవలందించే పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి, బీసీ బిడ్డ నవీన్ యాదవ్ గారిని గెలిపించాలని ఓటర్లను ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. నవీన్ యాదవ్ గెలుపుతో బీసీల గౌరవం పెరుగుతుందని అన్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం, సమాన అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని తెలిపారు. “మాకు మద్దతివ్వండి, మేము మీతో ఉంటాం” అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ‘ నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ విద్యార్థుల ఎంపిక’

సదాశివనగర్, నవంబర్7(తెలంగాణ పత్రిక):



నేషనల్ మెన్స్ కంమెరిట్ స్కాలర్షిప్ కు సంబంధించిన మెటీరియల్ జెడ్పిహెచ్ఎస్ ధర్మారావుపేట పాఠశాలలో హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ, డిఆర్పిటి ఎన్నారై శాఖ ఆధ్వర్యంలో బండి ప్రవీణ్ సహకారంతో 18 మంది విద్యార్థులకు విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధి రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రాబోయే స్కాలర్షిప్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గ్రామానికి పేరు తీసుకుని రావాలని అందరూ అందించే అవకాశాలను వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలుగు రాజు, నరేందర్, జయపాల్ రెడ్డి, జాస్మిన్, చిన్నయ్య, స్వామి, సుకున,కృష్ణకర్ రావులు పాల్గొన్నారు.

# బోధన్ పత్రీజీ జన్మ స్థల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అహింసయుత మహాకరణ శాఖాహార ర్యాలీ

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 7:



బోధన్ పట్టణంలో పత్రీజీ జన్మ స్థలమైన చెక్కర్ నగర్ సావిత్రి దేవి పిరమిడ్ల ధ్యాన మందిరము నుండి చైర్మన్ నల్ల గంగారెడ్డి ఆధ్వర్యంలోని అహింసయుత శాఖాహార ర్యాలీ శుక్రవారం రోజున టిటిడి కళ్యాణ మండపం వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ ర్యాలీ సందర్భంగా నిర్వాహకులు పి ఎం సి. ధ్యాన గద్దర్ భూపతి రాజు మాట్లాడుతూ పత్రీజీ జన్మదినంగా సందర్భంగా ఈనెల 7, 8, 9, తేదీన. మూడు రోజులు వేడుకగా జరుపు కుంటున్నారని అన్నారు. పత్రీజీ ఉద్దేశాన్ని తెలుపుతూ భూమండలమంతా అహింస యుతంగా ఉండాలని ఏ జీవిని చంపకూడదని, తోటి జీవులను చంపడం మా పాపమని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని అంతా శాంతి మాయం కావాలి అనే ఉద్దేశ్యంతో ర్యాలీ తీయడం జరిగిందని తెలిపారు. పత్రీజీ ప్రపంచంలోని 146 దేశాల్లో ధ్యానాన్ని, శాఖాహారా విధానాన్ని ప్రచారం చేశారని. పత్రీజీ సందేశాన్ని తెలియజేశారు ఈ ర్యాలీ కార్యక్రమంలో నల్ల గంగారెడ్డి చైర్మన్ పిఎంసి భూపతి రాజు, డాక్టర్ నీలిమ, చిదుర రాజు,పిరమిడ్ ధ్యాన మందిరం సభ్యులు, స్థానిక శాఖాహార ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం ప్రజలలో స్ఫూర్తిని చైతన్యం నింపుతుంది...

**-వందేమాతరం గీతం రచింపబడి 150 సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా..**




బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 07 :-

ఇచ్చోడ మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు.ఉపాధ్యాయులు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలాపన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు... మాట్లాడుతూ బంకిం చంద్ర రచించిన వందేమాతరం గీతం ప్రజలలో స్ఫూర్తిని. చైతన్యం ను రగిలించిందని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడే శక్తిని ఇచ్చి స్వతంత్రం రావటానికి కారణం అయిందని. ఈ స్ఫూర్తితో విద్యార్థులు మంచి పౌరులుగా తయారయి దేశ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, పిడి , పీఈటీలు , విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది



తెలంగాణ పత్రిక. బోధన్. నవంబర్ 7:

నిజాంబాద్ జిల్లా తెలంగాణ ప్రభుత్వ బెటాలియన్ క్యాండిడేట్స్ స్వతంత్ర ఉద్యమంలో భారతీయులు స్ఫూర్తిని వందేమాతరం గేయాన్ని నేటితో 150 సంవత్సరాలు ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించడం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి. కట్టుబడి ఇందులో భాగంగా బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ సురేష్ సార్ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఎన్సిసి కెప్టెన్ బాబురావు. మరియు ఎన్సిసి. విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

# వరి పంట చేనులో ప్రమాదవశాత్తు కింద పడి రైతు మృతి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 7:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంజిరావుపేట మండలం గజసింగవరం గ్రామంకు చెందిన ధ్యానబోయిన ఇజ్జయ్య (65) అనే రైతు వరి పంట చేను వద్ద ఆకస్మాత్తుగ కింద పడి హటన్మరణం చెందాడు. ఎకరం పొలంలో సాగు చేసిన వరి పంట ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నేల వాలింది. పంట చేతి కి వస్తుందో లేదో అంటూ దిగులు చెంది న రైతు పంట చేనులో ఒక్కసారిగా కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు మృతునికి భార్య లక్ష్మి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్




కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 7:

ఇటీవల కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కర్ర రాజశేఖర్ బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వినియోగదారులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి పూర్తిగా ప్రభుత్వం పక్షాన సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## దుబాయ్‌లోని అబుదాబి BAPS హిందూ దేవాలయ దర్శనం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్ అన్నతో పాటు నిఖిల్ రెడ్డి, శంకర్ యాదవ్, వెంకట్ రెడ్డి తదితరులు అబుదాబిలోని ప్రపంచ ప్రఖ్యాత BAPS హిందూ దేవాలయాన్ని దర్శించారు. భారతీయ శిల్పకళ వైభవం ప్రతిబింబించిన ఈ ఆలయంలో సనాతన ధర్మ స్ఫూర్తి ప్రతిఫలించే విధంగా నిర్మాణం ఆకట్టుకుంది. ఆలయ నిర్మాణ శైలి, శాంతి ప్రసాదించే ఆధ్యాత్మిక వాతావరణం వీరిని మంత్రముగ్ధులను చేసింది. భారతీయ సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందుతోందని, ఈ ఆలయం దానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో సామూహిక వందేమాతరం గీతాలాపన

-పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,బి రాజ గౌడ్.




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 7

సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు.శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల బి రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి హకీమ్ జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వందే మాతరం గీతం (150వ ) శతాబ్దిన్నర వేడుక

నవంబర్ 7, తెలంగాణ పత్రిక.

సుమారు 712వ సంవత్సరం నుండి 1947 వరకు మొఘలాయిలు, తురుష్కులు, గ్రీకులు, హూనులు, యవనులు, కుశానులు, శకులు, ఫ్రెంచ్ వాడు, డచ్ వాడు, బ్రిటీష్ వాడు, ఇలా మనమీద దండెత్తి మన సంస్కృతి సంప్రదాయాలు నాశనం చేసి వాడి సంస్కృతి ని భయం తో మెడమీద కత్తి పెట్టి మతమార్పిడి సంస్కృతి మార్పులు చేసిన నేటికీ “"హైందవ సనాతన ధర్మం"” నిలబడి ఉంది కారణం ఈ మాతృభూమి మీద సాంస్కృతిక అభిమానం. బ్రిటీష్ పాలకుల వివక్ష భారతీయుల బానిస మనస్తత్వాన్ని దూరం చేసిన ఏకైక పదం “వందేమాతరం” ఆ వందేమాతరం వ్రాసి నేటికీ 150 సంవత్సరాల సందర్భంగా నేడు అందరం కలిసి పాడుదాం లేదా కనీసం విందాం రండి. వందేమాతరం! భారతమాత గుణగణాల కీర్తి గానం.

వందేమాతరం వందేమాతరం సుజలాం సుఫలాం
మలయజ శీతలామ్
సస్య శ్యామలాం మాతరం ?వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీమ్
పుల్ల కుసుమిత ద్రుమదళ శోభినీమ్
సుహాసినీం సుమధుర భాషిణీమ్
సుఖదాం వరదాం మాతరం
వందేమాతరం.......... 2
కోటి కోటి కంఠ కలకల నినాద కరాలే
కోటి కోటి భుజైర్ధృత ఖర కరవాలే
అబలా కేనో మాం ఎతో బలే
బహుబల ధారిణీం నమామి తారిణీం
రిపుదల వారిణీం మాతరం
వందేమాతరం..........3
తుమి విద్యా తుమి ధర్మ
తుమి హృది తుమి మర్మ
త్వంహి ప్రాణాః శరీరే
బాహుతే తుమి మాం శక్తి
హృదయే తుమి మాం భక్తి
తోమారయి ప్రతిమాగడి మందిరే మందిరే
?వందేమాతరం....... 4
త్వం హి దుర్గా దశప్రహరణధారిణీ
కమలా కమలదళ విహారిణీ
వాణీ విద్యాదాయినీ, నమామిత్వాం, నమామి
కమలాం
అమలాం, అతులాం, సుజలాం, సుఫలాం,
మాతరం ఎ?వందేమాతరం......5
“"భావం"”
పుణ్యప్రదములైన గంగ, యమునాది జీవనదులను
కలిగిన దానవు,
మధురఫల భరితవు, మలయ పర్వతములనుండి
వీచే గాలుల చేత
చందనాన్ని పొంది మా సేదతీర్చే వాత్సల్యపూర్ణవు
అయిన తల్లీ! నీకు
నమస్కరిస్తున్నాను......1
స్వచ్ఛమైన తెలివెన్నెల చేత పరవశించిన రాత్రులు
కలిగినదానవు.
వికసించిన పారిజాత సుమాలతో శోభించే
నిత్యమంగళ రూపానివి, దరహాస
చంద్రికలతో మాపై ప్రేమామృతాన్ని కురిపించే
వాత్సల్యపూర్ణవు, లలిత
పదసంభరిత సంభాషణా చతురవు అయిన తల్లీ!
నీకు ప్రణామములు ....2

విజయయాత్రా సంరంభోత్సవ సమయంలో
అసంఖ్యాక ప్రజల గొంతు
కలలో నినదించే జయ జయ ధ్వానానివి(శబ్దానివి)
నీవు. కోట్లాది భుజాల పై
ధరింపబడిన పదునైన ఖడ్గసముదాయం
కల్గినదానవు. అధికాధిక బల సంపన్నురాలవైన,
ప్రచండ శక్తి స్వరూపిణివి అయిన నిన్ను అబల
అని
పేర్కొనటంలో ఔచిత్యం లేదు తల్లీ! శత్రు
మూకలను సంహరించగల
బలోపేతవైన వీరమాతవు నీవు. ప్రాణికోటి సకల
దుఃఖాలను పోగొట్టి
తరింపజేయగల దానవు నీవే తల్లీ! .. 3

నీవు సమస్త జ్ఞానానివి. ధర్మానివి, సకల
జీవకోటిలో చేతనా కేంద్రమైన
హృదయస్థానానివి. సకల జ్ఞాన సారానివి నీవు.
సమస్త జీవుల ప్రాణానివి
నీవు. మమ్ములను దివ్యబలసంపన్నులుగా పెంచి
పోషించే వీరమాతవు
నీవు. అరివీర భయంకరమైన మా
భుజాంతర్నిహితమై వున్న శక్తివి నీవేతల్లీ!
అమ్మా! మా అందరి హృదయాలలో జనించే భక్తి
రూపానివి నీవే. ప్రతి
మందిరంలోను నీ దివ్యమంగళ విగ్రహాన్ని
ప్రతిష్ఠించుకొంటాము...4

దశవిధ ఆయుధధారిణి అయిన దుర్గవు నీవు.
సకల సంపత్ ప్రదాయిని
అయిన లక్ష్మీదేవివి నీవు. పరాపర విద్యా ప్రదాయిని
అయిన సరస్వతీ
మూర్తివి నీవు. తల్లీ! నీకు అభివాదములు.
అనంతైశ్వర్య ప్రదాతవు,
అనన్యసామాన్యురాలివి, పుణ్యజలపూర్ణవు,
అన్నపూర్ణవు అయిన మాతృమూర్తీ!
నీకు వందనములు....5

సస్యశ్యామలవు, సరళవర్తనివి, మందస్మిత
వదనారవిందవు, సకలాభరణ
భూషితవు అయిన మాతృమూర్తీ! విశ్వజననీ! నీకు
శతాధిక వందనాలు.
శతసహస్ర ప్రణామములు....6.....

బంకించంద్రుడు మాతృప్రేమతో వందేమాతర గీతంలో భారతభూమి సర్వసంపన్నత, వైభవంలను, ‘సుజల’, ‘సుఫల’, ‘సస్యశ్యామల’ – అనే పదాలతో పల్లవిలో వర్ణించారు. భారతభూమి ఇంతటి సంపదలతో తులతూగాలంటే అక్కడ నివసించే వారి మనస్తత్వం చందనంలా ఉండాలనే దృఢ సంకల్పం
ఆయన మనసులో ఉంది. ఎందుకంటే మలయ పర్వతాలు చందన వృక్షాలకు ప్రసిద్ధి. చందనాన్ని అరగ దీస్తే సుగంధం వెలువడుతుంది. అది గాలిలో కలిసినప్పుడు చల్లదనాన్నిస్తుంది.
భారతభూమిలో సంవత్సరంలో 8నెలలు ఎలాంటి ముసురులేకుండా
ఆకాశం స్వచ్ఛంగా ఉంటుంది చల్లని వెన్నెల రాత్రులు ఆహ్లాదాన్నిస్తాయి. సూర్యరశ్మి కావలసినంతగా ఉంటుంది. వర్షపాతం అవసరమైనంత మాత్రమే ఉంటుంది. దాంతో వాతావరణం వింతసోయగాన్ని కల్గి ఉంటుంది. అందువల్ల ఈ భూమి మిగిలిన ప్రపంచదేశాలకన్నా ఒక ప్రత్యేకత సంతరించుకున్నది. ఈ భూమిలో అన్ని పంటలూ పుష్కలంగా పండుతాయి.
భారతభూమి కున్న ఈ ప్రత్యేకతలను వర్ణిస్తూ, తల్లికి ఉండే ఎన్నో విశేషణాలు బంకించంద్రుడి మనస్సులో మెదిలి ఈ చరణంలో వచ్చాయి.
పరపాలనతో బలహీన పడటం వలన ఏర్పడిన అప్పటి దేశపరిస్థితలను గమనించి, భారత్కు పట్టిన గ్రహణం విడిచిన తర్వాత దృశ్యం ఎలా...
ఉంటుందనే విషయాన్ని మూడవ చరణంలో కవి మనముందు ఆవిష్కరించాడు. భారత ప్రజలు శక్తి సంపన్నులై, ఆయుధ ధారులై, శత్రుమూకలను చీల్చి చెండాడుతుండగల్గడం, వాళ్ళు బలహీనులు కారనే దృశ్యం ఆయన కళ్ళముందు సాక్షాత్కరించింది. తర్వాతి చరణంలో ప్రపంచంలోని అన్ని విద్యలకు మన భారతమాతే జన్మభూమిగా విరాజిల్లుతున్న భావన కవికి మదిలో మెదిలింది. సమాజ జీవనం సరైన పంథాలో ముందుకు సాగటానికి ప్రతివ్యక్తి ఏమిచేయాలి? ప్రతివ్యక్తి కర్తవ్యమేమిటి? ధర్మమేమిటి? వ్యక్తులంతా తమ తమ ధర్మాన్ని పాటించాలనే విషయం భారతదేశంలో చెప్పబడింది. తమ తమ కర్తవ్యాన్ని ఈ మాతృభూమి సేవకై వినియోగించాలనేది ఈ ధర్మానికి చెప్పబడిన అర్థం. మాతృభూమి కోసం పనిచేయటమే నాధర్మం. ప్రాణంతో ఉండి కూడా మాతృభూమికోసం పనిచేయకపోతే ప్రాణం లేనట్లేనని ఇక్కడివారి కన్పిస్తుంది. మాతృభూమిపట్ల భక్తి కలిగి ఉండటమే ఇక్కడున్న ప్రతి ఒక్కరి సర్వస్వం. భుజాల్లో శక్తి, హృదయంలో భక్తి ఉండటంతో ఇక్కడి వారికి ప్రతి మందిరంలో మాతృభూమి దివ్యమంగళ విగ్రహం కన్పిస్తుంది. అయిదవ చరణంలో మాతృభూమి స్తోత్రం పఠిస్తున్నప్పుడు కవికి దేవి మూడు రూపాల్లో దర్శనం ఇచ్చింది. ‘దశప్రహరణ ధారిణి దుర్గ’, ‘కమల దళ విహారిణి లక్ష్మి’, ‘వాణీ విద్యా దాయిని సరస్వతి’గా భారతమాతను దర్శించటంతో కవిలో
భావావేశం పొంగిపొర్లి ఈ చరణంలో తర్వాతి విశేషణాలు స్ఫురించాయి. అవి ‘అమలాం’, ‘అతులాం’, ‘సుజలాం’, “సుఫలాం’, “శ్యామలాం’, ‘సరలాం’,‘సుస్మితాం’, “భూషితాం’, ‘ధరణీం’, భరణీం’ ఈ భావాలన్నీ హృదయాంతరంగాల్లో



మారు మ్రోగగా వందేమాతరం, వందేమాతరం అంటూ గీతాన్ని పూర్తి చేశాడు బంకించంద్రుడు. కవి మనస్సులోని ‘మాతృభూమే నా సర్వస్వం’ అనే భావన కోటికోటి కంఠాలలో నుండి ‘ ప్రతిధ్వనించాలంటే వారందరిలోనూ అదే భావావేశం
రావాలి. అపుడే కోటికోటి భుజాలతో ఖడ్గధారులై స్వాతంత్ర్య సాధనకు, దేశరక్షణకు సైనికులు దశప్రహరణధారులవుతారు. విదేశీయులచే చీరకొంగు లాగబడుతున్న లక్ష్మీదేవి, వారి చెరనుండి
తప్పించుకొని.కమలంపై
పునఃప్రతిష్టితమవుతుందప్పుడు. విదేశీయుల చేతిలో బానిసగా మారిన సరస్వతీదేవి, వారిచేతులనుండి విముక్తమై ప్రపంచానికి జ్ఞానాన్ని ప్రసరింపజేస్తుంది. శస్త్రశక్తికి, శాస్త్ర, శక్తికి, ధనశక్తికి మళ్ళీ పూర్వ వైభవం సంప్రాప్తిస్తుంది. దాస్యం నుండి భారతదేశం విముక్తం కావాలనే బంకించంద్రుని హృదయంలోని ఆకాంక్ష ఆయన ‘కమలా కాంతేర్ దఫ్తర్’ అనే నవలలో కన్పిస్తుంది. అందులో ఆయన ఇలా వ్రాశారు. ‘నేను ఒడ్డుకు దూరంగా సాగర జలాలపై తేలియాడుతున్న తెప్పపై కూర్చుని ఉన్నాను. చీకటిగా ఉన్న ఒడ్డుపై ఇంకెవరూ లేరు. ఒంటరిగా ఉన్న నేను భయంతో అమ్మా! అమ్మా! అని అరుస్తున్నాను. ఆ సమయంలో క్షితిజంపై అలలలో ఒక మాతృమూర్తి దర్శనమిచ్చింది. చిరునవ్వుతో, ప్రకాశవంతమైన వెలుగులతో దశభుజ, శస్త్ర ధారి, భూమి స్వరూప, రత్నాలంకృత, సింహవాహిని, శత్రుసంహారిణి అయిన తల్లిని నేను చూశాను. అంతటి శోభాయమానంగా వెలుగొందుతున్న ఆ తల్లి చాలా దూరంగా ఉంది. మనమందరమూ ఆ సాగరజలాల్లోకి దూకి, ఈదు కుంటూ ఆమె వద్దకు చేరుకుంటాము’ ఇటువంటి మాతృభూమి స్వరూపం వందేమాతరం అనే గీత రూపంలో కార్తీక శుద్ధ నవమి నాడు స్ఫురించింది. అదృష్టవశాత్తూ ఆయన సంపాదకత్వంలో వెలువడే ‘వంగదర్శన్’ పత్రిక మరుసటిరోజు అచ్చవుతున్న సమయంలో సరిగ్గా ఆ గీతం సరిపోయేటంత ఖాళీ స్థలం మిగిలిపోయింది. ఆఖాళీ స్థలంలో ఆగీతాన్ని పొందుపరచారు. అది చూసి బంకించంద్రుడు ‘గీత మైతే అచ్చయింది. అయితే దానిలో ఉన్న భావం అర్థం కావటానికి 25లేదా30 సంవత్సరాలు పడుతుంది’ అన్నారు. జరిగింది కూడా అదే. అతని సన్నిహితులు కొందరు, ఆ గీతంలో సంస్కృత శబ్దాలు ఎక్కువగా ఉన్నాయని ఆక్షేపించినా, 1880 సంలో తాను వ్రాసిన ‘ఆనందమఠం’ నవలలో ఆ గీతాన్ని ఉన్నదున్నట్లుగా పొందుపరచాడు. భవిష్యత్తులో ఆ గీతానికి, ఆ పదాలకు అత్యున్నత మహత్వం కల్గుతుందనే ఆత్మవిశ్వాసం ఆయనకుండేది. ఆనందమఠం నవలలో ఆ గీతాన్ని పాడుతూ భవానందుడు ఇలా అంటాడు. ‘మాకు తల్లిలేదు, తండ్రిలేదు, అన్నా, అక్కలెవరూ లేరు. స్నేహితులు లేరు, భార్యా పిల్లలు లేరు. ఇల్లూ వాకిలి కూడా లేదు. కేవలం మాకున్నదొక్కటే. అదే సుజల, సుఫల, సస్యశ్యామల
అయిన మాత. మేమందరం ఆమె సంతానం’.
బంకించంద్రుడు ఈగీతం గురించి తన అక్కకొడుకుతో చర్చిస్తూ ‘ఈ గీతం శాశ్వతంగా నిలుస్తుంది. ఈ దేశవాసులందరి హృదయాలను ఆకర్షిస్తుంది, జయిస్తుంది’ అన్నారు. తన కూతురుతో మాట్లాడుతూ ‘ఒకనాటికి ఈ గీతాన్ని వంగభూమియే కాక దేశమంతటా ప్రజలు ఒకే కంఠంతో స్ఫూర్తివంతంగా పాడుతూ నృత్యాలనభినయిస్తారు’ అన్నారు. ఆయన చెప్పిన విషయాలు 25లేదా 30 సంల తర్వాత అని చెప్పటంతో ఆయనను ‘ద్రష్ట’ అంటున్నాం. కానీ వందేమాతరం మంత్ర సామర్థ్యాన్ని దర్శించటానికి అప్పటిదాకా బంకించంద్ర సజీవులుగా లేరు.

సేకరణ ఆనంద అనుదీప్

# కెఎన్ఎం - 1638 రకం వరి పైరు పరిశీలించిన వ్యవసాయ అధికారులు

మునగాల – ప్రతినిధి, నవంబర్ 7, తెలంగాణ పత్రిక :

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ శాఖ చేపట్టి నటువంటి 'ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం' అనే కార్యక్రమంలో భాగంగా మండలంలో బరాకత్ గూడెం, మాధవరం, గణపవరం గ్రామాలలో వరి కెఎన్ఎం – 1638 అనే రకం విత్తనాలను వానాకాలం సీజన్ కు అందించడం జరిగింది. రైతుల పొలాలలో జయశంకర్ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఏ. రామకృష్ణబాబు, మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు రైతులతో కలిసి క్షేత్ర దినోత్సవం నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రకం లక్షణాలను గురించి రైతులకు వివరించడం జరిగింది. కెఎన్ఎం – 1638 అనే రకం అగ్గి



తెగులు, ఉల్లికోడు తట్టుకొని తక్కువకాల పరిమితి 125 రోజులకే పంట చేతికి వచ్చె, సన్నగింజ రకము. దీని యొక్క అన్నం క్వాలిటీ కూడా సాంబ మసూరి లాగా ఉంటుంది. దీనికి కంకికి గింజలు దాదాపు 250 నుంచి 300 వరకు గమనించడం జరిగింది. కాండం తొలిచే పురుగు ఉధృతి కూడా పెద్దగా లేనందు వల్ల మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంది. దాదాపు 75 కిలోల బస్తాలు 38 నుంచి 40 బస్తాల వరకు రావచ్చు అని అంచనా వేయడం జరిగింది. కాబట్టి రైతు సోదరులు జయశంకర్ విద్యాలయం వారి వరి రకాలు ప్రైవేట్ కంపెనీలకు ఏమాత్రం తీసిపోకుండా తెగుళ్లను, పురుగులను తట్టుకొని నాణ్యమైన గింజలతో మంచి దిగుబడును ఇచ్చే రకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులు ఈ రకాన్ని ఇప్పుడు పండించిన రైతుల దగ్గర నుంచి విత్తనం సేకరించి వారు కూడా రాబోయే యాసంగి, వచ్చే సంవత్సరం వాన కాలంలో కూడా ఈ రకాలను పండించుకుంటే వారి విత్తనాలను వారే తయారు చేసుకుని వాడుకోవడానికి అనువుగా ఉంటుందని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈ రకం ధాన్యాన్ని పండించిన రైతులు రేణబోతు వీరారెడ్డి , శాఖమూడి అరవింద్, చందా రాధాకృష్ణ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత

**– తిరుమలాయపాలెం మండలంలోని 28 గ్రామాల్లో 60 కుటుంబాలకు ఆర్థికసాయం పంపిణీ**

**–ప్రతి కుటుంబానికి రూ. 10 వేలు చొప్పున అందజేత**

(తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

తిరుమలాయపాలెం : నిరుపేద, సామాన్య కుటుంబాలను ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్.. తిరుమలాయపాలెం మండలంలో మరోసారి తమ మానవత్వాన్ని చాటుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వివిధ కారణాల వల్ల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ట్రస్ట్ తరపున శుక్రవారం సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో నడుస్తున్న పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఈ నెలలో మండలంలో మరణించిన ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసింది. 28



గ్రామాల్లో 60కుటుంబాలకు సాయం పంపిణీ ఈ సహాయం పంపిణీ చేసిన గ్రామాల జాబితాలో వెదుళ్లచెర్వు, పిండిప్రోలు, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, జింకలగూడెం, గోల్ తండా, పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం, జల్లేపల్లి, హైదర్ సాయిపేట, పడమటి తండా, చింతల తండా (చంద్రు తండా), మేడిదపల్లి, ఇస్లావత్ తండా, సుబ్లేడు, హస్నాబాద్, రఘునాధపాలెం, మంగలిబండ తండా, కాకరవాయి, ఏనుకుంట తండా, సోలీపురం, పైనంపల్లి, బచ్చోడు తండా, బచ్చోడు, బీరోలు,



ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం గ్రామాలు ఉన్నాయి. మొత్తం 28గ్రామాల్లోని 60 కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం అందింది. కాంగ్రెస్ నాయకులు, అభిమానుల సానుభూతి ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మృతుల కుటుంబాలను ఆత్మీయంగా పలకరించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఈ సహాయం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చు

**కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్7 తెలంగాణ పత్రిక ములుగు స్టాపర్:

ములుగు మండలంలోని జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాలలో బి.ఈ.ఎల్. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్. (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి) క్రింద జిల్లాలోని 9 ఆశ్రమ పాఠశాలలు చిన్న బోయినపల్లి, కర్లపల్లి, లక్ష్మీ నగరం, ఘనపూర్, జగ్గన్నపేట, మేడారం, తాడ్వాయి చిరుతపల్లి-1,ఊరటం, కే.జీ.వీ. కన్నాయిగూడెం పాఠశాలలకు డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాలను సంస్థ తరపున జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమక్షంలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం ములుగు జిల్లాలో చేపట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇంత మారుమూల ప్రాంతాలను ఎంచుకుని మా గిరిజన విద్యార్థిని విద్యార్థులకు పరికరాలను అందించడం ద్వారా విద్యార్థులు పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు ఎంతగానో



ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు ఎంచుకున్న భాషపై డిజిటల్ విషయ పరిజ్ఞానం తెలుసుకోనుటకు, నేర్చుకొనుటకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా బి.ఈ.ఎల్. భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ జనరల్ మేనేజర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంస్థ తరపున అందించే డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాల వల్ల విద్యార్థులకు భాష నైపుణ్యాల అవగాహన ఎంతగానో తోడ్పడుతుందని మరియు భవిష్యత్తులో ఈ యొక్క పరికరాల ఉపయోగము వల్ల విద్యార్థులు ఎంచుకొనున్న సబ్జెక్టులో విషయ అవగాహన తోడ్పడుతుందని అన్నారు. ముందుగా



ఈ కార్యక్రమంలో స్కూల్ నెట్ ఇండియా లిమిటెడ్ సంస్థ అకాడమిక్ మేనేజర్ నర్సింగ్ దాస్ తొమ్మిది ఆశ్రమ పాఠశాలల హెడ్మాస్టర్లకు , కంప్యూటర్ ఆపరేటర్లకు డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాల ఉపయోగం పై ప్రదర్శించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏటూరునాగారం డిడి జనార్ధన్, ఏటీడీవో అజయ్ కుమార్, ఏసీఎంవో కోడి రవీందర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు యస్. రమాదేవి, మహిళా జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, సంస్థ సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా ర్యాలీ దేశభక్తి పెంపొందించిన వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 7:

బంకిమ్ చంద్ర చటర్జీ గారు రచించిన పవిత్ర గీతం 'వందేమాతరం' 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, జన్నారం మండలంలో దేశభక్తిని చాటే అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్లేట్ హైస్కూల్, స్లేట్ ఎక్సెన్స్ స్కూల్ విద్యార్థులు, స్థానిక పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ర్యాలీతో మార్మోగిన జన్నారం వీధులు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది భారత జాతీయ పతాకాలను చేతబూని జన్నారం మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో పట్టణం మార్మోగింది. ఈ ర్యాలీ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న తరువాత, విద్యార్థులందరూ దేశమాతకు వందనం చేస్తూ ఉద్వేగభరితంగా వందేమాతరం గీతం ఆలపించారు. జన్నారం ఎస్.ఐ. అనూష సందేశం: త్రివర్ణ పతాకం గౌరవం ప్రతి పౌరుడి బాధ్యత ఈ సందర్భంగా జన్నారం



సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గొల్లపల్లి అనూష గారు మాట్లాడుతూ, వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన ఈ చారిత్రక సందర్భం ప్రతి భారతీయుడికి గర్వకారణం అని తెలిపారు. త్రివర్ణ పతాకం దేశ ఏకత, త్యాగం, శాంతి, ధైర్యం మరియు గౌరవానికి ప్రతీక అని ఆమె ఉద్ఘాటించారు. దేశ వీరులు రక్తం చిందించి సాధించిన స్వాతంత్ర్యానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు జాతీయ పతాకానికి గౌరవం ఇవ్వడం, దాని విలువను గుర్తించడం బాధ్యత అని తెలిపారు.



150 సంవత్సరాల ఈ మహత్తర ప్రయాణం దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్యం, జాతీయ ఐక్యతకు ప్రతిబింబం అని తెలియజేశారు. చివరిగా, ఆమె స్వయంగా విద్యార్థిని, విద్యార్థులు అందరితో కలిసి వందేమాతర గీతం ఆలపించి, దేశభక్తిని పెంపొందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ దేశభక్తి ఉట్టిపడే కార్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ షిరీన్ ఖాన్, శ్రీదేవి, ఉపాధ్యాయులు కృష్ణ, నాగరాజు, కిరణ్, పిఈటి సంతోష్, నగేష్, జన్నారం పోలీస్ సిబ్బంది మరియు స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యువతలో దేశభక్తి స్ఫూర్తిని మరింతగా నింపింది.

## టీ సాట్, ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో విద్యారులకు పలు పోటీల నిర్వహణ

**–మండల విద్యాధికారిణి శోభారాణి**



వీణవంక ప్రతినిధి, నవంబర్ 7(తెలంగాణ పత్రిక):

వీణవంక జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో శుక్రవారం టి సాట్, ప్రధానోపాధ్యాయుల సంఘ ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగినది. ఇట్టి పోటీలను మండల స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు నిర్వహించడం జరిగినది.ఈ పోటీలకు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగినది. ఈ పోటీలలో క్విజ్ మొదటి పది స్థానాలలో నిలిచిన వారికి వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానాలు నిలిచిన వారికి సర్టిఫికెట్, మొదటి స్థానంలో నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగినది. ఇట్టి పోటీలకు మొదటి స్థానం నిలిచిన వారికి జిల్లా స్థాయిలో అవకాశం కలదు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి ఎస్ శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, జడ్జిగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మోయిజ్ బేగ్ వ్యవహరించగా,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ దొడ్ల



కూకట్పల్లి నవంబర్ 7 (తెలంగాణ పత్రిక)

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్, గురుగోవింద్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్ పూడుకుపోయి మురుగు నీరు రోడ్డుపై పొంగుతుందన్న విషయం తెలుసుకున్న ఆల్విన్ కాలనీ 124 కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం జిహెచ్ఎంసి సిబ్బందిని పిలిపించి ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో దగ్గరుండి పూడిక తీయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని, చెత్తను రోడ్ల మీద, బిల్డింగ్ ల మధ్య వేయడంతో స్థానికులు రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని కోరారు. చెత్తను నాలాలలో, రోడ్లమీద, చెరువులలో వేయవద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, సత్యరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పోలీస్ ఠాణాలో వందేమాతరం గీతాలాపన..

**–డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి, సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 07

కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో వందేమాతరం గీతాలాపన చేయడం జరిగింది.ఎస్ఐ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డీఎస్పీ వెంకట్ రెడ్డి,సిఐ నాగార్జున పాల్గొని కానిస్టేబుల్స్ తో వందేమాతరం గీతాలాపన చేస్తూ దేశ భక్తిని చాటుకున్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రం లో దళితులకు ఉన్నటువంటి పాత ముత్యాలమ్మ గుడి స్థలంలోనే స్థలాన్ని కేటాయించాలి

-కెవిపిఎస్ డిమాండ్



(తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత 50 సంవత్సరాల క్రితం పాత ముత్యాలమ్మ గుడిని పూజిస్తూ ఆరాధిస్తున్నారు కానీ అట్టి స్థలంలో ప్రభుత్వం వారు ఫెన్సింగ్ వేసి ఆ యొక్క స్థలాన్ని స్వాధీన పరుచుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు దానివల్ల ఎన్నో సంవత్సరాలైనటువంటి మా యొక్క దళితుల గుడి కబ్జా గురై పరిస్థితి ఉంది అందుకోసం పాత స్థలంలోనే స్థలాన్ని కేటాయించి కొత్త గుడి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని దళితుల మనో గౌరవాన్ని కించపరిస్తే ఊకునేది లేదని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు ఆ యొక్క గుడి స్థలాన్ని కెవిపిఎస్ ప్రతినిధి బృందం సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను కొలిక పొంగు వెంకటనారాయణ ఏపూరి వరదయ్య రాఘవులు కొమ్ము వెంకన్న బుచ్చి రాములు రాము వీరన్న విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు,50 వేల జరిమానా

-జగిత్యాల రూరల్ తహసిల్దార్ వరందన్



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 7

జగిత్యాల రూరల్ ప్రాంతంలో మట్టి,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ,గ్రామ పంచాయతీ అధికారికి కానీ పిర్యాదు చెయ్యండి అని జగిత్యాల రూరల్ తహసిల్దార్ వరందన్ తెలిపారు.

## వందే మాతరం" సామూహిక గీతాలాపన



ఇల్లంతకుంట, నవంబర్ 7: తెలంగాణ పత్రిక

మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం "వందే మాతరం" 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇల్లంతకుంట మండల వ్యాప్తంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఫారుఖ్, ఆర్ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు పై వివాదం

( తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండల కేంద్రం లో హైవే రోడ్డు పక్కన ఉన్న సర్వే నెంబరు 254 కాళీ స్థలం లో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని , ఊరు చివర దళితుల స్మశాన వాటిక పక్కన చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. శ్మశాన వాటికకు పక్కనే ఉన్న ఈ ప్రదేశంలో విద్యాసంస్థను ఏర్పాటు చేయడం సముచితం కాదని, కళాశాలకి వచ్చే విద్యార్థులు, సిబ్బందికి అసౌకర్యం కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో బి.ఎస్.పి పాలేరు నియోజకవర్గ నాయకుడు ఎన్నబోయిన రమేష్, బి.ఎస్.పి నియోజకవర్గ కార్యదర్శి కొమ్ము పూలే, సిపిఎం మండల నాయకుడు కొలిచలం స్వామి వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. విద్యాసంస్థల కోసం ప్రత్యామ్నాయ ప్రదేశాలను పరిశీలించాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి








-క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను గుర్తించాలి.
-నీతి ఆయోగ్ కేంద్ర ప్రభారీ అధికారి, డిప్యూటీ సెక్రటరీ, వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అన్వేష్ కుమార్.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్7 తెలంగాణ పత్రిక ములుగు స్టాపర్:

అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను గుర్తించాలని, ప్రజల జీవితాల్లో త్వరితగతిన మార్పు తీసుకురావాలని నీతి ఆయోగ్ కేంద్ర ప్రభారీ అధికారి, డిప్యూటీ సెక్రటరీ, వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అన్వేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కన్నాయిగూడెం బ్లాక్ కార్యక్రమంపై కేంద్ర ప్రబరీ అధికారి నీతిఆయోగ్ వాణిజ్య, పరిశ్రమల శాఖ డిప్యూటీ సెక్రటరీ అన్వేష్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కన్నాయిగూడెం బ్లాక్ అభివృద్ధిని కొలవడానికి ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం నిర్దేశించిన ఐదు ప్రధాన రంగాలలో సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మరియు పోషకాహారం గర్భిణీ స్త్రీలకు ప్రథమ త్రైమాసికంలో నమోదు, సంస్థాగత ప్రసవాలు, పిల్లల్లో పోషకాహార లోపం తగ్గింపు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో సదుపాయాల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. వ్యవసాయం మరియు అనుబంధ సేవలు కిసాన్ క్రెడిట్ కార్డు పంపిణీ, సూక్ష్మ నీటిపారుదల విస్తీర్ణం, సాయిల్ హెల్త్ కార్డుల జారీ మరియు పశువులకు టీకాలు వేసే కార్యక్రమాలపై దృష్టి సారించారు. ప్రాథమిక మౌలిక సదుపాయాలు ప్రతి ఇంటికి కుళాయి నీటి కనెక్షన్. ఓపెన్ డెఫెకేషన్ ఫ్రీ ప్లస్ గ్రామాల ప్రకటన, భారత్‌నెట్ కనెక్టివిటీ మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహాల నిర్మాణ పురోగతిని పరిశీలించారు.సామాజిక అభివృద్ధి. స్వయం సహాయక బృందాలకు రివాల్వింగ్ ఫండ్ మంజూరు, కొత్త ల ఏర్పాటు మరియు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా అన్వేష్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర పథకాల కలయిక , కేంద్ర ప్రభారీ అధికారులు, జిల్లా కలెక్టర్ల సహకారంమరియు బ్లాక్‌ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ అనే మూడు ప్రధాన సూత్రాలపైనే ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతం ఆధారపడి ఉందని పునరుద్ఘాటించారు. "కన్నాయిగూడెం బ్లాక్‌లో పథకాల అమలులో అధికారుల అంకితభావం అభినందనీయం. అయినప్పటికీ, కీలక సూచికలలో మరింత వేగంగా అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను గుర్తించి, లక్షిత జోక్యాల ద్వారా ప్రజల జీవితాల్లో త్వరితగతిన మార్పు తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమీక్ష కన్నాయిగూడెం బ్లాక్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతమిచ్చి, స్థానిక పరిపాలనలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతను పెంచడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, నీతి అయోగ్ బ్లాకు కోఆర్డినేటర్ రవీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "గాయత్రీ పరిశ్రమలో చేరకు క్రాషింగ్ ప్రారంభం"

సదాశివనగర్, నవంబర్7(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో 2025-26 సంవత్సరం చెరకు క్రాషింగ్ ను శుక్రవారం గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు సిడిసి చైర్మెన్ ఇర్షదుద్దీన్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమలో చెరకు తుసుకోవచ్చే రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. చెరుకు నరికే ముఠా నాయకులకు తగు సూచనలు,సలహాలు ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రైతులు ఏమైనా సమస్యలు ఉంటే ఫ్యాక్టరీ యజ మాన్యంతో మాట్లాడి త్వరితగతిన చెరుకు కోయటం ప్రారంభించాలని కోరారు.





ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మేనేజర్ మాలకొండయ్య,పీఓ బశ్వపొన్న రెడ్డి, కార్మిక సంఘ నాయకులు, గాయత్రి షుగర్ పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో "వందేమాతరం" గేయాలాపన

కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 7:

వందేమాతర గీతం శతాబ్దిన్నర ఉత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీనివాసల సేవా సంస్థ సభ్యులు గురువారం విద్యానగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వందేమాతర గీతం ఆలపించి స్వతంత్ర సమర యోధులను, స్వతంత్ర పోరాటాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి శ్రీనివాసుడు సాంప్రదాయ దుస్తులలో వచ్చి తిలకధారణతో వందేమాతర గేయం



పాడటంతో ఆలయ ప్రాంగణంలోని భక్తులు కూడా ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ సభ్యులు ఆలయ సిబ్బందిని సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులను వేదమంత్రాలతో ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వాసుదేవ శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, పైడ శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, పడకంటి శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, అవధూత శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, జిల్లా శ్రీనివాస్, మ్యాన శ్రీనివాస్, గోనె శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

– పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.
– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్మాణ పనుల ను మాస్టర్ ప్లాన్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాల ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశిం చారు. శు క్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో



పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి పని వివరాలను ఎన్ని రోజులలో పూర్తిచేస్తారని, ఇంజనీర్ అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాకార మండపం, గద్దెల ఆవరణ లో జరుగుతున్న పనులన్నీ పూర్తి స్థాయిలో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. మేడారం చేరుకున్న రాతి కట్టడాలకు సంబంధించిన రాళ్ళను కలెక్టర్ పరిశీలిం చారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ వీరస్వామి, ఐటిడిఏ ఏపిఓ వసంత రావు, ఆర్ అండ్ బి, పి ఆర్, ఆర్ డబ్లు ఎస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే మొక్కజొన్న పంట వేసుకోవాలి

వెంకటాపురం తెలంగాణ పత్రిక నవంబర్ 7

ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోనీ మొక్కజొన్న విత్తనోత్పత్తి చేయదలుచుకున్న రైతులు ఆర్గనైజర్ కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే రైతులు మొక్కజొన్న సాగు చేయాలని, మండలం వ్యవసాయ అధికారి నవీన్ శుక్రవారం ఒక ప్రకటనలో రైతులకు తెలియజేశారు. గత సంవత్సరం మొక్కజొన్న విత్తనోత్పత్తి లో తలెత్తిన సమస్యలు అనుభవాల దృష్ట్యా రైతులు మోసపోకుండా ముందస్తుగా అగ్రిమెంట్లు చేసుకున్న తర్వాతే మొక్కజొన్న పంట వేసుకోవాలని సూచించారు.... రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి అగ్రిమెంట్ తీసుకోవడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు.. రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి విత్తనాలు ఎరువులు పురుగు మందులు తీసుకున్నప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, అగ్రిమెంట్ మరియు బిల్లులు వంటకాలు పూర్తయిపోయే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, పంట పెట్టుబడి కింద కంపెనీ లేదా ఆర్గనైజర్ ఇచ్చే డబ్బులు కేవలం బ్యాంక్ అకౌంట్ ద్వారానే జమ చేసుకోవాలని నగదు రూపంలో తీసుకోవద్దని రైతులకి తెలియజేశారు... పంట వేసుకున్న తర్వాత కంపెనీ తరఫున ఫీల్డ్ ఏజెంట్లు తప్పనిసరిగా పంటని తరచుగా పర్యవేక్షిస్తూ వ్యవసాయ పంటలో వచ్చే ఇబ్బందులని వ్యవసాయ శాఖ ద్వారా నివృత్తి చేసుకొని రైతులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి రైతులు అధిక దిగుబడులు పొందేలా చూడాలి అని అన్నారు... ఆర్గనైజర్లు సైతం రైతులకు అందించే ఎరువులు పురుగుమందులు అన్ని లైసెన్సుడు ఎరువులు పురుగు మందుల దుకాణం నుంచి అందజేయాలని ఆర్గనైజర్లకి వ్యవసాయ అధికారి సూచించారు..... కంపెనీ గాని ఆర్గనైజర్లు గాని రైతులకి అగ్రిమెంట్ ఇవ్వకుండా మొక్కజొన్న సాగు చేయించి రైతులకి నష్టం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు... ఈ విషయమై వ్యవసాయ శాఖ నుండి వచ్చే సలహాలు సూచనలని రైతులు ఎప్పటికప్పుడు తప్పక పాటించాలని సూచించారు.

# అహింసాయుత స్వతంత్ర ఉద్యమంలో ఇది ప్రధాన ప్రేరణగా నిలిచింది

**-తాహసిల్దార్ రాజేశ్వరరావు**

**నర్సంపేట/దుగ్గొండి నవంబర్ 7 తెలంగాణ పత్రిక**



దుగ్గొండి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని తాసిల్దార్ రాజేశ్వరరావు తెలిపారు. శుక్రవారం జిపిఓ లు రెవిన్యూ సిబ్బంది ఈ కంప్యూటర్ ఆపరేటర్లు తో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఉమరాని ,ఆర్ఐ రాంబాబు, జిపిఓ లు, రెవిన్యూ సిబ్బంది ,ఈ కంప్యూటర్ ఆపరేటర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం మోంథ తుఫాన్ బాధిత రైతులకు పంట నష్టం పరిహారం వెంటనే అందించాలి

**-టిడిపి మండల అధ్యక్షుడు మరిగిద్దె రాజేశ్వర్ రావు**

**ఆత్మకూరు : నవంబర్ 07, (తెలంగాణ పత్రిక):**



మోంథ తుఫాన్ కారణంగా పలు గ్రామాల్లో బాధిత రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించాలని టిడిపి మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్ట పరిస్థితిని పరిశీలించిన టిడిపి అత్మ కూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరిగిద్దె రాజేశ్వర్ రావు బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోంథ తుఫాన్ కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల బాధను గుర్తించితక్షణమే నష్టపరిహారం అందించాలి పంటలు నాశనం అయిన రైతులకు సాయం చేయడం ప్రభుత్వ బాధ్యత" అని ఆయన అన్నారు.

తుపాను వచ్చి గత 15 రోజుల నుండీ, జిల్లా, మండలం,స్థాయి అధికారులు పరమార్శించి, వారి పంటల స్థితిగతులను గుర్తించిన దాఖలాలు లేవు, తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో నివసించే ప్రజలకు తాత్కాలిక ఆశ్రయాలు, ఆహారం, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు అందించాలంటూ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో స్థానిక తహసీల్దార్ ఆఫీసర్లను ముట్టడించే ధర్నా రాస్తారకు నిర్వహిస్తామని, రాజేశ్వర రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.**

**జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) నవంబర్ 7**



కొండగట్టు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక శక్తి అని ప్రతి విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ,కష్టపడి చదువుకోవడం,ముఖ్యమని అన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలను అలవరచుకోవాలి అని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు కాబట్టి, వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేయకుండా, దానిని నేర్చుకోవడానికీ, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికీ వినియోగించుకోవాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, తెలియని లింకులు,ఫేక్ ఐడీలకు స్పందించకూడదని సూచించారు.కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడిక, ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. సీనియర్లు జూనియర్లు అనే తేడా లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించాలని, ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని, సమాజంలో ఆదర్శవంతులుగా నిలవాలని అన్నారు.అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం భవిష్యత్తును నాశనం చేస్తుందని ఈలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని,కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీపై కేటీఆర్, నామ వివాదాస్పద వ్యాఖ్యలు

**-ఖండించిన ఖమ్మం టిడిపి నేతలు**

**నవంబర్ 7 ఖమ్మం నగరం (తెలంగాణ పత్రిక)**



ఖమ్మం నగరం. ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర, టీఎన్టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా రెండు ప్రధాన పార్టీలు స్థానికంగా నిన్న జరిగిన పత్రిక సమావేశంలో పోటాపోటీగా ఎన్టీఆర్ నామస్మరణ చేస్తున్నారు ఎన్టీఆర్ ను ఒక కులానికి ఆపాదిస్తున్నారు స్వర్గీయ ఎన్టీ రామారావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్ని వర్గాల కోసం ఒక రాజకీయ పార్టీని పెట్టి అనేక సంక్షేమ పథకాలు చేపట్టారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థను తీసుకొచ్చినటువంటి నందమూరి తారక రామారావు ప్రతి పేదవారికి రెండు రూపాయల కిలో బియ్యం పక్కా గృహాలు పెన్షన్ విధానం నందమూరి తారక రామారావు చొరవతో అనేక మందికి రాజకీయ భిక్ష పెట్టిన మహానుభావుడు ఆడబిడ్డలకు ఆస్తి హక్కులు సమాన హక్కులు కల్పించినటువంటి మహానేత ఎన్టీ రామారావు ఆనాడు కేసీఆర్ నుంచి ఈరోజు రేవంత్ రెడ్డి వరకు తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చినవారే ఈరోజు జరుగుతున్న జూబ్లీహిల్స్ ఎన్నికల బై ఎలక్షన్ వచ్చిన సందర్భంగా రెండు రాజకీయ పార్టీలు ఎన్టీఆర్ నామస్మరణ చేస్తున్నారు నిన్న నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి చేసింది కేసీఆర్ ఏ అని అన్నారు అసలు 99 లో నారా చంద్రబాబు నాయుడు హైదరాబాదులో హైటెక్ సిటీనీ బీజం వేశాడు. ఆనాడు చంద్రబాబు నాయుడు వేసిన బీజం ఈనాడు తెలంగాణలో ప్రతి గ్రామంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కనబడుతుంది నామ నాగేశ్వరరావుకి రాజకీయ భిక్ష పెట్టింది చంద్రబాబు నాయుడు ఈనాడు కేసీఆర్ ని చంద్రబాబే కారణం నామ నాగేశ్వరరావు విచక్షణకే వదిలేస్తున్నాము ఆనాడు 2004లో ఎక్కడో వ్యాపారం చేస్తున్న నామా నాగేశ్వరరావును తెలుగుదేశం పార్టీ లోకి తీసుకొచ్చి రాజకీయాలలో 2009లో ఎంపీగా గెలిపించుకొని పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడిగా ఆనాడు చంద్రబాబు నాయుడు చేశారు చంద్రబాబు పేరు వదిలేసి కేసీఆర్ జపం చేస్తున్నాడు. పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టింది నేనే అంటున్నారు మీరు ఆనాడు చంద్రబాబు నాయుడు సలవతోటే పార్లమెంట్లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టారు నామా నాగేశ్వరావుకి ఎటువంటి సంబంధం లేదు. ఖమ్మం ట్యాంక్ బండ్ లో ఎన్టీఆర్ విగ్రహం మేమే పెట్టామని ప్రగల్భాల్ పలుకుతున్నారు అది పూర్తిగా అవాస్తవముతో విగ్రహానికి దాతల సహకారంతో ఎన్నారై దాతల సహకారంతో అనేక ఎన్టీఆర్ అభిమానులతో ఖమ్మం ట్యాంక్ బండ్ మీద ఎన్టీఆర్ విగ్రహం పెట్టారు ఆనాడు కృష్ణుడు విగ్రహం రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టి వివాదాస్పదం చేశారు ఆరోజు హడావుడిగా నాశరకం పనులు చేపట్టి ఆ విగ్రహాన్ని హడావిడిగా ప్రారంభించారు ఎన్టీఆర్ పేరు తలవటానికి ఎలాంటి అర్హత మీకు లేదు ఈనాడు నందమూరి తారకరామారావు గురించి దయచేసి ఎన్టీఆర్ ని మీ కంపు రాజకీయాలోకి లాగాకండని విలేకరుల సమావేశంలో అన్నారు ఈ కార్యక్రమంలో కొల్లి కొండ మురళి, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, దామాల శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# తడిసిన పంటలను షరతులు లేకుండా మద్దతు ధరకే కొనుగోలు చెయ్యాలి న్యూడెమోక్రసీ

**-13న ఖమ్మం కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నాను జయప్రదం చేయండి న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్**

**-సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి అఖిలభారత రైతుకూలి సంఘం AIKMS జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి**

**(తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)**





తడిసిన పంటలను కొనుగోలు చెయ్యాలని పత్తి,వరి మొక్కజొన్న పంటలను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అన్నారు తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో పాలేరు డివిజన్ స్థాయి కార్యకర్తల జనరల్ బాడీలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు ఎటువంటి షరతులు లేకుండా అన్ని రకాల పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులను సర్వేలు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 13న అఖిల భారత రైతుకూలి సంఘం AIKMS ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఆఫీస్ ముందు వేలాదిమందితో ధర్నా కార్యక్రమం చేస్తున్నామని వారు అన్నారు ఈ ధర్నాతోనైనా ప్రభుత్వం దిగివచ్చి రైతాంగాన్ని ఆదుకోకపోతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన వస్తుందని హెచ్చరించారు. ఈ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ జిల్లా నాయకులు శీలం సుదర్శన్, సురేష్ గొర్రెపాటి వీరస్వామి అచ్చా ఉప్పలయ్య పి నాగయ్య నరసింహ నాగరాజు రామస్వామి శ్రీకాంత్ వెంకన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ టీజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 7(తెలంగాణ పత్రిక)**

స్వర్గీయ మాజీ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఎమ్మెల్సీ మొహమ్మద్ ఫరీదుద్దిన్ అత్యంత సన్నిహితుడు సీనియర్ నాయకులు జహీరాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అశోక్ షేరీ కుమార్తె వివాహనికి హాజరై నూతన వధూవరులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపినా మాజీ తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ నేడు జహీరాబాద్ పట్టణంలో ఎస్వి కన్వెన్షన్ హాల్లో జరిగిన మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ షేరీ కుమార్తె వివాహనికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి తన తండ్రి మొహమ్మద్ ఫరీదుద్దిన్ సార్ గుర్తుచేసుకున్నారు తన తండ్రి అశోక్ షేరీ అంకుల్ ఇంట్లో ఏశుభకార్యం అయినా తప్పకుండా హాజరు అయ్యేవారని వారిని కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసే వారని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మొహమ్మద్ కుతుబుద్దీన్ బిజీ సందీప్ బాల్రెడ్డి మాజహార్ నవీద్ మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నూతన ట్రాక్టర్ ను స్వయంగా నడిపిన 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డా నగేష్



**(తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

ఖమ్మం : శ్రీనివాస్ నగర్ 27వ డివిజన్ పరిధిలోని చెత్త సేకరణకు నూతన ట్రాక్టర్ ను అందజేయడం జరిగింది . ట్రాక్టర్ కు పూజలు నిర్వహించి స్వయంగా 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ మున్సిపల్ ట్రాక్టర్ నడిపి పారిశుద్ధ్య కార్మికులను ఉత్సాహపరిచారు . డివిజన్లో కాసేపు ట్రాక్టర్ నడుపుతూ పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్తను సేకరించారు . 27వ డివిజన్ ప్రజలు కొద్దిసేపు ఆశ్చర్యానికి లోనే ఆనందపడి కార్పొరేటర్ ను అభినందించారు . ఈ సందర్భంగా దొడ్డ నగేష్ మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు సారధ్యంలో గౌరవ మేయర్ , కమిషనర్ సహకారంతో నూతన ట్రాక్టర్ ను అందజేయడం జరిగిందని వారికి మనస్ఫూర్తిగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు . డివిజన్ ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని చెత్తను ట్రాక్టర్ లోనే వెయ్యాలని , తడి , పొడి చెత్తను వేరువేరుగా వేయాలని కోరారు . డివిజన్ అభివృద్ధి లక్ష్యం అని రాబోయే రెండు నెలల్లో ప్రతి వీధికి సీసీ రోడ్డు , సిసి డ్రైన్లు ఉండే విధంగా కృషి చేస్తానని ... అన్ని డివిజన్లు కంటే 27వ డివిజన్ నెంబర్ వన్ స్థానంలో అభివృద్ధిలో ఉండే విధంగా పనిచేస్తానని ... ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా పనిచేస్తానని 27 డివిజన్లోని మోడల్ పార్కు మరో నెల రోజుల్లో ప్రజల్లోకి అందుబాటులోకి రానున్నదని తెలియజేశారు . ప్రజలందరి సహకారం ప్రేమ , ఆప్యాయత మరువలేనిదని వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తానని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సూపర్వైజర్ సాంబయ్య , 27వ డివిజన్ జవాన్ దుర్గాప్రసాద్ మరియు పర్యాశుద్ధి సిబ్బంది పాల్గొన్నారు .

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు,మాజీ సర్పంచ్ గుమ్మ కొండ రాములు**



**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) :**

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన తోటపల్లి శ్రీను అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు గుమ్మ కొండ రాములు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని భార్య అరుణ కు 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాల మైసయ్య, నాయకులుగుమ్మకొండ భీమా భూపాల్, ముక్తాల బాల్ జంగయ, పెరుమాళ్ళ శ్రీశైలం, తోటపల్లి కృష్ణ, దార పాండు,డొక్కా బాలస్వామి, గుమ్మకొండ ప్రభాకర్, మొక్తాల చిన్న యాదయ్య, మొక్తాల పవన్, తోటపల్లి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి విజ్ఞాన పోటీలు

-8,9,10 తరగతుల విద్యార్థులకు

-టి-సాట్,ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహణ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 07)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విజ్ఞాన పోటీలు శుక్రవారం రోజు జరిగాయి అన్ని ప్రభుత్వ పాఠశాల నుండి 8,9,10వ తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నెలుట్ల శ్రావణ్ కుమార్, మాట్లాడుతూ విద్యశాఖ ఆదేశానుసరం ఉన్నత పాఠశాల విద్యార్థులలో నైపుణ్యతను వెలికి తీయడం కోసం ఈ టాలెంట్ పోటీలు నిర్వహించామని తెలిపారు, ఈ పోటీలలో విజేతలుగా ఎలక్షన్ పోటీలో మొదటి విజేతగా హారిక 10వ తరగతి హైస్కూల్ విలాసాగర్, రెండవ విజేతగా శ్రీవర్ష 9వ తరగతి హైస్కూల్ కొదురుపాక, మూడవ విజేతగా రోహిణి 10వ తరగతి హైస్కూల్ నర్సింగాపూర్ అలాగే క్విజ్ వ్యక్తిగత పోటీలో మొదటి విజేతగా డి రోహిణి 10వ తరగతి హైస్కూల్ నర్సింగాపూర్, రెండవ విజేతగా కె అక్షిత 10వ తరగతి హైస్కూల్ మల్లాపూర్, గ్రూప్ క్విజ్ పోటీలో కొదురుపాక హైస్కూల్ విద్యార్థులు మొదటి విజేతలుగా, మల్లాపూర్ హైస్కూల్ విద్యార్థులు రెండవ విజేతలుగా, వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు, మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, బి.ఉషరాణి,రాములు, సీనియర్ టీచర్స్ దుర్గరెడ్డి, నర్సయ్య,మోహనకృష్ణ, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం కొరకు స్థల పరిశీలించిన నర్సంపేట శాసనసభ్యులు



నర్సంపేట నవంబర్ 7 తెలంగాణ పత్రిక

నర్సంపేట డివిజన్ సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మించుటకై శుక్రవారం రోజు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాధవరెడ్డి మాట్లాడుతూ దాదాపు 28 కోట్ల రూపాయల తో నర్సంపేట డివిజన్లో సమీకృత ప్రభుత్వ కార్యాలయలు సముదాయం ఆర్డీవో,ఎంఆర్ఓ,ఎంపీడీవో, ఏడిఏ,ఎంఈఓ,రిజిస్టార్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిని ఒకే చోట నిర్మాణం చేసి ప్రజలకు అన్ని కార్యాలయాలు ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా ప్రజలకు సౌకర్యం కల్పించనున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ ,టి పిసిసి మెంబర్ పెండెం రామానంద్, మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్లపై గుంతలు పూడ్చి, ప్రమాదాలను నివారించాలి



నవంబర్ 7 తెలంగాణ పత్రిక



చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతిచెందిన ఘటనపై సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు దుర్గం దినకర్ ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో అనేక మండలాలు, గ్రామాల్లో ఆర్అండ్బీ, పంచాయతీరాజ్ రహదారులు ప్రమాదకరంగా మారాయని ఆయన తెలిపారు. వాంకిడి మండలంలోని చాలా గ్రామాలు కొండ ప్రాంతాల్లో వాగులు దాటి ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే సిపిఎం పార్టీగా రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చాలని అధికారులను కోరినా స్పందన రాలేదని దుర్గం దినకర్ విమర్శించారు. రేపు ఏదైనా ప్రమాదం జరిగితే అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా మేల్కొని రహదారులను మరమ్మతు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడటం అధికార యంత్రాంగం బాధ్యత అని దుర్గం దినకర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని సామూహిక ఆలపించిన

-కలెక్టర్ డాక్టర్ సత్య శారద

-గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ చేసిన కలెక్టర్

-స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు ఉండడంపై వార్డెన్ కు షో కాజ్ నోటీసు

వరంగల్ జిల్లా/వర్ధన్నపేట: నవంబర్ 7 తెలంగాణ పత్రిక





జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వర్ధన్నపేట ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని , అధికారులు, విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు.

**గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ చేసిన కలెక్టర్**

**స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు ఉండడంపై వార్డెన్ కు షో కాజ్ నోటీసు**

ఈ సందర్భంగా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు,తరగతి గదులను, వంటశాలలను, స్టోర్ రూమ్లను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన రవ్వ ఉండడంపై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షో కాజ్ నోటీసులు జారీ చేయాలని డిటీడీఓ ను ఆదేశించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం పై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యా ప్రమాణాలు మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో రాసి వేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వేడి నీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించి వైద్య సిబ్బందితో, విద్యార్థులతో మాట్లాడి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి శిబిరాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ప్రధానోపాధ్యులు రామ్ దాస్ , వార్డెన్ యాకుబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త విధానంతో మోకాల నొప్పులకు శాస్త్ర చికిత్స రోబోటిక్ సర్జరీ ద్వారానే సాధ్యం

(తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)




ఖమ్మం : స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ డాక్టర్ సునీల్ దాచేపల్లి మాట్లాడుతూ... మోకాలు మార్పిడి అనేది ఇప్పుడు కామన్ అయిందని , ఫిజియోథెరపీ చేపిస్తే బాగా నొప్పులు మరియు బెడ్ రెస్ట్ తీసుకోవాలని , నెలలు తరబడి ట్రీట్మెంట్ చేయించుకున్న తర్వాతకూడా ఫెయిల్ అయ్యే అవకాశాలు ఉంటాయని ప్రజలలో చాలామందికి ఎన్నో అపోహలు , ఎన్నో భయాలు ఉన్నాయి . ఇప్పుడు నిజంగా చెప్పాలంటే మోకాలు మార్పిడి అనేది విజయవంతమైన ఆపరేషన్ అని అన్నారు . మోకాల నొప్పులకు ట్రీట్మెంట్ చేసుకున్న తర్వాత చాలామందికి నొప్పి రిలీఫ్ వచ్చి నార్మల్ లైఫ్ లాగానే తమ పనులు తము చేసుకుంటున్నారు . ప్రపంచంలోనే ప్రతి సంవత్సరం లక్షల్లో మోకాల నొప్పుల ఆపరేషన్లు అవుతున్నాయి .మోకాలు మార్పిడి చేసుకోవడం ద్వారా చాలా లాభాలు ఉన్నాయని నొప్పులు తగ్గిపోయి రిలీఫ్ గా ఉంటారు . అనవసరంగా నొప్పుల మందులు వాడకుండా కిడ్నీలు కాపాడుకోవచ్చు . బ్రతికినంత కాలం వాళ్ళ కాల మీద వాళే నడవచ్చు . మోకాలు నొప్పి వచ్చాక మెడికల్ ఫిట్నెస్ , ఫిజికల్ ఫిట్నెస్ లేకపోతే ఆపరేషన్ చేయడం కుదరదు . జీవితాంత కాలం మంచం మీదనే ఉండాల్సి వస్తది . ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ ఏందంటే రోబోటిక్ సర్జరీ . ఇది ప్రస్తుతం చేసే మోకాల మార్పిడి కంటే ఆధునిక పద్ధతి . నడిచేటప్పుడు అడుగులు ఒకటి లేదా రెండు డిగ్రీల తేడాలు వేస్తే తొందరగా మోకాళ్ళ చిప్పలు అరిగిపోతాయి . రోబోటిక్ సర్జరీ ద్వారా అయితే ఒకటి లేదా రెండు డిగ్రీల తేడాలలో అడుగులు వేస్తే చిప్పలు అరగవు తేడా రాకుండా ఉంటుంది . కొత్త చిప్పలు ఎక్కువ రోజులు మనకు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు వరకు రావచ్చు . రోబోటిక్ సర్జరీకి చేసే గాయం చిన్నగా ఉంటుంది , నొప్పి తక్కువ ఉంటుంది , లోపల కట్ చేసేది కూడా తక్కువగా ఉంటుంది . తొందరగా నడవడం జరుగుతుంది . రోబోటిక్ సర్జరీ చేసిన నాలుగు గంటల నుండే నడవవచ్చు . రెండు నుండి మూడు రోజుల్లో హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయ్యి వెళ్లిపోవచ్చు . ఫిజియోథెరపీ చేసే సమయంలో నొప్పులు తక్కువగా ఉంటాయి , ఆ తర్వాత క్రింద కూర్చోలేము అని పేర్కొన్నారు . కావున సరికొత్త విధానంతో మోకాల నొప్పులకు శాస్త్ర చికిత్స రోబోటిక్ సర్జరీ ద్వారానే సాధ్యం అని అన్నారు .

# ఉపాధి హామీ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్ శిరీష

మోతె నవంబర్ 7 తెలంగాణ పత్రిక :



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు టి ఏ లు ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ యన్ శిరీష అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15 విడత ప్రజా వేదిక లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు జరుగుతున్న సమయాల్లో జరిగే తప్పు ఒప్పులను సరి చూసుకునేందుకు ఆడిట్ నిర్వహిస్తే బాగుంటుందని చెప్పారు తెలిసి తెలియక జరిగిన పొరపాట్లను సరి చేసుకోవచ్చని కావాల్సి చేసే తప్పులను తప్పుగా పరిగణించవలసి వస్తుందని చెప్పారు సుమారు 4 లక్షల 91 వేల రూపాయలు రికవరికి ఆదేశించినట్లు తెలిపారు టి ఏ ల నిర్లక్ష్యం వలన రికార్డుల పరిశీలన పని ప్రదేశంలో కొలతల సమతుల్యతలు తేడాలు రావడంతో టి ఏ ల పై అసంతృప్తి వ్యక్తం చేశారు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఫీల్డ్ అసిస్టెంట్లను రికవరీ 45000 దాటిన వారికి రిమూవ్ చేయడానికి అవకాశం ఉంటుందని హెచ్చరించారు నామ వరం గ్రామంలో పనిలో లేని వారికి అదనంగా డబ్బులు పోయాయని ప్రజావేధిక లో వెల్లడించగా సంబంధిత ఉపాధి హామీ కూలీని ప్రజా వేదికలో ప్రవేశపెట్టగా నా పేరు తప్పుగా పడిందని ఫీల్డ్ అసిస్టెంట్లు కావాలని చేసింది కాదని వెల్లడించడం జరిగింది గ్రామంలో పశువుల కొట్టం నిర్మాణం చేయుటకు అనుమతులు మంజూరు చేయగా కొట్టవు నిర్మాణం చేసి ఇంటిగా వాడుకుంటున్నారని లబ్ధిదారులను వివరాలు కోరగా ఇటీవల కురిసిన వర్షానికి ఇల్లు కూలి పై పశువుల కొట్టంలో నివాసం ఏర్పాటు చేసుకున్నామని ప్రజా వేదికలో లబ్ధిదారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు , అంబుడ్స్ మెన్ డి లచ్చి రామ్ నాయక్ , ఏపీఎం లు వి పద్మనాభం , ఆశారాణి , క్వాలిటీ కంట్రోల్ అధికారి టి రామకృష్ణ , ఎస్ ఆర్ పి చెన్నకేశవులు , ఏ ఇ రంగా రావు , ఏపిఎం నాగేష్ , ఈసీ శ్రీహరి , టి ఏ లు రాము , సురేష్ గ్రామ కార్యదర్శి లు రేణుక , సంధ్య , పాల్గొన్నారు సంపత్ ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మయ్య , శ్యాంసుందర్ , సంధ్య , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 ఏళ్లు - దేశభక్తి గీతానికి చారిత్రాత్మక ప్రాధాన్యం

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 07:




ఏన్కూరు మండల పరిధిలో ప్రధాన రహదారిపై వందేమాతరం జాతీయ గీతం పలువురు నాయకులు ఆలపించారుదేశభక్తి ఉత్సాహానికి ప్రతీకగా నిలిచిన “వందేమాతరం” గీతం ఈ సంవత్సరం 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం, భారత స్వాతంత్ర్య సమరంలో అనేక మందికి స్ఫూర్తినిచ్చింది. 1950లో భారత రాజ్యాంగ సభ “వందేమాతరం” గీతంలోని తొలి రెండు చరణాలను జాతీయ గీతంగా ఆమోదించింది. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గీతాన్ని దేశభక్తి నినాదంగా ఉపయోగించారని ప్రభుత్వ రిటైర్మెంట్ ఉపాధ్యాయులు ఆవుల నరసయ్య తెలియజేశారు. ఇప్పుడు 150 సంవత్సరాల తర్వాత కూడా ఈ గీతం భారతీయుల హృదయాలలో అదే ఉత్సాహం నింపుతోంది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు, సాంస్కృతిక సంస్థలు, ప్రభుత్వ విభాగాలు ఈ గీతానికి గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు,కొవ్వూరి నాగేశ్వరరావు,కంభం పాటి నాగేశ్వరరావు, జగసాని శీను, వదినేపల్లి దర్గయ్య, పొన్నం హరికృష్ణ, రాయల నరసింహారావు, దుగ్గిరాల సీతారాములు తదుర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**-స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్‌లు విద్యార్థుల హక్కు**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఎర్రోళ్ల మహేష్**

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం (నవంబర్ 7)

ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అందోల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద 880 మంది విద్యార్థులతోని పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని వారు అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ,ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు. ఉప ఎన్నిక పైన ఉన్న శ్రద్ధ ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల పైన ఎందుకు లేదు,స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు పైన ఆధారపడి చదివె విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా ? కళాశాలలకు విద్యార్థులు వెళ్లి సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే రియంబర్స్మెంట్ మీరే కట్టాలని వేధిస్తున్న పరిస్థితి






యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారు.దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రోడ్ల పైన పడుతున్న పరిస్థితి. విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం ద్వారానే రోడ్ల మీదికి వచ్చి అనేక ఆందోళనలో పోరాటాలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే కుట్ర పన్నుతుంది తప్ప విద్యార్థుల సమస్యని పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ముందుకు పోవడం లేదని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పునే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారసత్వంగా ముందుకు తీసుకు వెళ్తూ విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. లిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన చేస్తూ ఉంటే , విద్యార్థులు,ప్రజలు సంపూర్ణంగా మాకు మద్దతు తెలియజేస్తూ మీ పోరాటాల్లో మేము కూడా భాగస్వామ్యం అవుతామని విద్యార్థులకు నాయకులకు ధైర్యం చెబుతూ పోరాటాలను కొనసాగించాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా మంత్రిగా దామోదర్ రాజనర్సింహ గారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి మంత్రి గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు వారి చదువులకు దూరం అవుతున్న సంగతి వారికి ప్రత్యక్షంగా తెలుసు దీన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా మంత్రులు పనిచేయాలని ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దీనిపైన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేసే విధంగా వారు. పని చేయాలని ఆకాంక్షించారు. లేనియెడల 10వ తేదీ రోజున సచివాలయం ను పెద్ద ఎత్తున ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అందోల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నాని, నిఖిల్ శంకర్,ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు,శ్రీనివాస్ , నర్సింహులు, రాజు,రాకేష్, సందేశ్, నాయకురాలు, మమత , కవిత, అనిత, మల్లేశ్వరీ, అఖిల్, నవనీత, తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి

**-స్కాలర్ షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలో పి డి ఎస్ యూ ఎ ఐ ఎస్ ఎఫ్ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కల్వకుర్తి మహబూబ్ నగర్ చౌరస్తా వద్ద రోడ్డుపై ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేయడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ , ఎ ఐ ఎస్ ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని






ఒకవైపు ప్రవేటు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కాలేజీలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందునిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనలేదని స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఇబ్బందులకుగురవుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వినోద్ ,కార్తీక్ , అనిల్,అంజి, మల్లేష్ రామ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 ఏళ్లు - దేశభక్తి గీతానికి చారిత్రాత్మక ప్రాధాన్యం

ధర్మారం తెలంగాణ పత్రిక నవంబర్ 07:

ధర్మారం మండలం పత్తిపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో వందేమాతరం జాతీయ గీతం ఆలపించారుదేశభక్తి ఉత్సాహానికి ప్రతీకగా నిలిచిన "వందేమాతరం" గీతం ఈ సంవత్సరం 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం, భారత స్వాతంత్ర్య సమరంలో అనేక మందికి స్ఫూర్తినిచ్చింది. 1950లో భారత రాజ్యాంగ సభ "వందేమాతరం" గీతంలోని తొలి రెండు చరణాలను జాతీయ గీతంగా ఆమోదించింది. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గీతాన్ని దేశభక్తి నినాదంగా ఉపయోగించారని ప్రభుత్వ రిటైర్మెంట్ ఉపాధ్యాయులు ఆవుల నరసయ్య తెలియజేశారు. ఇప్పుడు 150





సంవత్సరాల తర్వాత కూడా ఈ గీతం భారతీయుల హృదయాలలో అదే ఉత్సాహం నింపుతోంది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు, సాంస్కృతిక సంస్థలు, ప్రభుత్వ విభాగాలు ఈ గీతానికి గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి ఈ కార్యక్రమంలో పత్తిపాక గ్రామపంచాయతీ సెక్రటరీ కిరణ్ గారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పత్తిపాక ఇంచార్జ్ సరిత ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు మల్లయ్య బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, కారోబరి రవి యువశక్తి యూత్ వెల్ఫేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ ప్రధాన కార్యదర్శి ఆదర్శ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుండ్ల సింగారం ఎక్కడుంది

**-ఇసుక కోసం మళ్లీ గ్రామం గుర్తొచ్చిందా**
**-ఆదివాసీ ,ఏజన్సీ చట్టాలను మోసం చేస్తున్నారు.**
**-రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ.**

మణుగూరు నవంబర్ 7, తెలంగాణ పత్రిక.

ఇసుక ర్యాపులకోసం ప్రస్తుతం లేని గ్రామాలను తెరపైకి తీసుకువచ్చి ఆదివాసీ సమాజాన్ని,ఏజెన్సీ చట్టాలను మోసం చేస్తున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ శుక్రవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మణుగూరు మండలం గుండ్ల సింగారం అనే గ్రామం 20 సంవత్సరాల క్రితమే సింగరేణి ఓసి ల క్రింద తీసుకుని భూ నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం గుండ్ల సింగారం పేరుతో ఊరు లేని చోట ఊరు పేరు చెప్పుకు0టూ కొన్ని లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను భారీ యంత్రాలతో డంపింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. టీ.జి. ఎండిసి ఏ రకంగా పర్మిషన్ ఇచ్చిందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. అమైండ్మెంట్ యాక్ట్ , పీసా చట్టం ప్రకారంగా ఆ గ్రామాన్ని సందర్శించారా అని అన్నారు.పీసా గ్రామ సభ పెట్టరా అని రేణుక అక్షర



మహిళా మండలి సభ్యులు అన్నారు. ఇసుక ర్యాంపు పై అధికారులు ఏ రకంగా సంతకం పెట్టారని, మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులు ఎలా సంతకాలు చేసి పర్మిషన్ లు ఇచ్చారని ప్రశ్నించారు. లేదా గుండ్ల సింగారం మాకు చూపెట్టాలని డిమాండ్ చేసారు. లేనిచో సర్వే భవన్ నుండి మ్యాప్ లు తెప్పించి అధికారులపై హై కోర్టు లో కేసులు వేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి షబానా, కోరి శ్యామల ,దేరంగుల సుజాత, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ ,రెడ్డి బోయిన రేణుక మరియు సౌజన్య డాకూరి పాల్గొన్నారు.

## ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ -ఇద్దరు రిమాండ్




ఇల్లంతకుంట, నవంబర్ 7 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామ శివారులోని ముసుకుపల్లి వాగు వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ట్రాక్టర్లు సీజ్ చేయడంతో పాటు డ్రైవర్లు, యజమానులైన కొందిపప్పుల రాజు, కొందికప్పుల ప్రవీణ్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం వారిని శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## రోడ్ల వెంబడి మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వద్దు

**-ఎక్సైజ్ డిపార్ట్మెంట్,నేషనల్ హైవే అథారిటీ కి ఫిర్యాదు చేసిన పందిరి యల్లారెడ్డి**

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక నవంబర్ 07

జనావాసాల మధ్య నేషనల్ హైవే 167, ఎన్ హెచ్ 65 వెంబడి మద్యం షాపులు బెల్ట్ షాపులను ఏర్పాటు చేయడం వల్ల రోడ్ల వెంట పయనించే వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు నేషనల్ హైవే అథారిటీలు స్పందించి మున్సిపాలిటీలలో మండల కేంద్రాలలో నేషనల్ హైవే 65,167 వెంబడి మద్యం షాపులు,బెల్టు షాపులు,బార్ లు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారుల




ప్రాణాలను కాపాడాలన్నారు. రోడ్లపై మద్యం సేవించడంతో మహిళలు ఒంటరి మహిళలు రోడ్లపై నడిచే పరిస్థితి లేదన్నారు రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్కు ఇబ్బందులు ఏర్పడుతున్నందున కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు మద్యానికి బానిసలుగా మారుతున్నారని రోడ్ల వెంబడి మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వవద్దని వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి పందిరి యల్లారెడ్డి గురువారం నేషనల్ హైవే అథారిటీ హైదరాబాద్ ఎక్సైజ్ సీఐ హుజూర్ నగర్ కు ఫిర్యాదు చేశారు.

## పెళ్లి జంటను ఆశీర్వదించిన బీ ఆర్ఎస్ శ్రేణులు



దేవరుప్పుల, నవంబర్ 7 (తెలంగాణ పత్రిక):

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షులు బసవ మల్లేశం, దేవరుప్పుల మాజీ ఎంపీపీ బసవ సావిత్రిల కూతురు స్వాతి వివాహ వేడుకలు శుక్రవారం జనగామ పట్టణంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో జరగగా జిల్లా, మండల టిఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు స్వాతి ప్రసాద్ లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్, అల్లం ప్రదీప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పల్లా భార్గవి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు కొత్త జలంధర్ రెడ్డి, కూతాటి నరసింహులు, ఈదునూరు నరసింహారెడ్డి, సుడిగెల హనుమంతు, మైదాన్ జోగేశ్వర్, రామ్ సింగ్, ఆలకుంట్ల యాదగిరి, కారు పోతుల యాదగిరి, దుబ్బాక రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో 35.వ గిరి ప్రదక్షిణ మహోత్సవం

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లాల భక్తుల సందడి**

కొడిమ్యాల నవంబర్ 07. తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా, మల్యాల మండలం, ముత్యంపేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో 35.వ గిరి ప్రదక్షిణ మహోత్సవం బుధవారం రోజున కుటుంబ సమేతంగా భక్తులచే ఘనంగా జరిగింది.ప్రారంభం.చిలుకూరి బాలాజీ



శివాలయం ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారామ్ మహారాజ్ వారి ఆధ్వర్యంలో, ఉదయం 7 గంటల ప్రాంతంలో ఈ పవిత్రమైన గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు వివిధ జిల్లాల మండలాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆంజనేయ స్వామి వారిని స్మరించుకున్నారు.ఆధ్యాత్మికత: ఈ గిరి ప్రదక్షిణ పవిత్రమైన ఆంజనేయ స్వామి సన్నిధిలో జరుగుతుందని, ఇది భక్తులకు లోతైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారామ్ మహారాజ్ తెలిపారు.పుణ్యక్షేత్రంలో ప్రదక్షిణ చేయడం ద్వారా పాపాలు తొలగిపోతాయని చెప్పారు.గిరి ప్రదక్షిణలో పాల్గొనడం వల్ల కోరికలు నెరవేరుతాయని, అన్ని బాధలు, సర్వగ్రహ, శని పీడలు తొలగిపోతాయని ఆయన వివరించారు.గిరి ప్రదక్షిణ చేసిన వారికి భూప్రదక్షిణ చేసినంత పుణ్యం లభిస్తుందని, తద్వారా సకల కార్యాలు సిద్ధిస్తాయని,ఆయురారోగ్యాలు లభిస్తాయని భక్తులకు తెలియజేశారు.

## నేడు పలు గ్రామాలలో కరెంటు అంతరాయం...

-వీణవంక ట్రాన్సకో ఎ ఈ సురేశ్వరాచారి..

వీణవంక ప్రతినిధి, నవంబర్ 7(తెలంగాణ పత్రిక ):



వీణవంక సెక్షన్ పరిధిలో గల వీణవంక, రామకృష్ణాపూర్, నరసింగాపూర్, లాస్మక్కపల్లి,కనపర్తి, రెడ్డిపల్లి, శ్రీరాములపేట, అచ్చంపల్లి,కొత్తపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామలలో రేండవ శనివారం మెంటానేన్స్ లో భాగంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటలకు వరకు, అలాగే పోతిరెడ్డిపల్లి, హిమత్నగర్, కొండపాక గ్రామాలలో 10 గంటల నుండి 11:30 గంటలకు వరకు కరెంటు అంతరాయం ఉంటుందాని, వీణవంక ట్రాన్సకో ఏ ఈ సురేశ్వరచారి ఓ ప్రకటన లో తెలిపారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

-బి మల్లేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ( టీయూసీఐ ) జిల్లా ఉపాధ్యక్షులు



తెలంగాణ దినపత్రిక : నవంబర్ 7.

కార్మిక ప్రయోజనాలకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) జిల్లా ఉపాధ్యక్షులు బి. మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం టానాకలాన్ గ్రామంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో బి. మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, బడా కార్పోరేట్ శక్తులకు వారి ప్రయోజనాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని వీటిని వెంటనే రద్దు చేయాలని, బీడీ కార్మికులకు కటవుతున్న పీఎఫ్ డబ్బుల నుండి ఇచ్చేటటువంటి పెన్షన్ (సి బి టి) సెంట్రల్ బ్యూరో ట్రస్ట్ కేంద్ర ప్రభుత్వానికి చేసిన సిఫార్సుల ప్రకారం కనీసం 9వేల రూపాయల కాడికి ఇవ్వాలని, కార్మికులు కష్టపడి పనిచేసి భవిష్య నిధిలో జమ చేస్తున్న బీఎఫ్ డబ్బుల నుండి కేంద్ర ప్రభుత్వం 20% షేర్ మార్కెట్లో పెట్టడం సరి అయినది కాదని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరుణ, సుమలత, అనిత, శోభ,రేణుక, సంధ్య, దేవిక,గౌతమి, లహరి,లక్ష్మి, మీనా తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ బాబు



అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 7, తెలంగాణ పత్రిక.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఇంచార్జ్ మల్లు రవి , ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు తోపాటు టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు బోరుబండ ప్రాంతంలో 366 , 368 ,369 బూత్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికి పర్యటిస్తూ , కార్నర్ మీటింగ్లలో పాల్గొంటూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు .ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు . గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని కోరారు అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్దిరాజు , రమేష్ ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు . వారికి మంత్రి పొంగులేటి వారిని సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



# అరాంఘర్ చౌరస్తా వద్ద ఆర్టీసీ బస్సును డి కొన్న డీసీఎం

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 07 తెలంగాణ పత్రిక:

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అరాంఘర్ చౌరస్తా వద్ద శుక్రవారం నాడు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. షాద్ నగర్ నుండి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును డీసీఎం వెనుక నుండి వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులోని పలువురు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తూ పెను ప్రమాదం తప్పింది. ఆర్టీసీ బస్సు ఆరాంఘర్ చౌరస్తా సమీపానికి చేరుకున్న సమయంలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద వెనుకనుంచి అధిక వేగంతో వస్తున్న డీసీఎం వాహనం



ఢీకొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న వారు ఒక్కసారిగా భయాందోళన చెందారు. కొందరు ప్రయాణికులు కిందపడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కకు ఆపి, అందరినీ సురక్షితంగా బయటకు దింపేశాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. బస్సు, డీసీఎం వాహనాన్ని పక్కకు తరలించి ట్రాఫిక్‌ను సవ్యంగా కొనసాగించారు. ప్రారంభ దర్యాప్తులో డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని పోలీసులు నిర్ధారించారు. డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. డ్రైవర్‌ను కస్టడీలోకి తీసుకొని మద్యం సేవించి డ్రైవింగ్ చేశారా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నారు..ఆర్టీసీ బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వారిలో నలుగురికి స్వల్ప గాయాలు కాగా, మిగతావారు ప్రాణాపాయం నుండి బయటపడ్డారని తెలిపారు.

# సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన

-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక

గీసుగొండ మండలంలోని బొడ్డు చింతలపల్లి, చంద్రయ్య పల్లి, అనంతరం, కొమ్మల, విశ్వనాధపురం గ్రామాలలో సి ఆర్ ఆర్,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టనున్న 33 లక్షల 59వేల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా



సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200



యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# జూబ్లీహిల్స్ “ప్రజల నినాదం”

-ఉప ఎన్నికల్లో మాగంటి సునీతమ్మ విజయం సాధించాలి

-బి ఆర్ ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు

- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

(తెలంగాణ పత్రిక నవంబర్ 7 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

తిరుమలాయపాలెం: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత విజయాన్ని ఆకాంక్షిస్తూ వెంగళరావు డివిజన్ ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న వెంగళరావు డివిజన్ ప్రజలు, చిరు వ్యాపారస్తులు తాతా మధుసూదన్ కు ఆత్మీయ స్వాగతం పలికారు. తాము బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నామని, కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికల్లో బుద్ధి చెబుతామని, తెలంగాణ అభివృద్ధికి కృషి చేసిన కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నామని తెలిపారు. తాతా మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణలో సుస్థిర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు బిఆర్ఎస్ పాలనలోనే సాధ్యమైందని



అన్నారు. రైతు బంధు, దళిత బంధు, కల్యాణలక్ష్మి వంటి పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి మార్గాన్ని కొనసాగించేందుకు మాగంటి సునీతమ్మకు భారీ మెజారిటీతో గెలుపు కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తిరుమలాయపాలెం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు మండల పార్టీ నాయకులు బోడ మంచ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# యావపూర్ గ్రామంలో ఆస్తి తగాదా.

-ఇంట్లోకి అక్రమంగా చొరబడి సామాన్లు తీసుకెళ్లిన ఆడపడుచుల వారి భర్తలు.

-పోలీసులకుఫిర్యాదు చేసిన కవిత - కేసు నమోదు.

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,07 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్ల యావపూర్ గ్రామంలో ఆస్తి తగాదాలపై ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక మహిళ శేరి కవిత మీడియాతో మాట్లాడుతూ, తన భర్త కీర్తిశేషులు మహిపాల్ రెడ్డి మరణానంతరం తన భర్త ఆడపడుచులు మరియు వారి భర్తలు తమ ఇంటిపై అక్రమ హక్కు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కవిత తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 20 సంవత్సరాల క్రితం మహిపాల్ రెడ్డిని వివాహం చేసుకున్నానని, వైష్ణవి (19), వరుణ్ రెడ్డి (18) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. పెళ్లి సందర్భంగా కట్న



కానుకలలో భాగంగా ఎకరా1. 20 గుంటల భూమి రాసి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తరువాత కాలంలో మహిపాల్ రెడ్డి చెడు వ్యసనాలకు బానిసై కుటుంబంలో విభేదాలు తలెత్తడంతో తాను తన తల్లి ఇంట్లో నివసిస్తున్నానని ఆమె వివరించారు. భర్త మరణం తరువాత ఆయన ఆడపడుచులు ఆస్తిని తమ పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆ భూమిని మళ్లీ ఇతరులకు విక్రయించారని తెలిపారు. ఇటీవల గ్రామస్తులు మధ్యవర్తిత్వం చేయగా కూడా వారు వినిపించుకోలేదని, శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు తమ భర్తలతో కలిసి ఇంట్లోకి అక్రమంగా చొరబడి వస్తువులను తీసుకెళ్లారని కవిత తెలిపారు. దీనిపై తూప్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువురి మధ్య తగాదాను సద్దుమణిగించారు. బాధితురాలు కవిత పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేసిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ ఘటనపై అడ్వకేట్ జయం మాట్లాడుతూ “ఆస్తి వివాదం కోర్టులో ఉండగానే ఇంట్లోకి అక్రమంగా చొరబడడం చట్టవిరుద్ధం అని అన్నారు. తక్షణమే పోలీసులు కేసు నమోదు చేసి న్యాయం చేయాలి” అని మీడియాతో తెలిపారు.

## నూతన వధూవరులకు కాళీప్రసాద్ కానుక



పరకాల నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక

బీజేపీ పరకాల కాంటెస్టడ్ ఎమ్మెల్యే డా. పగడల కాళీ ప్రసాద్ ఆదేశాల మేరకు,సంగెం మండలం మొండ్రై గ్రామనికి చెందినా అనుములా నాగరాజు చామంతి ల వివాహానికి శాయంపేట హావేలి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆది మహాలక్ష్మీ సమేత పాంచాల రాయస్వామి ఆలయంలో నూతన దంపతులకు కాళీ అన్నా కానుక అందజేసినా బీజేపీ నాయకులు గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్, శాయంపేట హావేలి తాజా మాజీ సర్పంచ్ రాజబోయిన రజిత భిక్షపతి యాదవ్, సంగెం మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి,15 డివిజన్ అధ్యక్షుడు ల్యాదేళ్ల ప్రభాకర్,15 డివిజన్ ప్రధాన కార్యదర్శి,రంజిత్,జక్క చేరాలు,వెంకన్నా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.